వాణిజ్యం గత వారంరోజుల పై విహంగవీక్షణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
27-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 267, పేజీలు : 10+6 వెల : 6.50

అమెరికాలో కాల్పుల కలకలం
22 మంది మృతి

8 మంది నేవీ మాజీ అధికారులకు మరణశిక్ష

5లో

# పెత్తందారులపై పేదల దండయాత్ర



● ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు ఇచ్చిన ప్రాధాన్యం చరిత్రలోనే అపూర్వం ● ప్రగతిని ఒక హక్కుగా వారికి అందించాం: సిఎం జగన్ ● రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్ఛాపురం, తెనాలి, శింగనమల నుంచి సామాజిక సాధికార బస్సుయాత్రలు ప్రారంభం

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక యాత్ర ద్వారా పేద ప్రజలంతా ఏకమై మన ప్రభుత్వంలో జరిగిన సామాజిక న్యాయాన్ని ప్రతిధ్వనింపచేయాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి పిలుపునిచ్చారు. మన ప్రభుత్వంలో నా ఎస్సీ, ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలకు కల్పించిన ప్రాధాన్యత చరిత్రలోనే కాదు, దేశ చరిత్రలో కూడా మునుపెన్నడు చూడదన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రగతిని ఒక హక్కుగా మన ప్రభుత్వం వారికి అందించిందన్నారు. ఎపిలో వైఎస్సార్సీపి గురువారం నుంచి డిసెంబరు మాసాంతం వరకు సామాజిక సాధికార బస్సు యాత్రను నిర్వహిస్తుంది. తొలి రోజు ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం, కోస్తాంధ్రలో తెనాలి, రాయలసీమలో శింగనమలనుంచి ఆరంభమైంది. ఈ యాత్రలు ప్రారంభ సందర్భంగా సిఎం జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యాలయం ద్వారా ఒక ప్రకటన జారీ చేసారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర ఉంటుంది. ఎమ్మెల్యేలు, సీనియర్ల ఆధ్వర్యంలో బస్సు యాత్ర జరుగుతుంది. ఈ బస్సు యాత్ర బృందంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేతలుంటారు. ప్రతీరోజు మూడు మీటింగ్‌లు జరుగుతాయి, ప్రభుత్వం చేసిన మంచి, సామాజిక న్యాయం, సాధికారత గురించి తెలియజేయాలన్నారు. ఇది బస్సు యాత్ర మాత్రమే కాదన్నారు. సామాజిక న్యాయయాత్ర అన్నారు. పేద వారికి జరిగిన మంచిని వివరించే యాత్రన్నారు. బస్సు యాత్రలో పార్టీ శ్రేణులు పాల్గొనాలన్నారు. రాష్ట్రంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. టిడిపి, దత్తపుత్రుడి మోసాలను ప్రజలకు వివరించాలన్నారు.

పేదవాడు ఒక వైపు, పెత్తందార్లు మరో వైపు పేద వాళ్లు మొత్తం ఏకం కావాలన్నారు. అప్పుడే పెత్తందార్లను ఎదుర్కోగలమన్నారు. ఎన్నికల సంగ్రామంలో పొత్తు ప్రజలతోనే, మీ బిడ్డ పొత్తులపై ఆధారపడడు. దేవుడిని, ప్రజలనే నమ్ముకున్నానన్నారు. సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించిన ప్రభుత్వం మనదన్నారు. బస్సు యాత్రతో పాటు మనం చేసే ప్రతి కార్యక్రమాన్ని నేరుగా ప్రజల ఇంటి ముంగిటకు తీసుకుని వెళ్లి వివరించారు. రాష్ట్రంలోని 87శాతం కుటుంబాలకు సంక్షేమాన్ని అందించామన్నారు. ఎక్కడా లంచాలకు తావులేదన్నారు. వివక్షకు చోటులేదన్నారు. మనం అమలు చేసిన ప్రతీ కార్యక్రమం ఒక విప్లవమన్నారు. ధైర్యంగా ప్రతి ఇంటికి వెళ్లి అడగడం ఒక చరిత్ర అన్నారు. ఎన్నికల తరువాత కూడా ఎప్పుడూ ఎమ్మెల్యేలు ప్రజల మధ్యలోనే ఉన్నారు, వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని మనం ప్రజలకు మరింత మంచి చేయడానికి తీసుకుని వస్తున్నామన్నారు. నవంబర్ 1 నుంచి వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ఈ కార్యక్రమం డిసెంబరు 10 వరకు కొనసాగుతుంది. వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలోకి తీసుకు వెళ్లాలన్నారు. మండల స్థాయి నేతలు సచివాలయాలను సందర్శించాలన్నారు, రాష్ట్రంలో జరిగిన మంచిగురించి ప్రజలకు చెప్పాలన్నారు. 2019లో ఇచ్చిన హామీలను ≫2

## గోదావరి వరదలో మళ్లీ మునిగిన 'గండి పోచమ్మ'



### దసరా ఉత్సవాలకు నోచుకోని వైనం
### మేడిగడ్డ ప్రభావంతో మరోసారి మునక

**చింతూరు అక్టోబరు 26 ప్రభాతవార్త:** దేవిపట్నం మండలంలో గోదావరి నదిలో కొలువై ఉన్న గండి పోచమ్మ అమ్మవారి ఆలయం మరోసారి వరద నీటిలో మునిగి పోయింది. ఈ ఏడాది దసర ఉత్సవాలుకూడా నిర్వహించే వీలులేకుండా పోయింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా బ్యాక్ వాటర్ ప్రభావంతో గత నాలుగు నెలలుగా ఈ ఆలయం నీటమునిగే ఉంది. గత 20 రోజుల క్రితం వరద తాకిడి తగ్గటంతో అమ్మవారి ఆలయాన్ని శుభ్రం చేసి పూజలు నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్న సమయంలో మరో సారి మేడిగడ్డ వరద నీటి ప్రభావంతో ఆలయంమునిగిపోయింది. పూజా కార్యక్రమాలు నిర్వహించటానికి వీలులేకుండా పోయింది. ఈనెల 21 ఆకస్మాత్తుగా మేడిగడ్డ (లక్ష్మి బ్యారేజ్ ) వద్ద 15 నుండి 20 పిల్లర్ల మధ్య ఆరు మరియు 8 బ్లాకుల్లో పిల్లర్లు కుంగిపోవటం అందరికి తెలిసిన విషయమే.

దాంతో రంగంలోకి దిగిన ఉన్నతాధికారులు ముందస్తుచర్యల్లో భాగంగా దాదాపు 10టియంసిల నీటిని దిగువకు విడుదల చేశారు. దాని ప్రభావంతో గోదావరిలో నీటిప్రవాహం కాస్త పెరగటంతో పాటు దిగువ ప్రాంతాల్లో ఆ నీటి ప్రభావం కనిపించింది. వరద నీటి ప్రభావంతో అమ్మవారి ఆలయంతో పాటు ఇవో కార్యలయం, భక్తుల క్యూలైన్లు, ఆలయ పరిసరాలు అన్ని నీటిమునిగాయి. ఈనెల 23 ముందు కాస్త వరద తగ్గుముఖం ≫2

## చంద్రబాబు స్కిల్‌స్కాం బెయిల్‌పై నేడు విచారణ

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న చంద్రబాబు మధ్యంతర బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్‌పై దసరా సెలవుల ప్రత్యేక బెంచి ఈనెల 27న విచారణ జరుపనున్నది. శుక్రవారం ఈ పిటిషన్‌తో పాటు అనుబంధ పిటిషన్ల విచారణ ప్రత్యేక బెంచి విచారణ చేపడుతుంది. న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ బెంచ్ ముందు శుక్రవారం 8వ కేసుగా ఈ బెయిల్ పిటిషన్ విచారణ జాబితాలోకి వచ్చింది. స్కిల్ స్కాం కేసులో ఎసిబి కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 19న హైకోర్టు ఈ పిటిషన్‌పై విచారణ జరిపి వెకేషన్ బెంచ్ ముందుకు వాయిదా వేసింది. చంద్రబాబుకు సంబంధించిన వైద్య నివేదికలను ఈ నెల27 నాటికి విచారణకు కోర్టు ముందుంచాలని హైకోర్టు రాజమహేంద్రవరం కేంద్ర కారాగార అధికారులను ఆదేశించింది.

**చంద్రబాబుకు అత్యవసరంగా బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్**

స్కిల్‌స్కాం కేసులో చంద్రబాబుకు అత్యవసరంగా బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్‌ను ఆయన న్యాయవాదులు దాఖలు చేసారు. చంద్రబాబు కుడికంటికి అత్యావసరంగా కాటరాక్ట్ ఆపరేషన్ చేయాల్సి ఉందని వైద్యులు చెబుతున్నారని పిటిషన్‌లో వివరించారు. చంద్రబాబుకు 3 నెలల కితం ఎడమ కంటికి ఐఒఎల్ జరిగిందని, ఇప్పుడు జరగాల్సి వుందని, ఇందుకు వీలుగా బాబుకు బెయిల్ ఇవ్వాలని ఆయన న్యాయవాదులు బెయిల్ పిటిషన్‌లో కోరారు.



గురువారం తిరుపతిలో జరిగిన నిజం గెలవాలి సభలో ప్రసంగిస్తున్న నారాభువనేశ్వరి

## తప్పుడు కేసులకు భయపడొద్దు

### అభివృద్ధిని వదిలేసిన ప్రభుత్వం
### అరాచక సర్కార్‌పై కలిసికట్టుగా పోరాడుదాం
### కుటుంబంలో నలుగురం నాలుగు దిక్కులయ్యాం
### తిరుపతి సభలో నారా భువనేశ్వరి

**తిరుపతి, అక్టోబరు 26ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు చంద్రబాబునాయుడుకి మద్దతుగా ఉద్యమాలు చేస్తే ఈ అరాచక ప్రభుత్వం తప్పుడుకేసులు పెట్టి భయపెడుతోందని, ఎవరూ భయపడొద్దని, అందరూ చేయిచేయి కలిపి కలసికట్టుగా పోరాడుదామని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. దసరా సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ లేఖరాస్తే ఆ లేఖను ప్రభుత్వం రాద్ధాంతం చేస్తోందని, పనిలేకుండా విచారణ పేరుతో సమయం వృధాచేస్తోందని ఘాటుగా విమర్శించారు. అభివృద్ధిని గాలికొదిలేసిన వైఎస్సార్సీ ప్రభుత్వం లేఖను విచారణ చేయాలని పూర్తిగా సమయమంతా దానికే సరిపెడుతోందన్నారు. తప్పుడు కేసులతో 48రోజులుగా రాజమండ్రి జైల్లో పెట్టిన ప్రభుత్వం, అందరినీ వేధిస్తోందని మండిపడ్డారు. ఆలస్యమైనా నిజమే గెలుస్తుందని ఆమె మహిళలకు భరోసాకల్పించారు. జైల్లో ములాఖత్‌కు 30నిమిషాలు కేటాయిస్తే ఇందులో 25నిమిషాలు రాష్ట్ర ప్రజల గురించే మాట్లాడుతారని ఆమె ఉద్వేగపూరింతగా తెలిపారు.

చంద్రబాబు చాలా ధైర్యవంతుడని, ఆయనను ప్రజల నుండి దూరం చేయలేరన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, జైల్లో పెట్టి ఇబ్బందిపెడుతుండటాన్ని నిరసిస్తూ "నిజం గెలవాలి"పేరుతో చిత్తూరుజిల్లాలో చేపట్టిన కార్యక్రమం రెండవరోజు గురువారం సాయంత్రం తిరుపతి-రేణిగుంట రోడ్డులోని ఓ స్థలంలో సభా వేదిక నుండి మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబును జైల్లో పెట్టిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిన ఆయనపై ఉన్న నమ్మకంతోనే రాష్ట్ర ప్రజలేగాక ఇతర రాష్ట్రాల్లో ఉన్న టిడిపి అభిమానులు, ప్రజలు. విదేశాల్లో వున్న తెలుగుప్రజలు కూడా రోడ్లపైకి వచ్చి పోరాడుతున్నారన్నారు. ఎప్పుడూ కుటుంబసమేతంగా తిరుమలకు వచ్చి వెళ్లేవాళ్లమని, నిన్న మాత్రం ఒంటరిగా తిరుమలకు వెళ్లాల్సి వచ్చిందని మదనపడ్డారు. చంద్రబాబు అరెస్టుతో మా కుటుంబ సభ్యులం నాలుగు దిక్కులుగా విడిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. మనవడు దేవాన్ష్‌ను చూసి 48రోజులైందని ఆవేదన భరిత స్వరంతో తెలిపారు.

**పరిశ్రమలను వెళ్లగొడుతున్నారు:**

రాష్ట్రంలో విభజన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైన తరువాత ఐదేళ్ల అధికారంలో ఉండి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రాయలసీమ ప్రాంతానికి అనేక పరిశ్రమలు తీసుకువచ్చారని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి చేయాలనే తపన పడేవారని, రోజుకు 3-4 గంటలు మాత్రమే నిద్రపోయేవారన్నారు. తామంతా వారిస్తే ఆయన దీని ఫలితాలు మీరూ గమనిస్తారని అనేవారని అన్నారు. ఈ ప్రభుత్వం పెట్టే బాధలు తట్టుకోలేక రాష్ట్రానికి రావలసిన కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలి ≫2

## కొత్త మార్గాలద్వారా ఆదాయం వృద్ధి

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అండగా నిలిచే విధంగా రాష్ట్రానికి పూర్తి స్థాయిలో ఆదాయ వనరులను వృద్ధి చేసుకోవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. పేదరిక నిర్మూలనలో కీలకంగా మనం చేపడుతున్న సంక్షేమాభివృద్ధి పథకాలకు తోడుగా మరిన్ని కార్యక్రమాలకు అమలులోకి రావాలన్నారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ స్థిరపడాలన్నారు. ఆదాయ వనరులు పెంచుకునే దిశలో అవినీతికి తావులేకుండా పారదర్శక విధానాలను అమలు చేయాలన్నారు. కొత్త వ్యూహాలు, మార్గాల ద్వారా ఆదాయ వనరులను పెంచుకోవాలని, దీని కోసం వినూత్న సంస్కరణలను తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. సరైన కార్యాచరణ ద్వారా ప్రజలకు చక్కగా సేవలందుతాయని, ఆదాయాలు కూడ పెరుగుతాయని సమీక్షలో పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతికి ఆస్కారం ఉండకూడదన్నారు, ఆయా కీలక ప్రభుత్వ శాఖల్లో అంతర్గతంగా ఏమీ జరుగుతందనే విషయంపై అధికారులకు కచ్చితంగా సమాచారం ఉండాలన్నారు.

అంతర్గత అంశాలపై తగిన అవగాహన లేకపోవడం ఉపేక్షించరాని విషయంగా పరిగణించాల్సి వస్తుందన్నారు. టౌన్‌ప్లానింగ్, సబ్‌రిజిస్ట్రార్, ఎమ్మార్వో, ఎమ్‌డివో, టౌన్‌ప్లానింగ్ కార్యాలయాల్లో అవినీతి మూలాలు ఉండకూడదని, దీనిపై ఫోకస్‌గా ముందుకు వెళ్లాలని సిఎం జగన్ సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద ఎసిబి నెంబరు 14400తో పోస్టర్‌లు ఏర్పాటు చేయాలంటున్నారు. అవినీతిపై ఎవరికి ఫోన్ ≫2



లారీని ఢీకొన్న టాటాసుమో వాహనం

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం
## 'అనంత' జిల్లా వాసులు 13 మంది మృతి

### దసరా పండుగకు వచ్చి వెళ్తుండగా దుర్ఘటన

**గోరంట్ల,అక్టోబరు 26,ప్రభాతవార్త:** కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చిక్‌బళ్లాపూర్ దగ్గర ఓ టాటా సుమో లారీని ఢీకొన్న ఘటనలో 13 మంది దుర్మరణం చెందగా చిక్‌బళ్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిక్‌బళ్లాపూర్ మొబైల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గురువారం తెల్లవారు జామున రోడ్డు ప్రక్కన అగి ఉన్న లారీని టాటా సుమో ఢీకోనడంతో టాటా సుమోలో ఉన్న 13 మంది ప్రయాణిస్తుండగా ప్రమాదంలో 13 మంది మృత్యువాత పడినట్లు జిల్లా ఎస్పి తెలిపారు. బెంగళూరు సమీపంలో చిక్కబళ్లాపూర్ శివార్లో బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారి 44 పై ఉన్న ట్రక్కు లారీని టాటా సుమో ఢీకొనడంతో మృత్యువాత పడినట్లు వారు తెలిపిన వివరాల మేరకు...తెల్లవారుజామున పొగమంచు బాగా ఉండటంతో డ్రైవర్ లారీని గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగి ఉండచ్చని చిక్‌బళ్లాపూర్ ఎస్పీ డిఎల్ నగేష్ తెలిపారు. మర ≫2



27-10Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:27 AM Page 1





గురువారం షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# షిర్డీ ఆలయంలో ప్రధాని మోడీ

## మహారాష్ట్రలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**ముంబయి, అక్టోబరు 26:** ప్రధాని నరేంద్రమోడీ గురువారం మహారాష్ట్రలో పర్యటించారు. ప్రసిద్ధ షిరిడీ సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద దర్శన్ క్యూ కాంప్లెక్స్‌ను ఆరంభించారు. ఈ పర్యటనలో ఆయన వెంట మహారాష్ట్ర గవర్నర్ రమేశ్ బైస్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఉన్నారు.
ఈ సందర్భంగా అహ్మద్‌నగర్ జిల్లాలోని నిల్వండే డ్యామ్‌కు జల పూజచేశారు. ఆ తర్వాత డ్యామ్ ఎడమకాలువను ప్రారంభించారు. 85 కి.మీ. మేర పొడవైన ఈ కాలువ వల్ల 182 గ్రామాలు లబ్ధి పొందనున్నాయి. అలాగే నమో షెత్కారీ మహాసన్మాన్ నిధి యోజనను ఆవిష్క రించారు. ఈ పథకం వల్ల మహారాష్ట్రలో 86 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందనున్నారు. వైద్య, రవాణా, ఇంధనం, ఇలా పలు రంగాలకు సంబంధించి రూ.7,500 కోట్ల విలువైన ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన చేశారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వ కేటాయింపులు పెరుగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని వెల్లడించారు. మహారాష్ట్ర పర్యటన అనంతరం మోడీగోవా వెళతారు. అక్కడ 37వ జాతీయ క్రీడల్ని ప్రారంబిస్తారు. ఆ తర్వాత క్రీడాకారుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారని గోవా ప్రభుత్వం వెల్లడించింది. గోవా మొదటిసారి జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ క్రీడలు అక్టోబరు 26 నుంచి నవంబరు 9 వరకు జరగనున్నాయి.

# పేదల దండయాత్ర

≫ నిలబెట్టుకున్న విషయాన్ని చెప్పాలన్నారు. రాష్ట్రానికి, ప్రతి ఇంటికి జరిగిన మంచిని తెలపాలన్నారు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తామన్నారు. డిసెంబర్11 నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జనవరి15 వరకు ఆడుదాం, ఆంధ్రా క్రీడా సంబురంజరుగుతుందన్నారు, గ్రామ స్థాయిలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను గుర్తిస్తామన్నారు. భారత్‌లో వైనాట్ ఏపీ పరిస్థితి రావాలన్నారు, ప్రభుత్వం నిర్వహించే క్రీడా సంబురం ఇదన్నారు. విజేతలు రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారు. జనవరి1వ తేది నుంచి పెన్షన్ పెంపు కార్యక్రమం ఉంటుంది. ఇచ్చినమాటప్రకారం రూ.3000 పెన్షన్ పెంపు అందిస్తామన్నారు. అవ్వా తాతలు, వితంతువులకు రూ.మూడు వేల పెన్షన్‌ను వచ్చే జనవరి నుంచి ఇచ్చిన మాట ప్రకారం ఇస్తామన్నారు. నెలకు రూ.2వేల కోట్లు భారం చిరునవ్వుతో భరిస్తున్నామన్నారు. జనవరి10 నుంచి జనవరి20వరకు వైఎస్సార్ చేయూత అందిస్తామన్నారు. రూ.19వేలకోట్లు చేయూత ద్వారా అందిస్తున్నామన్నారు. జనవరి 10 నుంచి జనవరి 20 వరకు వైఎస్సా ఆర్ చేయూ తను అందిస్తామన్నారు. రూ.19వేల కోట్లు చేయూత ద్వారా అందిస్తున్నామన్నారు. జనవరి 20 నుంచి 30వరకు వైఎస్సార్ ఆసరా ఇస్తామన్నారు, ఇప్పటికే మూడు దఫాలుగా ఆసరా ఇచ్చామన్నారు. పొదుపు సంఘాలకు మొత్తంగా రూ.31వేలకోట్లు అందిస్తున్నా మన్నారు. రాష్ట్రం మళ్లీ తమ ప్రభుత్వమే వస్తుందని, ప్రజలను నమ్ముకున్నాం, వారికిచ్చిన వాగ్దానాలన్నింటిని నేరవేర్చాం కాబట్టే ఇంత నిర్భయంగా, ధీమా ఈ విషయం చెబుతున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వైఎస్సార్సీ తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ దేశంలోనే లేదన్నారు. 2018లో ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో అధికారం ఇచ్చారన్నారు. వారి ఆశల మేరకు పాలన అందించామన్నారు. ప్రజలు మనలను ఈ సారి ఎన్నికల్లో గతంలో కన్నా ఘన విజయం అందిస్తారని తెలిపారు. పరిపాలన వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామన్నారు. 53 నెలలుగా ప్రజలకు తొలి సేవకుడిగా బాధ్యతగా వ్యవహరించానన్నారు. అధికారం బాధ్యతను ఇచ్చిందన్నారు. మన ప్రభుత్వం సువర్ణాక్షరాలతో లిఖించేలా పాలన అందించామన్నారు. మూడు ప్రాంతాల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ మూడురాజధానుల ఏర్పాటు చేస్తామన్నారు. వైఎస్సార్సీపీ తప్ప ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్న నమ్మకంతోనే ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వైకాంగ్రెస్‌పార్టీ క్షేత్రస్థాయి నుంచి ఎంఎల్‌ఏలు తదితర ప్రజాప్రతినిధులు, పార్టీనేతలు, ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా సిఎం జగన్ మాట్లాడుతూ వైఎస్సార్సీ కార్యకర్తలంతా నా కుటుంబ సభ్యులేనన్నారు. 52 నెలల పాలనలో వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చామన్నారు. గ్రామ స్థాయిలోనే సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. ప్రతి 50 ఇళ్లకు ఒకరు ఉండేలా వలంటీర్ వ్యవస్థను తీసుకునివచ్చామన్నారు. మేనిఫేస్టోలో చెప్పిన విధంగా 99శాతం హామీలను నేరవేర్చామన్నారు.
వైఎస్ జగన్ అంటే మాట నిలబెట్టుకుంటాడని నిరూపించుకున్నామన్నారు. వ్యవస్థలోగాని, పాలనలోగాని ఇన్నిమార్పులు తెచ్చిన పార్టీలేదన్నారు. ఫ్రిబవరిలో వైఎస్సార్సీ మేనిఫెస్టోతో ప్రజల వద్దకు వెళదామన్నారు. మార్చిలో ఎన్నికలకు సన్నద్ధమవుదా మన్నారు. వైఎస్సార్సీపీ శ్రేణులంతా గ్రామ స్థాయి నుంచే మమేకమవ్వాలన్నారు. నేతలు, కార్యకర్తలు కలిసి కట్టుగా అడుగులు వేయాలన్నారు. రాబోయేది పేదవాడికి, పెత్తందార్లుకు మధ్య యుద్ధ మన్నారు.



విజయదశమి రోజున పలువురు మంత్రులు, సైనికాధికారులతో భేటీ అయిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

## జనసేన-టిడిపి ఉమ్మడి ఎన్నికల ప్రణాళికకు

# వైఎస్సార్సీ గట్టి ఝలక్!

**విజయవాడ.,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో పవన్ జనసేన. టిడిపిలు కలిసి నవంబరు 1 ఉమ్మడి ఎన్నికల ప్రణాళికను అమలు చేస్తామని ప్రకటించాయి. 160 వాగ్దానాలు, రోజులు, సీట్లు అనే రీతిలో ఆ పార్టీలు ప్రచారం చేస్తున్నాయి. ఒక రకంగా జనసేన కూటమికి జనసేన నాయకత్వం వహించే దిశలో అడుగులు వేస్తున్నారు. ఈ పార్టీ నవంబరు1 మ్యానిఫెస్టోకు దీటుగా ఇప్పుడున్న సంక్షేమ కార్యక్రమాలను అధికార పార్టీ ప్రజలకు వివరిస్తునే, 160 రోజుల్లో ఎన్నికల వాగ్దానంలో అమలు చేయాల్సిన 3శాతం హామీలను వివరిస్తుంది. జనసేన నేత ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునీక విద్య వద్దనడం, యూట్యూబ్‌చూస్తే అందరికి ఇంగ్లీషు వస్తుందనడం, గ్రామ వాలంటీర్లుపై వెనక్కి తగ్గకుండా సంక్షేమ పథకాలు ఎత్తివేయాలనడం వంటి అంశాలను ఫోకస్ చేస్తుంది. టిడిపి-జనసేన ఇబ్బందిపెట్టే ప్రచార అస్త్రం అందుబాటులోకి తీసుకుని వస్తోంది. వైకాంగ్రెస్ సామాజిక సాధికార యాత్రల్లోను పవన్ ప్రభుత్వం అభివృద్ధి పథకాలుపైచేసిన కామెంట్స్, అమరావతి ఇళ్ల స్థలాలను పేదలకు కేటాయించడంపై వ్యంగ్యాస్త్రాలకు అడ్డకట్టవేసే వ్యూహం అమలు చేస్తోంది.

# ఆదాయం వృద్ధి

≫ చేయాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద, గ్రామసచివాలయాల వద్ద సమాచారం అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో దేశంలో ఎక్కడాలేని రీతిలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. వీటి అమలుకు అడ్డంకులు లేకుండా ఉండాలంటే ఖచ్చితంగా ప్రభుత్వానికి ఆదాయాన్ని అందించే శాఖల్లో అవినీతి, అక్రమాలకు తావులేకుండా పారదర్శకత ఉండాలని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. ప్రభుత్వం ఆదాయ వనరులను సమకూర్చుకునే మార్గంలో పలు కీలకచర్యలు తీసుకుంటుందన్నారు. అవినీతికి పాల్పడుతూ, లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ కేసుల్లోకూడా దిశ చట్టం మాదిరిగానే నిర్ధిష్ట సమయంలో చర్యలు తీసుకునేలా ఉండాలన్నారు. రాష్ట్రానికి ఆదాయ వనరులు అందించే శాఖలపై సిఎం జగన్ సమీక్షను నిర్వహించారు.
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోకి నకిలీ చలాన్లు ఎలా వచ్చాయని, ఏసిపి దాడులు చేస్తే తప్ప ఈ వ్యవహారం వెలుగులోకి రాలేదన్నారు. గ్రామ సచివాలయాల ఉద్యోగులకు సంబంధించి క్షేత్రస్థాయి నుండి ఇంటిలిజెన్స్ సమాచారాన్ని తెప్పించుకోమని, అవినీతిని నిర్మూలించడానికి సరైన ఎస్ఓపీలను తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. కేవలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే కాదు, అన్ని కార్యాలయాల్లో చలానాల చెల్లింపు ప్రక్రియలను పరిశీలన చేయాలని ఆదేశించారు. మీ-సేవల్లో పరిస్థితులపై కూడ పరిశీలన చేయాలని సిఎం ఆదేశించారు. కనీసంగా వారం-పది రోజులకు ఒకసారి అధికారులు సమావేశం కావాలన్నారు. ఆదాయవనరులు, పరిస్థితులపై సమీక్ష చేయాలని ఆయన ఆదేశించారు. మద్యం అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని ఆయన అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. అవినీతి విషయంలో ఎవ్వరిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యనిర్వాహక వ్యవస్థలో జవాబుదారీతనంతో పాటు పారదర్శకత, నిబద్ధత ఉండాలని స్పష్టీకరించారు.

# గాజాపై భూతల మెరుపుదాడి.. లక్ష్యాలను ఛేదించి తిరిగి వచ్చిన ట్యాంకులు!

**రఫా, అక్టోబరు 26 :**గాజాపై దండయాత్ర చేసేందుకు సిద్ధంగా ఉన్న ఇజ్రాయెల్ అందుబాటులోని లక్ష్యాలపై స్వల్పస్థాయిలో మెరుపుదాడులు చేస్తోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ ట్యాంకులు గాజాలో చొరబడి.. తిరిగి వెనక్కి వచ్చాయి. గాజాపై దండయాత్ర చేసేందకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్న ఇజ్రాయెల్.. ఆ దిశగా మెల్లగా అడుగు ముందుకు వేసింది. ఉత్తర గాజాలోని పలు ప్రాంతాలపై బుధవారం అర్ధరాత్రి స్వల్పస్థాయిలో భూతలదాడి చేసింది. హమాస్‌కు సంబంధించిన మొత్తం 250 స్థావరాలపై బుధవారం దాడుదు చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం పేర్కొంది.
మౌలిక సదుపాయాలు, కమాండ్‌సెంటర్లు, సొరంగాలు, రాకెట్ లాంచర్లే లక్ష్యంగా ఇవి జరిగాయని తెలిపింది. గాజలో ఇంధనం నిండుకుపోయిందని ఐరాస హెచ్చరికలు చేసిన కొన్ని గంటల్లోనే ఈ దాడులు జరగడం గమనార్హం. ఇజ్రాయెల్ సేనలు గాజాపై భూతల దాడులకు దిగడం ఇది రెండోసారి. గాజాలో మిలిటెంట్ల స్థావరాలపైనే దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించి. అత్యధిక జనసాంద్రత కలిగిన గాజాలో పౌర నివాసాల నుంచే ఉగ్ర కార్యకలాపాలు కొనసాగిస్తోందని ఐడీఎఫ్ ఆరోపించింది. నివాసాల మధ్యే రాకెట్ లాంచర్లు ఉన్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో మిలిటెంట్ల మౌలిక సదుపాయాలు, యాంటీ ట్యాంక్‌క్షిపణి ప్రయోగ స్థావరాలపై దాడులు చేశామని తెలిపింది.
అయితే, ఈ దాడుల్లో ఇరువైపుల ప్రాణనష్టానికి సంబంధించి ఎటువంటి సమాచారం తెలియరాలేదు. మరోవైపు గాజపై స్వల్పస్థాయి భూతల దాడులకు ఉపక్రమించిన సమయంలో అటు దక్షిణ భాగంలోని ఖాన్ యూనిస్ పట్టణంలోని ఓ నివాస భవనంపై గగనతల దాడి జరిగింది. ఇజ్రాయెల్ వాయూసేన దీన్ని జరిపినట్లు సమాచారం ఈఘటనలో గాయపడినవారందన్నీ స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఆ భవనంలో 75 మంది నివాసమున్నట్లు సమాచారం ప్రాణనష్టం గురించి తెలియరాలేదు.
ఇదిలా ఉంటే, గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న ప్రతిదాడుల్లో ఇప్పటి వరకు 6500 మంది పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. అంతకు ముందు హమాస్ ఉగ్రవాదులు జరిపిన మెరుపు దాడుల్లో ఇజ్రాయెల్‌కు చెందిన 1400మంది చనిపోయారు. సుమారు120 మందికిపైగా ఇజ్రాయెల్‌పౌరులు హమాస్ ఉగ్రవాదుల చెరలో బందీలుగా ఉన్నారు.

# 13 మంది మృతి

≫ ణించిన వారిలో ఒక చిన్న పాప, ముగ్గురు మహిళలు, 9 మంది పురుషులు ఉన్నారని, మృతులు ఎపిలోని గోరంట్లకు చెందిన వారని, బెంగళూరులోని హోంగసంద్రంలో నివసిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారని, దసరా పండుగకు సొంతురికి వచ్చి మళ్లీ బెంగళూరుకు వెళ్తుంగడా ఈ ఘటన జరిగినట్లు వారు తెలిపారు.
చిక్‌బళ్లాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు హరిజన నరసింహులు (45) కల్లగేరి గ్రామం, డ్రైవర్ వెంకటనారాయణ(51) నవాబుకోట గ్రామం, ఓబులదేవర చెరువు మండలం, వెంకటసుబ్బమ్మ(48) నవాబుకోట గ్రామం, ఓబులదేవర చెరువు మండలం, మంగళ మూర్తి(42) మార్గాని గుంట్ల, కర్నాటక, బోయ వెంకటాద్రి (27) వానవోలు గ్రామం, గోరంట్ల మండలం, బోయ లక్ష్మి (23) వానవోలు గ్రామం, గోరంట్ల మండలం, నేసే అరుణ (38) చౌడేశ్వరి కాలనీ, గోరంట్ల మండలం, సాయి (7) చౌడేశ్వరి కాలనీ, గోరంట్ల మండలం, పవన్ కొత్తచెరువు, సుబ్బమ్మ (66) బెంగళూరు, నారాయణప్ప (50) మరకుంటపల్లి, గొల్ల శాంతమ్మ (37) గొనిపెంట, పెనుగోండ మండలం, గొల్ల రజవర్ధన్ (15), శంకరప్ప, గోనిపెంట పునుగోండ మండలాలకు చెందిన వారు మృతి చెందినట్లు వారు తెలిపారు.

# మళ్లీ మునిగిన 'గండి పోచమ్మ'

≫ పట్టడంతో ఆలయం బయటపడింది. దాంతో అధికారులు ఆలయాన్ని శుభ్రం చేయించి దసర ఉత్సవాలతో పాటు భక్తులకు దర్శనం చేసుకునే అవకాశం కల్పించాలని ఏర్పాట్లు చేస్తుండగా ఆకస్మిక వరద కారణంగా 23 తేది నుండి మళ్లి ఆలయం వరద నీటిలో మునిగిపోయింది. డి.రావిలంక నుండి దండంగి గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రహదారిపై సైతం నీరుచేరింది. సీతానగరం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. సీతపల్లి వాగుకుసైతం వరద పోటెత్తింది. అలానే కూనవరం వద్ద గోదావరి నదిలో ఇసుక తిన్నెలు కనిపించే ప్రాంతంలో కూనవరం-రుద్రంకోట గ్రామాల మధ్య ఇసుక తిన్నెలు మునిగిపోయాయి. అలానే ఆ వరద ప్రభావంతో పోలవరం వద్ద బ్యాక్ వాటర్ సైతం కొంతమేర పెరగటంతో దేవిపట్నం మండలంలోని గండిపోచమ్మ ఆలయంలోకి నీరు చేరింది. దాంతో అమ్మవారి దర్శనానికి అవకాశం లేకుండా పోయింది. ప్రస్తుతం అమ్మవారి ఆలయం సగభాగం నీటిమునిగిన దృశ్యాన్ని ఫోటోలో చూడవచ్చు.

# తప్పుడు కేసులకు భయపడొద్దు

≫ పోతున్నాయన్నారు. గత నాలుగన్నరేళ్లలో రాష్ట్రానికి, రాయలసీమకు వైఎస్సార్సీ ప్రభుత్వం, జగన్ పరిశ్రమలు తీసుకురాలేకపోయారని, ఉన్నవి బయటకు తరిమేశారని తెలిపారు. యువతకు ఉపాధి ఉద్యోగాలు లేవన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితం తిరుపతి ఎస్వీయూనివర్సిటీ నుండే ప్రారంభమైందన్నారు. ఆయన ఆదేశాలతోనే బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్నానని భువనేశ్వరి తెలిపారు. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం గొప్పతనం ఏంటని ప్రశ్నించుకుంటే....అరెస్టులు, కేసులతో వేధించడం ఇందులోనే రాష్ట్రం నంబర్ 1 స్థానంలో ఉందని ఎద్దేవాచేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం నుండి స్వాతంత్ర్యం కోసం చేయిచేయి కలిపి అందరూ కలసికట్టుగా పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆమె అన్నారు. ఎవరూ భయపడవద్దని, కలసికట్టుగా పోరాడుదామని ఆమె గట్టిగా మహిళలతో కలసి పిలుపునిచ్చారు. చంద్రబాబుపై ప్రజల ఆదరణ మరువలేనిదన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పోరాటం ఆగదని, లోకేశ్ యువగళం త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. ఎన్టీఆర్ నుండి పోరుషం నేర్చుకున్నామని, రేపటి భవిష్యత్తు కోసం పోరాటాలు తప్పవన్నారు. ఉద్యోగాలు లేక యువత భవిష్యత్తు నాశనమైందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొన్ని నెలల ముందు చంద్రబాబును అక్రమ అరెస్టుచేసి, టిడిపి కేడర్‌ను జగన్ భయపెట్టాలని చూస్తున్నాడని, ప్రజలంతా ఓటును ఆలోచన చేసి వేయండని ఆమె విజ్ఞప్తి చేశారు. నిజం నిలబడాలని ప్రజల ముందుకు వచ్చానని, నిజమే గెలుస్తుందని ఆమె ఆత్మస్థైర్యం వెలిబుచ్చారు.
తిరుపతిలో జరిగిన నిజం గెలవాలి సభకు టిడిపి నాయకులు ఎమ్మెల్సీలు అనురాధ, కంచర్ల శ్రీకాంత్, రాంగోపాల్‌రెడ్డి, నన్నపనేని రాజకుమారి, పనబాక లక్ష్మి, నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, రాష్ట్రపార్టీ నాయకులు తిరుపతి ఇన్‌ఛార్జిలు సుగుణమ్మ, నరసింహయాదవ్, బొజ్జల సుధీర్, హేమలత, హెలిన్, వి.పుష్పావతియాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, దంపూరి భాస్కర్‌యాదవ్, యువనాయకుడు రవినాయుడు, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ హరిప్రసాద్, కిరణ్‌రాయల్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
చతుర్దశి తె.4.17, ఉత్తరాభాద్ర ఉ.9.24,
దు.ఉ.8.22-9.09,
2) మ.12.14-1.00
శుభసమయం ఉ.6.30-7.10, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** పనుల్లో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

**మిథునం :** వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన ఉద్యోగ ప్రాప్తి కలుగుతుంది.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వాహన సౌఖ్యం. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**సింహం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. శ్రమకు తగిన ఫలితం.

**కన్య :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**తుల :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం :** చేపట్టిన పనులు ముందుకు సాగవు. ఇంటి బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు :** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**మకరం :** నూతన ఉద్యోగ, విద్యావకాశాలు పొందుతారు. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం :** కొత్త విషయాలు తెలుస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. వాహనసౌఖ్యం.

**మీనం :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఫైనాన్స్ స్కీములకు దూరంగా ఉండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:26/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 374685
2nd Prize Rs.7000/- 61181
3rd Prize Rs.3500/-
01813 23454 32571 37608 42728
46839 50791 62789 69558 80713
4th Prize Rs.200/-
0595 1308 4016 4958 5212 7553 7936
9222 9679 9935
5th Prize Rs.100/-
0280 0606 1323 2330 5295 6386 6680
8350 9577 9930
6th Prize Rs.50/-
0252 2053 3657 4642 5982 7519 8960
0537 2161 3783 4680 6006 7687 8984
0647 2162 3873 4739 6031 7865 9162
0654 2227 3973 5065 6043 7871 9261
0758 2260 3987 5125 6447 7884 9513
0775 2314 4162 5139 6509 8237 9515
0949 2489 4174 5154 6671 8289 9584
1161 2526 4214 5164 6691 8322 9594
1396 2575 4230 5234 6918 8358 9731
1665 2609 4254 5457 7016 8444 9791
1745 2823 4281 5500 7118 8480
1775 3172 4298 5588 7147 8537
1814 3291 4311 5854 7180 8591
1829 3292 4480 5890 7221 8593
1972 3380 4621 5973 7430 8736

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 223341
2nd Prize Rs.7000/- 57037
3rd Prize Rs.3500/-
01232 29335 29349 43717 45564
59325 76562 86503 91029 98429
4th Prize Rs.200/-
2041 2363 2494 3834 5685 7666 7879
8874 8916 9188
5th Prize Rs.100/-
1332 2056 2132 3046 4896 5150 6204
7203 7850 9250
6th Prize Rs.50/-
0056 0939 2224 3800 5451 6799 8599
0081 1003 2298 3887 5531 7127 8790
0143 1071 2374 3969 5556 7199 8840
0180 1107 2448 4238 5677 7316 9184
0205 1158 2648 4305 5703 7381 9303
0251 1195 2667 4347 5756 7708 9388
0393 1292 2676 4355 5769 7733 9607
0423 1350 2851 4455 5940 8020 9640
0542 1445 2882 4480 6053 8105 9717
0602 1485 2886 4941 6126 8337 9914
0618 1505 3093 5015 6135 8389
0620 1754 3171 5163 6146 8449
0648 1774 3506 5196 6383 8456
0800 1953 3668 5211 6423 8493
0847 2219 3786 5270 6609 8568

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:26/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 938970
2nd Prize Rs.7000/- 63321
3rd Prize Rs.3500/-
13659 26234 31151 36064 41136
65377 69602 69962 72679 76947
4th Prize Rs.200/-
1695 3686 4751 5637 5936 6403 8075
8091 9738 9750
5th Prize Rs.100/-
3316 4139 4598 5332 5551 6446 6741
9609 9643 9647
6th Prize Rs.50/-
0396 1817 3493 4415 5692 7356 8728
0478 1942 3529 4421 5849 7398 8864
0530 1949 3583 4422 5867 7400 8876
0652 2010 3669 4471 5959 7437 8943
0713 2510 3730 4586 6143 7588 8982
0724 2620 3821 4800 6411 7983 9059
0872 2677 3841 5053 6439 8005 9065
0898 2686 4030 5154 6518 8029 9132
0937 2940 4163 5168 6542 8196 9417
0957 3011 4183 5224 6833 8214 9799
1125 3099 4203 5324 6919 8344
1134 3116 4310 5342 7035 8353
1172 3134 4325 5441 7128 8399
1340 3244 4331 5514 7286 8472
1605 3399 4414 5684 7307 8707

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 656594
2nd Prize Rs.7000/- 25204
3rd Prize Rs.3500/-
19586 37774 39140 55809 63129
70341 75914 76713 82892 86758
4th Prize Rs.200/-
1285 2162 2691 3716 5455 6413 7820
8125 8363 9959
5th Prize Rs.100/-
1645 2157 2198 2341 4983 6046 7146
8449 9545 9711
6th Prize Rs.50/-
0042 1273 2993 4130 5785 7001 8945
0152 1299 3007 4188 5973 7171 9034
0204 1314 3059 4213 6030 7195 9077
0273 1395 3071 4409 6142 7427 9221
0276 1424 3159 4485 6152 7482 9401
0292 1534 3230 4608 6203 7685 9510
0333 1918 3540 4615 6245 7779 9565
0568 2024 3579 4821 6299 8035 9651
0708 2095 3583 5060 6366 8055 9802
0906 2106 3656 5142 6443 8135 9921
0957 2107 3717 5243 6454 8410
1062 2131 3780 5409 6571 8441
1091 2269 4024 5554 6639 8480
1095 2380 4045 5575 6777 8912
1133 2619 4095 5678 6958 8923

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:26/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 134402
2nd Prize Rs.7000/- 64221
3rd Prize Rs.3500/-
03624 07547 08564 41718 53372
61132 68640 72459 97067 99454
4th Prize Rs.200/-
0069 0404 1714 1809 2693 6292 6964
7705 7889 9604
5th Prize Rs.100/-
0953 2825 3959 4994 5693 5703 6053
8008 8525 9249
6th Prize Rs.50/-
0144 1612 3192 4749 6327 7851 9155
0178 1676 3199 4797 6542 7939 9291
0432 1979 3477 4888 6653 8033 9357
0464 2047 3535 5129 6658 8063 9429
0544 2208 3578 5182 6688 8226 9539
0634 2294 3670 5184 6954 8260 9602
0877 2366 3690 5263 7070 8324 9753
0977 2501 3861 5336 7076 8403 9854
0986 2613 3913 5449 7137 8410 9921
1310 2649 4188 5494 7228 8488 9997
1329 2711 4295 5542 7237 8643
1389 2923 4403 5598 7778 8785
1405 2978 4452 5626 7803 8871
1493 3019 4551 5795 7812 8874
1539 3183 4711 6205 7832 8914

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 513858
2nd Prize Rs.7000/- 43042
3rd Prize Rs.3500/-
02233 11441 22931 36627 44231
60431 83901 86471 97557 99805
4th Prize Rs.200/-
0705 2570 3076 3239 3368 3395 4586
5874 7979 9321
5th Prize Rs.100/-
1260 1597 2436 2831 3555 3681 3739
5071 6300 7627
6th Prize Rs.50/-
0128 1511 3633 5073 6277 7482 8474
0224 1567 3678 5091 6342 7768 8719
0305 1658 3924 5178 6423 7811 8936
0309 1880 3948 5200 6435 7834 9003
0619 2272 3973 5272 6453 7874 9149
0662 2438 4063 5385 6577 7893 9253
0840 2622 4313 5428 6668 7982 9337
0866 2775 4353 5611 6759 8097 9424
0981 2843 4401 5618 6869 8116 9541
1087 2857 4429 5706 7214 8118 9854
1094 3205 4584 5777 7232 8313
1099 3266 4616 5856 7246 8356
1175 3299 4728 5890 7288 8382
1243 3464 4901 6079 7289 8385
1296 3465 5033 6270 7301 8444

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:26/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 858305
2nd Prize Rs.7000/- 42732
3rd Prize Rs.3500/-
29848 32867 52435 57769 68775
71221 73150 74405 75501 81612
4th Prize Rs.200/-
0765 1045 1111 1521 5336 6629 6813
8122 8207 9585
5th Prize Rs.100/-
0221 0888 3278 4840 6289 6935 7820
7935 8022 8839
6th Prize Rs.50/-
0454 1761 2890 4519 5660 7367 8835
0500 1769 2985 4567 5673 7573 8838
0665 1919 3141 4665 5952 7685 8910
0808 2027 3260 4770 6101 7895 8916
0829 2048 3336 4805 6198 7926 9149
0852 2119 3389 4808 6246 7957 9292
0960 2191 3400 4876 6311 8026 9446
1058 2295 3447 4934 6605 8042 9457
1156 2333 3555 4948 6671 8268 9498
1220 2476 3699 5039 6673 8295 9973
1336 2521 3756 5048 6736 8317
1430 2723 4155 5181 6833 8379
1475 2728 4185 5229 6930 8427
1510 2739 4221 5528 7103 8474
1535 2806 4258 5653 7184 8820

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 965811
2nd Prize Rs.7000/- 71315
3rd Prize Rs.3500/-
07223 16396 20035 24632 45494
45513 53985 77576 82387 90712
4th Prize Rs.200/-
0423 1072 1779 3134 4874 5514 6654
7411 8158 8823
5th Prize Rs.100/-
0273 1584 2108 2587 3646 5657 6791
8199 8595 9613
6th Prize Rs.50/-
0018 1483 3275 4338 6224 7844 9379
0058 1705 3312 4485 6274 7962 9438
0140 1913 3357 4626 6389 8037 9465
0310 1925 3489 4755 6395 8113 9558
0312 2156 3511 4787 6466 8151 9679
0393 2197 3516 4801 6574 8233 9849
0400 2256 3545 4884 7194 8269 9850
0428 2349 3628 5313 7215 8283 9902
0928 2438 3703 5588 7269 8420 9940
0942 2723 3752 5955 7350 8634 9956
1030 2741 3802 5970 7383 9059
1083 2811 4000 5999 7415 9079
1135 3112 4193 6067 7662 9103
1189 3145 4283 6069 7687 9173
1435 3273 4314 6134 7767 9246

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:26/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 164650
2nd Prize Rs.7000/- 45205
3rd Prize Rs.3500/-
09341 14549 20561 30543 59837
65357 65731 65937 76914 93123
4th Prize Rs.200/-
0509 0753 1816 2436 2697 4100 4748
5888 6410 9163
5th Prize Rs.100/-
1773 3333 4273 4668 5534 6206 6907
8110 8221 9929
6th Prize Rs.50/-
0157 1881 3117 4181 5314 6680 7964
0326 1897 3154 4271 5395 6711 8132
0330 1929 3303 4276 5544 6820 8150
0451 2226 3305 4396 5628 6913 8252
0466 2255 3336 4578 5655 6915 8727
0505 2411 3406 4617 5707 7007 8929
0657 2503 3575 4623 5781 7037 9176
0690 2666 3739 4729 5855 7193 9291
0776 2700 3786 4770 5927 7229 9544
0882 2928 3813 4901 6113 7371 9705
1329 2937 3851 4948 6127 7378
1393 2959 3949 4991 6213 7461
1448 2991 3967 5049 6352 7602
1534 3062 4108 5233 6433 7780
1729 3081 4180 5257 6650 7894

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 757672
2nd Prize Rs.7000/- 54126
3rd Prize Rs.3500/-
05319 28063 31704 36237 40071
50192 53757 57863 67754 71227
4th Prize Rs.200/-
0966 1912 2006 5114 6062 6197 7852
9123 9405 9510
5th Prize Rs.100/-
1861 2162 4017 4440 4983 5283 6488
6552 7557 8140
6th Prize Rs.50/-
0309 1619 3308 4922 6039 7379 8542
0338 1644 3413 4934 6151 7459 8582
0396 1775 3432 4987 6320 7467 8808
0451 1883 3452 4998 6345 7526 9111
0476 1884 3480 5082 6401 7563 9124
0537 2091 3656 5111 6564 7666 9137
0559 2105 3696 5128 6708 7890 9139
0758 2169 3736 5232 6917 7913 9204
0895 2202 4031 5287 7013 8010 9289
0943 2534 4086 5315 7061 8025 9735
1038 2675 4115 5335 7072 8155
1166 2810 4425 5655 7102 8187
1425 2924 4504 5756 7152 8314
1445 3072 4546 5886 7204 8327
1485 3187 4618 5892 7375 8489

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:26/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 436525
2nd Prize Rs.7000/- 93352
3rd Prize Rs.3500/-
25248 25366 36236 47314 58161
58894 69191 69872 82248 82520
4th Prize Rs.200/-
2209 3214 4330 5469 5912 6240 6588
6896 8612 9547
5th Prize Rs.100/-
0324 1656 2335 2797 3312 3607 4902
6320 6558 8691
6th Prize Rs.50/-
0006 1692 2875 4500 6845 8031 9240
0019 1822 2991 4709 6931 8132 9402
0189 1940 3118 4856 7116 8315 9416
0247 1983 3121 5002 7198 8374 9421
0271 2092 3134 5008 7350 8519 9490
0403 2185 3227 5224 7437 8608 9562
0690 2232 3473 5329 7483 8652 9607
0724 2374 3636 5611 7557 8794 9654
0873 2378 3660 5656 7597 8811 9674
0969 2444 3723 5742 7679 8917 9921
1068 2601 3763 5950 7800 8918
1143 2614 3884 5952 7802 9104
1144 2675 3924 6034 7890 9108
1229 2758 4041 6143 7960 9120
1279 2805 4202 6254 7967 9152

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 681889
2nd Prize Rs.7000/- 57983
3rd Prize Rs.3500/-
13608 24634 35571 46438 57334
68885 79103 81205 92465 92956
4th Prize Rs.200/-
0900 1183 1490 3016 3678 3831 5668
6354 8008 9514
5th Prize Rs.100/-
0115 1186 2425 2643 2739 5279 7106
8288 8939 9325
6th Prize Rs.50/-
0322 1448 2840 4409 5438 7096 8993
0342 1468 2986 4464 5457 7222 9114
0521 1549 3079 4500 5661 7349 9252
0555 1790 3124 4517 5683 7416 9424
0674 1811 3133 4712 5761 7483 9499
0693 1858 3150 4737 5819 7551 9523
0710 1962 3185 4785 6452 7735 9722
0789 2131 3403 4895 6572 7832 9737
0853 2229 3584 5028 6594 8238 9873
0989 2232 3734 5099 6686 8388 9962
1088 2356 3821 5121 6743 8490
1198 2364 3834 5210 6787 8491
1411 2630 3864 5215 6986 8571
1426 2673 4121 5251 6998 8832
1447 2749 4345 5270 7047 8872

27-10Pg3fV:Layout 1 1/1/02 6:11 AM Page 1



Department of Telecommunications
Ministry of Communications
Government of India

# భారతదేశం, సాంకేతికతా వెలుగుల ద్వారా పేద ప్రజల జీవితాలను మార్చివేస్తోంది





**నేను డిజిటల్ ఇండియాను**
నేను చదవడం, నేర్చుకోవడం, ప్రాక్టీస్ చేయడం మరియు కొనడం అన్ని విషయాలు ఆన్‌లైన్‌లోనే చేస్తున్నాను



**నేను విప్లవ చైతన్యాన్ని**
నా దేశంలో 2014లో కేవలం 2 ఉండే మొబైల్ ఉత్పత్తి యూనిట్‌లు ఈ రోజు 200+ యూనిట్‌లుగా వర్ధిల్లుతున్నాయి



**నేను ఆత్మ నిర్భర్ ప్రతీకను**
నా ప్రయోజనాలకు ఈ వేళ రక్షణ ఉంది. నా బ్యాంక్ ఖాతా నా ఆధార్ నంబర్‌తో మరియు మొబైల్ నంబర్‌తో అనుసంధానంగా ఉంది



**నేను అత్యంత వేగవంతమైన సాంకేతిక సమర్థున్ని**
2014లో మేము 150 మిలియన్ స్మార్ట్ ఫోన్‌ల వినియోగదారులం నేడు మేము 830 మిలియన్లు ఉన్నాం




**నేను ప్రపంచ కొలత ప్రమాణ వేగ సారధ్యాన్ని**
నా దేశం ఈ వేళ ప్రపంచంలో అతి వేగవంతమైన 5 జి నెట్‌వర్క్ అనుసంధానంతో విరాజిల్లుతోంది



**నేను నవ భారతాన్ని**
నా దేశం ప్రపంచంలో అతి చవుకైన ధర కలిగిన మొబైల్ డేటాను సమర్థవంతంగా సమర్పిస్తోంది

### ఆసియా యొక్క అతిపెద్ద సాంకేతిక మహోత్సవ వేడుకలో మన సాంకేతికతా అధికార శక్తిని ప్రదర్శిద్దాం

# భారతీయ సంచార మహాసభ 2023

## ప్రారంభోత్సవం

# గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ

## భారత ప్రధాన మంత్రి చే

### దేశ ప్రధాని, విద్యా సంబంధిత సంస్థలకు 100 5G యూజ్ కేస్ ల్యాబ్‌లు బహూకరణ ప్రదానోత్సవం నిర్వర్తిస్తారు

**27 అక్టోబరు, 2023 | ఉ.09.45 గం. | భారత్ మండపం, న్యూఢిల్లీ**

**1300+ వ్యాపార, వాణిజ్య నేతలు | 250+ ప్రదర్శకులు | 400+ స్టార్ట్-అప్‌లు | 36K చ॥మీ॥ భారీ ప్రదర్శనా ప్రాంతం | 100K+ అసంఖ్యాక ప్రేక్షకులు | 350+ పారిశ్రామిక దిగ్గజాలు**

ఈ మహోత్సవ వేడుకను లైవ్‌లో వీక్షించండి DD NEWS

CBC 06201/13/0010/2324

వార్త

న్యాయాన్ని, సుఖ సంతోషాల్ని, మనిషిలోని దైవత్వాన్ని అన్నింటినీ యుద్ధం నాశనం చేస్తుంది.

–ఛార్లెస్ సయ్‌సర్

# స్థానిక సంస్థలకు మోక్షమెప్పుడు?

గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం లక్ష్యం స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారతరాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. గ్రామస్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఎందరో పెద్దలు వక్కాణించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి అనేక మార్పులు, చేర్పులు, సవరణలు చేశారు.కానీ ఆచరణకు వచ్చేసరికి అవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. నిధులు, విధులు స్థానికసంస్థలకు అప్పగించడంలో ఈపార్టీ,ఆపార్టీ అనికాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డుతున్నారనే చెప్పొచ్చు. కొత్త అధికారాల సంగతి దేవుడెరుగు. చట్టంలో ఉన్న అధికారాలు కూడా ఇవ్వకపోవడం అటుంచి రానురాను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గౌరవమర్యాదలు తగ్గిపోతున్నాయేమోననిపిస్తున్నది. వాస్తవంగా పంచాయతీరాజ్‌వ్యవస్థ అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ పతన అవస్థకు చేరుకుంటున్నదని ఎందరో ప్రజాస్వామ్యవాదులు, రాజకీయనాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని చెప్పొచ్చు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత పటిష్టవంతంగా చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని చెప్పుకుంటూనే మరొకపక్క నిధులు, విధులు అప్పగించకుండా స్థానిక సంస్థల ప్రతినిధులను ఉత్సవవిగ్రహాలుగా మార్చారు.అందుకే వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడుబెట్టినవారే. తమ అధికారాలకు, ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణం. అందువల్లనే పంచాయతీరాజ్ వ్యవస్థ బలపడకుండా ఎప్పటికప్పుడు మోకాలొడ్డుతూనే ఉన్నారు. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయప్రవేశం చేసి ఉన్నతస్థాయికి చేరిన కొందరు రాజకీయనాయకులే పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరం. వాస్తవంగా పంచాయతీరాజ్ వ్యవస్థకు సుదీర్ఘ చరిత్ర ఉంది. దాదాపు రెండువేల సంవత్సరాల క్రితం నుండే చంద్రగుప్తుడి కంటే ముందే గ్రామాలు,గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. సాధారణంగా ఆ గ్రామసభల నిర్ణయాలే అమలు చేసేవారు. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరికపు వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో రూపంలో మనదేశంలో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తి కల్పించారు. స్వాతంత్ర్యం తర్వాత మన నేతలు కూడా ఆవైపు దృష్టిసారించారు. 1952లో మొదటి పంచవర్షప్రణాళికలోనే కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దాదాపు వంద గ్రామాలను సుమారు లక్ష జనాభాతో ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంత కాలం జరిగిన తర్వాత అవిఏమేరకు లక్ష్యసాధనలో గ్రామీణులకు ఉపయోగపడుతున్నాయి? ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు మార్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి?తదితర అంశాలతో అధ్యయనం చేసేందుకు 1957లో బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన కమిటీని వేశారు.ఆ బృందం సమగ్రంగా అధ్యయనం చేసి 1958లో ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారం, స్వేచ్ఛ స్థానిక సంస్థలకు ఉండాలని,అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని స్పష్టమైన సూచనలు చేసింది. ఆ సూచనల మేరకే మొదట రాజస్థాన్, ఆ తర్వాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామపంచాయతీ చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ తర్వాత ఎన్నో కమిటీలు వేశారు. ఎన్నో అధ్యయనాలు జరిగాయి. మార్పులు, చేర్పులు జరిగాయి. ఇప్పటివరకు ఆ స్థానిక సంస్థల ప్రతినిధులకు ఇవ్వాల్సిన అధికారాలు ఇవ్వలేదని చెప్పొచ్చు. అంతేకాదు దేశవ్యాప్తంగా ఒకే తరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలనే ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే30నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. ఆ చట్ట ప్రకారం ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టి వ్యవస్థను గందరగోళానికి నెట్టేశారు. కానీ ఆ చట్టప్రకారం ఇవ్వాల్సిన అధికారాలు కూడా ఇవ్వడానికి పాలకులకు నేటికీ మనసు ఒప్పడంలేదు. మరొకపక్క విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, ఆస్పత్రి కమిటీలు అంటూ కమిటీల మీద కమిటీలు వేస్తూ పంచాయతీలకు సమాంతరంగా ఏర్పాటుచేసి సర్పంచులను ఉత్సవవిగ్రహంగా మార్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వలంటరీ వ్యవస్థను నెలకొల్పడంతో సర్పంచుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిపోయింది. గ్రామాభివృద్ధికి ఉద్దేశించిన అనేక పథకాలు,సంక్షేమ కార్యక్రమాలు వారి ప్రమేయం లేకుండానే జరిగిపోతున్నాయి. అభివృద్ధి పనులకు నిధులు లేక, ప్రజాసమస్యలు తీర్చలేక, ప్రజలకు జవాబుచెప్పుకోలేక స్థానిక సంస్థల ప్రతినిధులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కొన్ని గ్రామాల్లో గ్రామీణుల ఒత్తిడి తట్టుకోలేక అప్పుతెచ్చి అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించి తిరిగి చెల్లించలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలుకూడా చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని కేంద్రాన్ని నిలదీసే రాష్ట్ర పాలకులు చట్టప్రకారం స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులు, విధులు కేటాయించాలి. అప్పుడే గాంధీజీ ఆశించిన గ్రామస్వరాజ్యం సాధించగలుగుతాం.

మనిషి ఎదగడానికి ఇరవై ఏళ్లుగాని, ఇంకా ఎక్కువగాని పడుతుంది. అతనిని నాశనం చేయడానికి 20 సెకండ్ల యుద్ధం చాలు.



కింగ్ బడోయిన్

మనల్ని గురించిన మన అభిప్రాయాల కన్నా మన శత్రువుల భావాలే యదార్థానికి దగ్గరగా ఉంటాయి.



రొనాల్డ్ రోస్

# ప్రజావాక్కు



### మాటే మంత్రం

పది కుటుంబాలు ఉన్న చోట, ఒక్కొక్కరిది ఒక్కో మనస్తత్వం ఉంటుంది. ఇలాంటి చోట 'నా మాటే నెగ్గాలి, నేను చెప్పిందే వినాలి' అని మూర్ఖంగా ప్రవర్తించడం మంచిదికాదు. అందరి అభిప్రాయాలు తెలుసుకొని మెజారిటీ వారి అభిప్రాయాలకు చోటుఇవ్వాలి.కలిసిమాట్లాడుకుంటుంటేసమస్యలు తెలుస్తాయి. అందరికి అర్థమవుతాయి. ఒకరిని మరొకరు అర్థం చేసుకోవడానికి కొందంత సంస్కారం ఉండాలి. డాబు, దర్పం మనిషి గొప్పతనానికి నిర్వచనాలుకావనితెలుసుకోవాలి.మంచి, మర్యాద మనిషి విలువకు నిలువుట్టదాలని గ్రహించాలి. మనం మాట్లాడే మాట దూదిలా మెత్తగా ఉండాలి. అంతేకాని సూదిల గుచ్చుకునేలా ఉండకూడదు. అహం పెంచుకుంటే జీవితంలో కష్టాలుతప్పవు. మనశ్శాంతి లోపిస్తే ఆ జీవితం దుర్భరం అవుతుంది.ఎంత అంగబలం ఉన్నా మనిషికి ఆనందం అనేది ఉండదు.గర్వం,అహంకారం ఈరెండూకంటిలో నలుసు లాంటివి. వాటిని తొలగిస్తేనే స్వచ్ఛమైన సమాజాన్ని చూడగలం.

**-కాయల నాగేంద్ర, హైదరాబాద్**

### పెరుగుతున్న జంప్ జిలానీలు!

తెలంగాణ రాష్ట్రంలో నవంబరు 30న జరిగే ఎన్నికలకు గాను ఎమ్మెల్యే టికెట్ల కోసం ఈ మధ్యకాలంలో రాజకీయ పార్టీల్లో, రాజకీయ నాయకులలో ప్రతి నియోజకవర్గంలో పార్టీల కండువాలు మారుతున్నాయి. కొన్ని సంవత్సరాల పాటు పనిచేసిన రాజకీయ పార్టీలను ఇంతకాలం పార్టీని నమ్ముకొని ఉన్న సీనియర్ కార్యకర్తలను కాదని కేవలం పార్టీ టికెట్లకోసం,అధికార హోదాలకోసం ఒక్కొక్కరు తమ తమ రాజకీయ అనుభవంలో ఎన్నో రాజకీయ పార్టీలను మార్చడంజరుగుతుంది.ఆయాకార్యకర్తలను, నాయకులను కూడా వదిలిపెట్టి, తమ సొంతరాజకీయ అవసరాల కోసం పార్టీల జెండాలనువారి పలుకుబడికోసం మారుస్తున్నారు. ఈ ఎన్నికల సీజన్‌లో ఎన్నికల సమయం నాటికి ఎవరు ఏ పార్టీలో ఉంటారో, ఎవరు ఉండరో, ఎవరు మిగులుతారో కూడా అర్థంకాని పరిస్థితి..

**-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా**

### ధరలను అదుపులో ఉంచాలి

దేశంలో ఆర్థికపరిస్థితి బాగుపడాలంటే రూపాయివిలువ సరైన స్థితిలో నిలబడాలి. అలా జరగాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరిగి, స్థిరమైన తక్కువ ధరలలో ఉంచాలి. ధర తక్కువైనప్పటికీ రూపాయి విలువ నిలకడగా ఉంటే, ప్రజల ఆర్థిక వ్యవస్థగాని, ప్రభుత్వ ఆర్థిక స్థితిగాని దెబ్బతినదు.

**-ఎన్.నాగరాజు, నల్గొండజిల్లా**

### ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయులు సర్వీసుపరమైన విద్యారంగసమస్యలు, ఆర్థికపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. పాతపెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కోరుతుంటే జిపిఎస్ అనే కొత్త విధానం తీసుకురావడం,యాప్‌లతో పనిభారం,పాఠశాల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం, సస్పెన్షన్లు వంటివి తీవ్రంగా బాధిస్తున్నాయి. పాఠశాలల విలీనంవల్ల ప్రాథమిక పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది.నాడు–నేడుపథకం కింద లక్షల రూపాయలు ఖర్చుపెట్టి మౌలికవసతులు కల్పించిన పాఠశాలలు సైతంవిలీన ప్రక్రియ కారణంగా మూసివేత స్థితికి వచ్చాయి. ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని,2003డిఎస్సీ వారికి పాత పింఛను జీవో రద్దుచేయాలని, అంతర్ రాష్ట్ర బదిలీలు చేయాలని, దీర్ఘకాలికంగా ఉన్న బకాయిలు చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**-వాలిసి సురేష్, నెల్లూరుజిల్లా**

### ఆరోగ్య వివరాలు వెల్లడించాలి

ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరాలంటే ఆ అభ్యర్థికి ముందుగా వైద్యపరీక్షలన్నీ చేసి ఎటువంటిఆరోగ్య సమస్యలు లేవని రుజువైతేఉద్యోగానికి అర్హుడిగాపరిగణిస్తారు.లేకపోతే తీసుకోరు. అలాంటప్పుడుపాలనకు బాధ్యతవహించే రాజకీయ నాయకులు తమ ఆరోగ్యవివరాలను కూడా ప్రజలకు తెలియచేయడం వారి బాధ్యత. ఎలక్షన్ కమిషన్ వారు ఈ విషయంలో ఎందుకు జోక్యం చేసుకోవడంలేదో తెలియడం లేదు. గతంలో జరిగిన ఎన్నికల్లో రాజకీయ నాయకులు తమ ఆర్థికపరమైన ఆస్తులను ప్రకటించినట్లే తమ ఆరోగ్యస్థితిగతుల్ని కూడా ప్రజలకు తెలియచేయాలని ఐఎంఏ వెల్లడించింది. ఒక నేత తనకున్న అనారోగ్య సమస్యలనుపూర్తిగా దాచిపెట్టి ఎన్నికల్లో గెలిచిన తర్వాత దురదృష్టవశాత్తు తాను మరణిస్తే మళ్లీ ఉప ఎన్నిక జరపాలి.

**-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్**

### కోట్లల్లో ఎన్నికల ఖర్చులు

తెలంగాణరాష్ట్రంలో జరగబోయే ఎన్నికలకోసం అభ్యర్థులఖర్చులు కోట్ల రూపాయలలో ఉండే అవకాశం ఉంది. ప్రతిరోజూ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పోలీసుల తనిఖీలలో కోట్ల రూపాయలు అక్రమంగా తరలిస్తున్న సందర్భాల్లో పట్టుబడుతున్నారు.అభ్యర్థులు ఎన్నికలప్రచారంకోసం, ఓటర్లకు పంచడం కోసం, మందు, విందు సిట్టింగ్, సెట్టింగ్ ఖర్చుల కోసం విపరీతమైన డబ్బులు ఖర్చు చేస్తున్నారు.

**- ఈ. వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా**

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిసిలకు శాశ్వత ప్రయోజనాలేవి?

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిసిలకు అధికసీట్లు ఇవ్వడం, ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇవ్వడం వంటి బిజెపి ఇచ్చే హామీలను ఎన్నికల ఎత్తుగడగానే బిసిలు భావించే పరిస్థితి అధికంగాఉంది.ఇటువంటి తాత్కాలిక ప్రయోజ నాలు ప్రస్తుతం బిసిలు ఆశించడం లేదు. దిగజారుతున్న బిసిల జీవన ప్రమాణాలు మెరుగుపరచివారు ఎన్నో రోజులుగా ఆశిస్తున్న చట్టసభల్లో రిజర్వేషన్లు వంటి కేంద్రపరిధి లోని బిసిల డిమాండ్లు నెరవేర్చినప్పుడే కాంగ్రెస్ పార్టీకైనా, బిజెపికైనా బిసిల మద్దతు పొందే అవకాశం ఉంటుందనేది నిర్వివాదాంశం.**

**కైలసాని శివప్రసాద్**

భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా జాతీయ పార్టీలైన భారతీయజనతాపార్టీ, కాంగ్రెస్ పార్టీలకు ఆ రాష్ట్రంలోని బిసి ఓటర్లు మొట్టమొదట గుర్తుకువస్తాయి. దేశ వ్యాప్తంగా బిసిలు యాభైఐదు శాతం ఉండడమే దానికి ప్రధాన కారణంగా భావించవచ్చు. తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగనుండడంతో కాంగ్రెస్, బిజెపిలు బిసిలపై అనేక రూపాలలో ఎనలేని ప్రేమను కురిపిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే బిసి కులాలకు చెందిన జనాభా లెక్కిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బిసిలకు హామీ ఇచ్చింది. అదేవిధంగా ఈ వారంలో కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ప్రకటించేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు అనేక వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. అదేవిధంగా భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు కేటాయించి బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటించాలని భావిస్తున్నట్లు బిజెపి వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి డెబ్బైఆరు సంవత్సరాలు గడిచింది. డెబ్బై సంవత్సరాలకుపైగా భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతాపార్టీలు పరిపాలించాయి.ప్రస్తుతం కూడా దేశాన్ని బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే పరిపాలిస్తూ ఉంది. అయినా నాటి నుంచి నేటి వరకు బిసిలకు జాతీయస్థాయిలో ఉన్న సమస్యలు, బిసిల కోరికలు తీర్చాలనే స్పృహ కాంగ్రెస్, బిజెపిలకు కలగకపోవడం ఆశ్చర్యకరం. కేంద్రంలో బిసిమంత్రిత్వశాఖ ఏర్పాటు, రాష్ట్రాలవారీగా దేశంలో ఉన్న బిసిజనాభా లెక్కించడం, స్థానిక సంస్థలలో బిసిలకు ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల శాతం జనాభా దామాషా ప్రకారం పెంచడం, చట్టసభల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడం, విద్య, ఉద్యోగాలలో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల శాతం పెంచడం,సాధారణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నటువంటి బిసి ఉద్యోగులకు, కేంద్ర సివిల్ సర్వీసులో ఉన్నటువంటి బిసి ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించడం, జ్యూడిషియల్ వ్యవస్థలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించడం వంటి కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశాలపై బిసిల నుంచి అనేక డిమాండ్లు అనేక దశాబ్దాల నుంచి వెలువడుతున్నాయి. తాము అధికారంలో ఉన్నప్పుడు బిసిలకు ఇటువంటి శాశ్విత ప్రయోజనాలు కల్పించడం విస్మరించి ఎన్నికలసమయంలో రాష్ట్రప్రభుత్వ పరిధిలోని అంశాలపై కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతాపార్టీల అధిష్టానాలు హామీలు గుప్పించడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏవిధంగా సానుకూలంగా స్వీకరిస్తారు?దేశంలో ఒబిసిలకు విద్య, ఉద్యోగాలలో ప్రస్తుతం ఉన్న ఇరవై ఏడు శాతం రిజర్వేషన్లను కూడా 1990లో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలోప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన విశ్వనాథ ప్రతాప్ సింగ్ మొట్టమొదట అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బిసిలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కూడా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీరామారావు అమలు చేశారు.ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ పరిపాలించింది. ఆసమయంలో అనేక అవకాశాలు వచ్చినా ఒక్కబిసి నేతకు కూడా ముఖ్యమంత్రి పదవిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కేటాయించలేదు. ఈ విషయాలన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరచి ఉంటారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది.కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకత్వం బిసి కుల జనగణన అవశ్యకత గురించి ఇటీవల పదేపదే స్మరిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని బిసిలలో స్థానం సంపాదించుకునేందుకు ప్రయత్నించడమే అందుకు ఉదాహరణంగా భావించవచ్చు. 2004 నుంచి 2014 వరకు పది సంవత్సరాలు




కేంద్రంలో అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ బిసి కుల జనగణన ఎందుకు విస్మరించిందో అంతుచిక్కని అంశం.అదేవిధంగా ప్రస్తుత కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో బిసి కుల జనగణన చేసి తెలంగాణలో బిసి కుల జనగణన గురించి ప్రస్తావించి ఉంటే కొద్దిగానైనా బిసిలలో కాంగ్రెస్‌పార్టీపై విశ్వసనీయత ఏర్పడిఉండేది. భారతదేశాన్ని ప్రస్తుతం పరిపాలిస్తున్న భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం బిసి జాతీయ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించింది. ఈ ఒక్క అంశం ప్రాతిపదికన తమదే బిసిల క్షేమం కోరేపార్టీ అని బిజెపి చెప్పుకుంటూ ఉంది. అదేసమయంలో బిసి కులజనగణన జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం వెనుకడుగు వేయడం ఆశ్చర్యకరం. అనేక దశాబ్దాలుగా మరుగున పడి ఉన్న చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లును కేంద్ర ప్రభుత్వం చొరవతీసుకుని ఇటీవల ఉభయ సభల్లో ఆమోదింప చేసుకుంది. ఆ మహిళా బిల్లులో ఒబిసిలకు కూడా స్థానం కల్పిస్తూ చట్టసవరణ చేయమని ఆ సమయంలో ఉభయసభల్లో ఉన్న రాజకీయ పార్టీలు అన్నీ ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. అయినా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కనీసం ఈ విషయంపై బిజెపి తన స్పందన కూడా తెలియచేయకపోవడం గమనార్హం. స్వతంత్ర భారతావని ఆవిర్భావం నాటినుంచి నేటివరకు కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోఉన్నా దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిల బతుకుల్లో నామమాత్రపు పురోగతి కూడా కనిపించడం లేదు అనేది నిర్వివాదాంశం. తమ బతుకులు బాగుపడాలంటే కేవలం రాజ్యాధికారంతోనే సాధ్యమవుతుందని దేశవ్యాప్తంగా ఉన్న బిసిలందరూ భావిస్తున్నారు. అందువలనే తమకు జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించమని అనేక దశాబ్దాలుగా బిసిలు ఏకమై ఘోషిస్తున్నా కేంద్ర ప్రభుత్వంలో కనీస స్పందన కనిపించడం లేదు.వాస్తవంగా కులవృత్తులే బిసిల జీవనాధారం. ప్రస్తుతం అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆసరా చేసుకుని రెడీమేడ్ బట్టల తయారీ, సెలూన్లు, డైరీల పేరుతో ఇప్పటివరకు బిసిలు జీవనాధారం కొరకు చేసుకుంటున్న అనేక కులవృత్తుల్లోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశించాయి. ఈ పరిణామంతో బిసిల జీవన ప్రమాణాలు మరింత దిగజారాయి. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేతపరిశ్రమ ముఖ్యభూమిక పోషించింది. ఆ సమయంలో మహాత్మాగాంధీ విదేశీ వస్తు బహిష్కరణకు పిలుపు ఇచ్చి స్వయంగా రాట్నం ద్వారా బట్టలు నేసుకున్నారు. దీనిని ఆసరా చేసుకుని ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అందులో భాగంగా గాంధీ మహాత్మునికి అత్యంత ప్రీతిపాత్రమైన చేనేత పరిశ్రమకు పెద్దపీట వేస్తానని ప్రధాని అనేక సందర్భాల్లో తెలియచేశారు.అందుకు పూర్తి వైవిధ్యంగా చేనేత కార్మికులకు ఇచ్చే జీతాలపై అయిదు శాతం జిఎస్టీ, నేత పరిశ్రమకు అవసరమైన ముడి సరుకుపై పన్నెండు శాతం జిఎస్టీ, రంగులపై పద్దెనిమిది శాతం జిఎస్టీ కేంద్రం విధించింది. అదేవిధంగా నేతపరిశ్రమకు అవసరమైన నూలు లాంటి ముడి సరుకుల ధరలు మోడీ ప్రభుత్వంలో రెట్టింపు అయ్యాయి. దీంతో చేనేత పరిశ్రమ కుదేలైపోయింది.ఈ పరిణామం బిజెపి మాటలకు చేతలకు పొంతన ఉండదని స్పష్టంగా తేటతెల్లం చేస్తుంది. ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే.ఈ పరిస్థితి ప్రస్తుతం వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతికులస్తుడు తమ జీవనాధార వృత్తులు చేసుకోవడంలోఎదుర్కొంటున్నారు అనేది నిర్వివాదాంశం.ఈ కారణంగానే ఇటువంటి హృదయవిదారక సంఘటనలు తమ జీవనాధారాలలో అనేక దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న బిసిలు చట్టసభల్లో రాజ్యాధికారంలో వాటా కోరుకుంటున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఈ పరిణామాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిసిలకు అధికసీట్లు ఇవ్వడం, ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇవ్వడం వంటి బిజెపి ఇచ్చే హామీలను ఎన్నికల ఎత్తుగడగానే బిసిలు భావించే పరిస్థితి అధికంగాఉంది.ఇటువంటి తాత్కాలిక ప్రయోజనాలు ప్రస్తుతం బిసిలు ఆశించడం లేదు. దిగ జారుతున్న బిసిల జీవన ప్రమాణాలు మెరుగుపరచివారు ఎన్నో రోజులుగా ఆశిస్తున్న చట్టసభల్లో రిజర్వేషన్లు వంటి కేంద్రపరిధి లోని బిసిల డిమాండ్లు నెరవేర్చినప్పుడే కాంగ్రెస్ పార్టీకైనా, బిజెపి కైనా బిసిల మద్దతు పొందే అవకాశం ఉంటుందనేది నిర్వివాదాంశం. ●

# ప్రచార హోరు.. ఉచితాల జోరు

**రావుశ్రీ**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు నిండినా నేటికీ దేశ ప్రజల్లో నూటికి మూడోవంతు జనాభాకు మూడు పూటలా తిండిలేదు. సగం మందికిపైగా మంచినీరు లేదు. ఇక విద్యా, వైద్యం అందని ద్రాక్ష వలే ఉన్నది. ఇటువంటి పరిస్థితుల్లో 1952 నుంచి దేశవ్యాప్తంగా పార్లమెంటు, వివిధ రాష్ట్రాల్లో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతూ ప్రజాబద్ధంగా అనేక పార్టీలు విజయం సాధించి, ప్రభుత్వాలు ఏర్పాటు చేసి, పాలన కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ అనేక మందికి కనీస అవసరతలు అందకపోవడానికి కారణం ఏమిటి? ఇది ఆలోచన కలిగించే అంశం. దేశంలో ఉన్న దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఓట్లు దండుకునే క్రమంలో దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు మించి ఒకరికి మించి మరొకరు తాయిలాలు ప్రకటిస్తూ ఓటర్లకు గాలం వేసి గద్దె ఎక్కుతున్నారు. ఓటర్లు కూడా ఈ ఆకర్షణలో పడుతూ, భవిష్యత్తు కోసం ఆలోచన చేయకుండా ఎవరైతే ఎక్కువ పథకాలు అమలు చేస్తానంటారో ఆ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇకనైనా ఇటువంటి వైఖరి ప్రమాదకరం అని గ్రహించాలి. సాధారణంగా ఎన్నికల సమయంలో పేదలకు బడుగుబలహీన వర్గాలకు కొన్ని సంక్షేమ పథకాలు, ఉచిత పథకాలు అమలుచేయడం సహజం. కానీ ఇటీవల కాలంలో కొన్ని పార్టీలు ప్రజలను సోమరులుగా తీర్చే విధంగా పథకాలు ప్రకటించడం ఆందోళన కలుగుతోంది. ఈ హామీలు అమలు చేసే క్రమంలో ముఖ్యంగా వివిధ రాష్ట్రాల ఖజానాలు ఖాళీ అయి, వివిధ బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వం చుట్టూ ప్రతీరోజూ అప్పుల కోసం తిరిగే పరిస్థితి నెలకొంది. ఉన్న ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టడం లేదా అమ్మడం ద్వారా నిధులు సమకూర్చే విధానం పరిపాటిగా మారిపోయింది. వాస్తవానికి నిజమైన అభివృద్ధి కుంటుపడింది. ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సరైన ప్రోత్సాహం లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం దేశంలో తాండవిస్తుంది. అధిక ధరలు సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాయి. ఇకనైనా ప్రజలు, పాలకులు మేల్కొనాలి. ముఖ్యంగా ఎన్నికల వేళ ప్రజల జీవితాల్లో నిజమైన సుస్థిర



అభివృద్ధి కొరకు విద్య,వైద్యం రంగాలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలు రాజకీయ పార్టీ తమ అజెండాలో చేర్చాలి. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే పథకాలు ప్రకటించాలి. అధిక ధరలకు గొళ్లెం వేసే నియంత్రణచట్టాలకు హామీ ఇవ్వాలి. దేశంలో ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మంది యువత గ్రాడ్యుయేషన్, బి.టెక్ వంటి చదువులు చదివి బయటకు వస్తుంటే వారి బతుకులకు భరోసా ఇచ్చే ఉద్యోగ ఉపాధి అవకాశాలు రూపొందించాలి. ముఖ్యంగా పారిశ్రామిక, సేవా రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెట్టి, మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఇక వ్యవసాయ రంగంలో రైతులకు, కౌలు రైతులకు లాభసాటిగా ఉండే పథకాలకు శ్రీకారం చుట్టాలి. అసంఘటిత కార్మికుల జీవితాలను మెరుగుపరిచే పథకాలు ప్రకటించాలి. ప్రజలు, ఓటర్లు ముఖ్యంగా యువత తమ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే పార్టీలకు అనగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పార్టీలకు చేరువ కావాలి. అంతేకానీ, తాత్కాలిక ఉపశమనం పొందే పథకాలను ప్రకటించే పార్టీలను దూరంగా ఉంచాలి. మద్యం, డబ్బులు, వివిధ రకాల బహుమతులకు ఆశపడకుండా ఓటర్లు తమ భవిష్యత్తును తామే స్వతంత్రంగా ఓటు ద్వారా నిర్మించుకోవాలి. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు మంచి రాజ్యాంగం ఇచ్చాను, దాన్ని సక్రమంగా అమలు పరుచుకోండి అని ఆయన చేసిన సూచన, మనం అందరం పాటించాలి. అప్పుడే అందరి అభివృద్ధి సాధ్యం. అంకెలు ర్యాంకులు, సంఖ్యలు చూసి భుజాలు చరుచుకోరాదు. నిజంగా అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందితే, ఇంకా ఉచితాలు, రాయితీలు ఎందుకు? ఆకలి సూచిలో ఎలా ఉన్నామో అంతర్జాతీయ సర్వేలు చెబుతున్నాయి కదా! అందుకే వాస్తవాలు అందరూ గ్రహించాలి. మబ్బుల్లో విహరించరాదు. ముఖ్యంగా రాజకీయ పార్టీలు నేడు దేశంలో ఉన్న నిరుద్యోగం, అధిక ధరలు, వ్యవసాయ సంక్షోభం, అసంఘటిత కార్మికుల సమస్యలు, ఉద్యోగుల సిపియస్ సమస్యలు, పర్యావరణ పరిరక్షణ, మహిళల ఇబ్బందులు, ఆకలి కేకలు, మంచినీరు, విద్యావైద్యం వంటి విషయాలపై సమస్యలు పరిష్కారం కోసం ఒక పటిష్టమైన అజెండాతో భవిష్యత్తుకు భరోసా ఇచ్చే ప్రణాళికలతో ప్రజల ముందుకు రావాలి. బడా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వరంగ సంస్థలను ధారాదత్తం చేసే పార్టీలకు చెల్లుచీటి ఇవ్వాలి. ప్రోత్సహాల పేరుతో బకాయిలు రద్దు, మాఫీ, రైట్ ఆఫ్ వంటి చర్యలు మానుకోవాలి. ప్రజలు, ఓటర్లు కూడా దీర్ఘకాలిక మంచి భవిష్యత్తు ఇచ్చే పార్టీలకు మద్దతు తెలపాలి. అంతేకానీ తాత్కాలిక తాయిలాలు వలలో చిక్కుకుని భవిష్యత్తును ఛిద్రం చేసుకోరాదు. ●

# ఇదే అదును..కొడవళ్లకు పదును

**గుర్రం రామ్మోహన్ రెడ్డి**

రాజకీయ కొలిమిలో సుత్తీ కొడవళ్లకు పదును పెట్టాలి. బలాన్ని బలగాన్ని సమీకరించి విప్లవ శంఖం పూరించాల్సిన చారిత్రక కర్తవ్యం వామపక్షాలపై ఉంది.భారతీయ ఆ మాట కొస్తే తెలుగు నేలపై వామపక్షాల పోరాటాలకు ప్రజాదరణకు కొదవలేదు. ఎన్నికల నగరా మోగిన క్రమంలో 'ఇదే అదునుగా' కొడవళ్లకు పదును పెట్టాల్సిన అవసరం, అవశ్యకత వామపక్షాలపైన ఉంది. ప్రజా, భూపోరాట కొలిమి నుంచి ఎగిసిపడిన సుత్తే కొడవళ్ల శత్రువును నిర్మూలించేందుకు ఆయుధం కావాలి. ఎన్నికల షెడ్యూలు వచ్చింది. ఇంకా ఏమాత్రం కాలయాపన చేయకుండా వామపక్షాలు జెండాలు పక్కన పెట్టి ఎన్నికల అజెండా రూపకల్పన చేసి కొడవళ్లను శత్రువర్గాన్ని నిర్మూలిచేందుకు ఆయుధం కావాలి. సిపిఐ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలంగాణ రాష్ట్ర సమితి వామపక్షాలు ఆ మాటకొస్తే సిపియం, సిపిఐ కలిసి పనిచేయలేదు.తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన టి.ఆర్.యస్ 2014 ఎన్నికల్లో ఒంటరిగా పోరాడి అధికారం చేపట్టింది. తరువాత ముందస్తుగా 2018లో రెండవసారిగా గెలిచింది. 2014లో 64 సీట్లు, 2018లో 84 సీట్లు సంపాదించి రెండోసారి అధికారంలోకి వచ్చింది. లోపాయికారిగా బిజెపి, బి.ఆర్.యస్ జత కట్టాయి. బిజెపిని నిలువరించడానికి సిపిఐ, సిపిఎం గత నవంబర్‌లో జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్‌గా ఉన్న పార్టీ బిఆర్ఎస్‌గా మారడంతో వామపక్షాలను గులాబి దళపతి తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. సిపిఐ, సిపిఐ(యం) వేర్వేరుగా, ఐక్యంగా సమాలోచనలు రాజకీయ అంశాలపై లోతుగా చర్చించిన అనంతరం మునుగోడు తోటలో ఎర్రమందరాలుగా నిలిచాయి. బిజెపి అభ్యర్థి బలమైన ఆర్థిక శక్తివంతుడు కావడంతో ఆయనను నిలువరించేందుకు గులాబి దళపతి సిపిఐ, సిపియం నేతలలో దఫదఫాలుగా చర్చలు జరిపిన నేపథ్యంలో గులాబికి అండగా నిలువాలని సిపిఐ, సిపియం రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. మునుగోడులో ఎర్ర మందారాల సహకారంతో గులాబి వికసించి 10వేల ఓట్లతో విజ యదుందుభి మోగించింది. మునుగోడు ఎన్నికల ముందు, ఎన్ని కల తరువాత బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం కలిసి అసెంబ్లీ ఎన్నికల గోదాలో తలపడుతాయని, రాజకీయ విశ్లేషకులు భావించారు. మునుగోడులో బాసటగా నిలచిన సిపిఐ, సిపియం ఆలోచనలను, అభిప్రాయాలను కనీసం పరిగణనలోకి తీసుకోకుండా, ఆయా పార్టీల నాయకుల మనోగతాన్ని తెలుసుకోకుండా ఏకపక్షంగా గులాబి దళపతి ఆగస్టు 21, 2023న బిఆర్‌యస్ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. బిఆర్‌యస్‌కు బాసటగా నిలుస్తే తమను నిలువునా మోసం చేశారని వామపక్షనేతలు మండిపడుతున్నారు. మిత్రద్రోహానికి గులాబి దళపతి పాటుపడ్డారని, సిపిఐ, సిపియం నేతలు ఆగ్రహంతో తమ అభిప్రాయాన్ని బాహాటంగా వ్యక్తం చేశారు. మిత్రద్రోహం చేసిన గులాబికి గుణపాఠం చేస్తామని, వచ్చేఅసెంబ్లీ ఎన్నికల్లో ఓడిస్తామని పలు సందర్భంలో వామపక్ష నేతలు ప్రతిన బూనిన విషయం తెలిసిందే. మునుగోడులో గట్టె క్కిన తరువాత మరో వాదనను తెరపైకి తెచ్చారు. సిపిఐ, సిపి యం ఇండియా కూటమిలో ఉన్నందున బిఆర్‌యస్, సిపిఐ, సిపిఎంతో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో కలిసి ఎన్నికల ప్రయా ణం చేయలేం. మీతో జతకట్టలేమని గులాబి దళపతి పక్షాన ఆ పార్టీ ప్రతినిధులు సిపిఐ, సిపియం నేతల వద్దకు పంపి ఆ విష యాన్ని చెప్పించారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు. శాశ్వత మిత్రులు ఉండరని, రాజకీయ నేత కామరాజ్ నాడర్ ఎప్పుడో చెప్పినప్పటికీ వామపక్షాలు నమ్మి మోసపోయారు. బిఆర్‌యస్, బిజెపి పరస్పర అంగీకారం ఉన్నదన్న విషయం బహి రంగ వాస్తవమే. ఎన్నికల షెడ్యూల్డు వెలువడిన క్రమంలో సిపిఐ, సిపియంతోపాటుగా, సిపిఐ, ఎమ్మెల్యే, సిపిఐ యం.ఎల్. సిపిఐ లిబరేషన్ ఇతర రాజకీయ పార్టీలు కలిసి ఎన్నికల సమరంలో తలపడాలని మెజార్టీ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. జాతీయ స్థాయిలో వివిధ అంశాలపైన వామపక్ష పార్టీలు సంఘటితంగా, సమైక్య రాగం వినిపిస్తున్న సంగతి తెలిసింది. తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ, సిపియం వేర్వేరుగా చాలా సందర్భాల్లో ఐక్య అజెండాతో పోరా టాలు సాగిస్తుండటం మంచి పరిణామమే. 9 వామపక్ష పార్టీలు కలిసి పోటీ చేస్తే సంఘటిత శక్తిని నిరూపించి శత్రువు వర్గాల్లో వణుకు పుట్టే అవకాశం ఉంది. చాలా కాలంగా ఐక్య ఉద్యమాలతో అరుణ పతకాన్ని ప్రజల హృదయాల్లో నిలిచిన సిపిఐ, సిపియం పార్టీలపైన చారిత్రక కర్తవ్యం ఉంది. బి.ఆర్.యస్, బిజెపి పార్టీలను నిలువరించేందుకు సుత్తి కొడవళ్లకు సానబెట్టి ఎన్నికల రణరంగంలోకి దిగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. బలమైనపోరాట క్షేత్రాలైన ఖమ్మం, కొత్తగూడెం, పినపాక, వైర, మధిర, మునుగోడు దేవరకొండ, హుస్నాబాద్, పరకాల,మహబూబ్‌బాద్, భువనగిరి, నల్లగొండ, తుంగతుర్తి, హుజూర్‌నగర్, కోదాడ, చేవళ్ల, బెల్లంపల్లి, అసీఫాబాద్, సంగారెడ్డి ఇలా దాదాపు 50 నుంచి 80 శాసనసభ నియోజకవర్గాల్లో సిపిఐ,సిపియం, పార్టీలకు పట్టు ఉంది.సిపిఐ, సిపియంతోపాటు ఇతర వామపక్ష ప్రగతిశీల పార్టీలు కలిసి పనిచేస్తే గులాబి దూకుడుకు కళ్లెం వేయవచ్చు. సిపిఐ, సిపియం గులాబిని నిలువరించేందుకు ఐక్యంగా పనిచేస్తుంటే బహు జన లెఫ్ట్‌ఫ్రంట్ మరోవంక తమ అభ్యర్థులను ప్రకటిం చడంలో వామపక్షాల ఐక్యతకు, దెబ్బతింటున్న భావన సహజంగా కలుగుతుంది. సిపిఐ, సిపియంతో బి.ఎల్.ఎఫ్ జతకడితే మరింత శక్తివంతంగా శత్రువులను ఓడించేందుకు వీలవుతుంది. బలం బలగం ఉన్న సిపిఐ, సిపియం పార్టీలు ప్రధాన అసెంబ్లీ నియోజకవర్గాలపై దృష్టి సారించి ఎన్నికల రణరంగంలో తలపడాలని తెలంగాణలోని మెజార్టీ ప్రజలు వామపక్ష ప్రగతిశీల, ప్రజాతంత్ర, అభ్యుదయ శక్తులు ఆకాంక్షిస్తున్నాయి. ●

# జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలి



## రాష్ట్ర మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఆయన ప్రభుత్వంపై జమ్మూకాశ్మీర్ మాజీ గవర్నర్, బిజెపి మాజీ నేత సత్యపాల్ మాలిక్ మళ్లీ ధ్వజమెత్తారు. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని, అక్కడి అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రెండింటినీ నెరవేరుస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ముఖాముఃలో సత్యపాల్ మాలిక్ అనేక అంశాలను ప్రస్తావించారు. ఈ వీడియోను రాహుల్ గాంధీ తన సామాజిక మాధ్యమం ఛానెల్‌లో పోస్టు చేశారు. అధికరణం 370 రద్దు కన్నా జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను తొలగించడమే స్థానికుల మనసులను అధికంగా గాయపరిచిందని సత్యపాల్ మాలిక్ తెలిపారు. ఆ అభిప్రాయంతో ఏకీభవించిన రాహుల్ గాంధీ.. భారత్ జోడో యాత్రలో ఈ విషయాన్ని గుర్తించానని అన్నారు. జమ్మూకశ్మీర్ సమస్యను సైనిక బలంతో పరి ష్కరిం చలేదని, ప్రజల విశ్వాసాన్ని పొందితే ఏదైనా సాధించగలరని మాలిక్ అన్నారు. 2019లో పుల్వామాలో సిఆర్ పిఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రదాడిని మోడీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజ నాలకు వినియోగించుకుందని ఆరోపిం చారు. ప్రధాని మోడీ అధికార వ్యామో హంతో ఉన్నారని, ప్రతి చిన్న విషయాన్ని ప్రచారం కోసం వినియోగించు కుంటున్నారని ఆక్షేపించారు.



# గెహ్లాట్ కుమారుడికి ఇడి సమన్లు

**జైపూర్, అక్టోబరు 26:** మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాజస్థాన్‌లో ఈడీ సోదాలు కలకలం రేపుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ సింగ్ డోటాస్రా, మహువా నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ కుమారుడు వైభవ్‌కు ఈడీ సమన్లు జారీచేసింది. ఫెమా నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించిన కేసులో వైభవ్‌కు ఈ సమన్లు అందినట్లు తెలిసింది. ఈ కేసులో వైభవ్‌ను ప్రశ్నించేందుకు అక్టోబరు 27న దర్యాప్తు సంస్థ ఎదుట హాజరుకావాలని ఈడీ పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు. ఇక పరీక్షా పత్రం లీక్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా కాంగ్రెస్ నేతల ఇళ్లల్లో గురువారం సోదాలు చేపట్టింది. సీకర్, జైపూర్‌లో గోవింద్ సింగ్‌కు చెందిన ఇళ్లు, కార్యాలయాలు, మహువా కాంగ్రెస్ అభ్యర్థి ఓం ప్రకాశ్ హుడ్లా నివాసంతో సహా పలు ప్రాంతాల్ల గురువారం తెల్లవారుజాము నుంచి ఈడీ తనిఖీలు కొనసాగుతున్నాయి. మొత్తం ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు చేపట్టినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. అయితే ఎన్నిలకు కొద్ది రోజుల ముందు ఈడీ ఇలా సోదాలు చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ కేంద్రంపై ధ్వజమెత్తారు. 'అక్టోబరు 25న, రాజస్థాన్ మహిళల కోసం కాంగ్రెస్ హామీలు ప్రకటించింది. ఆ మరుసటి రోజు అక్టోబరు 26న రాజస్థాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ సింగ్‌పై ఈడీ దాడులకు దిగింది. నా కుమారుడు వైభవ్‌కు సమన్లు జారీచేసింది. రాష్ట్రంలో మహిళలు, రైతులు, పేదలు కాంగ్రెస్ ఇచ్చిన హామీల ప్రయోజనాలను పొందాలని బిజెపి కోరుకోవడం లేదు. అందుకే ఇలా ఈడీతో 'ఎర్ర గులాబీలు' పంపిస్తోందని నేను చాలా సార్లు చెప్పాను. నా మాటలు ఇప్పుడు మీకు అర్థమయ్యే ఉంటాయి' అని గహ్లోత్ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. 200 శాసనసభ స్థానాలున్న రాజస్థాన్‌లో నవంబరు 25న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబరు 3న ఫలితాలను ప్రకటించనున్నారు.

# అమెరికాలో కాల్పుల కలకలం - 22 మంది మృతి

**వాషింగ్టన్, అక్టోబరు 26:** కాల్పుల మోతతో అగ్రరాజ్యం అమెరికా ఉలిక్కిపడింది. మైనేలోని లెవిస్టన్ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో 22 మంది మృతి చెందగా, మరో 60 మంది వరకు గాయపడ్డారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. లెవిస్టన్‌లోని ఓ బార్ అండ్ రెస్టారెంట్, బౌలింగ్ అలే వద్ద ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. రద్దీగా ఉన్న ఈ ప్రాంతాల్లో దుండగుడు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. కాల్పుల నుంచి ప్రాణాలు కాపాడు కొనేందుకు పరుగులు తీశారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. కాల్పులు జరిపినట్లు భావిస్తున్న అనుమానితుడి ఫోటోను పోలీసులు సోషల్ మీడియాలో విడుదల చేశారు. అందులో అతడు సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌తో కనిపించాడు. గతంలో యుఎస్ ఆర్మీలో పనిచేసిన ఓ రిజర్వ్ సభ్యుడిగా అతడిని అనుమానిస్తున్నారు. నిందితుడిని రాబర్ట్ కార్డ్‌గా గుర్తించారు. ఇతడు మైనేలోని యుఎస్ ఆర్మీ రిజర్వ్ ట్రైనింగ్ సెంటర్‌లో ఫైర్‌ఆర్మ్స్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేసి రిటైర్ అయినట్లు పోలీసులు తెలిపారు. 40యేళ్ల మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో మైనే ప్రాంతంలోని ఓ మానసిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కాల్పులు జరిగిన ప్రాంతంలో అతడి కోసం గాలింపు కొనసాగుతోంది. నిందితుడి ఆచూకీ తెలిస్తే సమాచారమివ్వాలని పోలీసులు ప్రజలను కోరారు. నిందితుడి వద్ద ఆయుధం ఉందని, అతడు అత్యంత ప్రమాదకర వ్యక్తి అని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. మరోవైపు కాల్పులు జరిగిన ప్రాంతానికి 8 మైళ్ల దూరంలోని లిస్బన్ ప్రాంతంలో ఓ అనుమానాస్పద కారును పోలీసులు గుర్తించారు. అది నిందితుడిదే అయి ఉంటుందని భావిస్తున్నారు. కాల్పుల ఘటనపై అధ్యక్షుడు జో బైడెన్‌కు సమాచారం అందినట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. మైనే గవర్నర్ జానెట్ మిల్స్, అక్కడి సెనెటర్లతో బైడెన్ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపింది. ఈ విపత్కర పరిస్థితుల్లో మైనేకు అండగా ఉంటామని అధ్యక్షుడు హామీ ఇచ్చినట్లు పేర్కొంది.

# బిజెపి డర్టీ గేమ్ ఆడుతోంది

## పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

**కోల్‌కతా, అక్టోబర్ 26:** ఎన్నికలకు ముందు దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీల నేతలపై ఇడి దాడులు నిర్వ హించి బిజెపి డర్టీ గేమ్ ఆడు తోందని మండిపడ్డారు. కేవలం విపక్ష పార్టీల నేతలపైనే దాడులు జరుగు తున్నాయని, బిజెపి నాయకుల ఇళ్లపై మాత్రం దాడులు జరగడంలేదని, అసలు బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈ కేంద్ర దర్యాప్తు సంస్థలు అడుగు పెట్టడం లేదన్నారు. ఒక్క బిజెపి నాయకుడి ఇంటిపైనా అయినా ఐటి దాడులు జరిగాయా? అని ఆమె ప్రశ్నించారు. తనకు అడ్డుగా ఉన్నరన్న నెపంతో ప్రతి పక్ష పార్టీల్ని దెబ్బతీసేందుకుబిజెపి ఈ దాడులు చేయిస్తోందంటూ ఆమె ధ్వజ మెత్తారు. పాఠ్యపుస్తకాల్లో ఇండియా పేరును భారత్‌గా మార్చాలని ఎన్‌సిఇఆర్‌టి కమిటీ సిఫార్సుపై కూడా మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. హఠాత్తుగా ఈ అంశాన్ని ఎందుకు తెరమీదకు తీసుకొచ్చారని నిలదీ శారు. నోట్ల రద్దు, జిఎస్టీ గురించి ప్రస్తావిస్తూ చరిత్రను మార్చాలనుకునే మహ్మద్ బిన్ తుగ్లక్‌లా బిజెపి మారిందన్నారు. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ కావాలని బిజెపి చెబుతోందని అయితే వాస్తవానికి దానర్థం సబ్కా సాథ్‌సబ్‌కా వినాశనం అని అభివర్ణించారు. విశ్వభారతి ఠాగూర్‌దేనని, అయితే ఆ యూనివర్సిటీకి యునెస్కో వారసత్వ హోదా లభించినప్పుడు ఫలకాల్లో ఆయన పేరు లేదని గుర్తుచేశారు. ఆయన్ను అవమానపరచడమేనన్నారు.

# కొత్తసవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి

## వైమానిక దళాలకు, కమాండర్లకు రాజ్‌నాథ్ సింగ్ పిలుపు

**న్యూఢిల్లీ,అక్టోబరు 26 :**కొత్త సవాళ్లను ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని



వైమానిక దళ కమాండర్లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు నిచ్చారు. రెండు రోజులపాటు జరిగే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్)కమాండర్ల కాన్ఫరెన్స్‌ను గురువారం ఆయన ప్రారంభించారు.కొత్త సవాళ్లను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని వైమానిక దళ కమాండర్లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు నిచ్చారు. రెండు రోజులపాటు జరిగే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) కమాండర్ల కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ వేగంగా మారుతున్న ప్రపంచ భౌగోళిక, రాజకీయ పరిస్థితులను పరిశీలించాలని తెలిపారు. భారత్ రక్షణపరంగా వాటిని అంచనా వేయాలని, ఆ మేరకు కార్యాచరణ సంసిద్ధతను పెంపొందించుకోవాలని అన్నారు. భారత వైమానిక రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు డ్రోన్ విభాగంపై దృష్టి సారించాలని ఎయిర్ ఫోర్స్ ఉన్నతాధికారులకు సూచిం చారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, హమాస్- ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ నేపథ్యంలో వివిధ వైమానిక వేదికల వినియోగాన్ని భారత్ ఎయిర్ పోర్స్ కమాండర్లు విస్తృతంగా విశ్లేషిస్తున్నారని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అలాగే ప్రపంచ వ్యాప్తతంగా నెలకొన్న అనిశ్చితి, గ్లోబల్ సెక్యూరిటీ దృష్ట్యా కొత్త సవాళ్ళు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. వాటిని ఎదుర్కొవడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలని భారత వైమానిక దళ కమాండర్లకు సూచించారు. త్రివిధ దళాలు ఉమ్మడిగా ప్రణాళికలు, కార్య కలాపాలు అమలు చేయాలన్నారు. మరోవైపు ఛీఫ్ ఆఫ్ డిఫెన్స్‌స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఎయిర్ స్టాఫ్ చీఫ్‌ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి, ఇతర కమాండర్లతో కలసి చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో భద్రతా పరిస్థితిని రాజ్‌నాథ్ సింగ్ సమీక్షించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌ఫోర్స్ డే పరేడ్ వైమానిక ప్రదర్శనను విజయవంతగా నిర్వ హించినందుకు ఐఏఎఫ్‌ను అభినందించారు. అలాగే హిమాచల్ ప్రదేశ్ సిక్కిం, ఇతర వరద ప్రభావిత ప్రాంతాల్లో మానవతా సహాయం, విపత్తు సహాయ మిషన్లలో ఐఏఎఫ్ పాత్రను ప్రశంచారు.

# హమాస్‌ను ఉగ్రసంస్థగా భారత్ గుర్తించాలి: ఇజ్రాయెల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** హమాస్‌తో పోరువేళ, తమ కార్యకలాపాలకు భారత్ అందిస్తోన్న మద్దతుపై ఇజ్రాయెల్ హర్షం వ్యక్తం చేసింది. అదే సమయంలో భారత్ కూడా హమాస్‌పై కఠిన వైఖరి అనుసరించాలని కోరుకుంటోంది. ఇతర దేశాల మాదిరిగానే భారత్ కూడా హమాస్‌ను ఉగ్ర సంస్థగా గుర్తించాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యా నించింది. ఈ మేరకు మనదేశంలోని ఇజ్రాయెల్ రాయ బారి నవోర్ గిలాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ముఖ్యమైన దేశాలు మనతోనే ఉన్నాయి. అవి ప్రజాస్వామ్యాలు. ఇక భారతదేశం హమాస్‌ను ఉగ్రసంస్థగా గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని నేను భావిస్తున్నాను' అని మీడియాతో మాట్లా డుతూ గిలన్ వ్యాఖ్యా నించారు. ఇప్పటికే అమెరికా, కెనడా, ఐరో పా సమాఖ్య వంటివి హమాస్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించాయని చెప్పా రు. దీనికి సంబం ధించి తాము ఇప్పటికే సం బంధిత అధికా రులతో మాట్లాడామ న్నారు. 'హమాస్ దాడి తర్వాత దాని గురించి ఇక్కడి అధికారులతో మేం మాట్లాడడం ఇదే తొలిసారి కాదు. ఇప్పటికే సంప్రదింపులు జరుగు తున్నాయి. ఆ చర్చ స్నేహ పూర్వకంగా ఉంది. నా అంచనా ప్రకారం మన రెండు దేశాలు ఉగ్ర ముప్పును అర్థం చేసుకున్నాయి. అయినా, ఇది ఒకరు ఒత్తిడి తెచ్చే అంశం కాదు. ఉగ్రవాద వ్యతిరేకన కార్యకలాపాలు, ఇతర వ్యూహాత్మక విషయాల్లో మేం ఒకే రకమైన అభిప్రాయాలతో ఉన్నాం' అని అన్నారు. అక్టోబరు 7న తమ దేశంలోకి చొరబడి మారణహోమం సృష్టించిన హమాస్‌ను తుడిచిపెట్టేందుకు ఇజ్రాయెల్ సైన్యం భీకర పోరు కొనసాగిస్తోంది. ఈ సమయంలో కొద్దిరోజుల క్రితం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రధాని మోడీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఆ సందర్భంగా ఇజ్రాయెల్‌కు అన్నివిధాల అండగా ఉంటామని మోడీ హామీ ఇచ్చారు. ఉగ్రదాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో ఇజ్రాయెల్-పాలస్తీనా విషయంలో తమ వైఖరి చాలా కాలంగా స్థిరంగా ఉందని భారత్ ఇటీవల స్పష్టం చేసింది. పాలస్తీనా స్వతంత్ర దేశంగా గుర్తింపు పొందడాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపింది. ఇజ్రాయెల్, గాజా లో మానవతా పరిస్థితులపై స్పందిస్తూ, ఇరు వర్గాలు అంతర్జాతీయ మానవతా చట్టాలను పాటించాలని కోరింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఉపేక్షించొద్దన్నారు.



### ఇజ్రాయెల్‌పై దాడికి ముందు.. 500 మంది హమాస్ ఉగ్రవాదులకు ఇరాన్ శిక్ష!

ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి వెనుక ఇరాన్ పాత్ర ఉందని బలపర్చేలా తాజాగా ఓ కథనం బయటికొచ్చింది. ఆ దాడికి ముందు కొంతమంది హమాస్ ఉగ్రవాదులకు ఇరాన్ ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చినట్లు తెలిసింది. తమ దేశంపై హమాస్ మిలిటెంట్ల భీకర దాడి వెనుక ఇరాన్ హస్తం ఉందని ఇజ్రాయెల్ గట్టిగా ఆరోపిస్తున్న విషయం విదితమే. ఈ ఆరోపణలకు సంబంధించి తాజాగా మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నెల 7వ తేదీ నాటి దాడికి కొద్ది రోజుల ముందే.. వందలాది హమాస్, పిఐజె ఉగ్రవాదులకు ఇరాన్ స్వయంగా శిక్షణ ఇచ్చినట్లు తాజాగా ఓ వార్తా కథనం వెలువడటం చర్చనీయాంశంగా మారింది. ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీయ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి).. సెప్టెంబరులో దాదాపు 500 మంది హమాస్, పాలస్తీనియన్ ఇస్లామిక్ మిలిటెంట్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు 'ది వాల్‌స్ట్రీట్ జర్నర్) కథనం వెల్లడించింది. నిఘా సంస్థలకు చెందిన విశ్వసనీయర వర్గాలను ఉటంకిస్తూ ఈ కథనం ప్రచురించింది. ఇరానియన్ బ్రిగేడియర్ జనరల్ ఇస్మాయిల్ ఖానీ కూడా ఈ శిక్షణ కార్యకలాపాలను పర్యవేక్షించినట్లు సదరు కథనం పేర్కొంది. అంతేగాక, (అక్టోబరు 7 నాటి) దాడికి ఐదు రోజుల ముందు లెబనాన్ రాజధాని బీరట్‌లో జరిగిన ఓ సమావేశంలో ఇజ్రాయెల్‌పై హమాస్ 'ఆపరేషన్'కు ఇరాన్ భద్రతా అధికారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు ది వాల్‌స్ట్రీట్ జర్నల్ మరో కథనంలో వెల్లడించింది. బీరట్‌లో జరిగిన పలు సమావేశాల్లో హమాస్, హెజ్‌బొల్లా ప్రతినిధులు, ఇరాన్ భద్రతా అధికారులు ఈ దాడి గురించి చర్చించినట్లు పేర్కొంది. ఆగస్టు నుంచి జరిగిన ఈ సమావేశాల్లో కనీసం రెండింటికి ఇరాన్ విదేశాంగ మంత్రి కూడా హాజరమైనట్లు సదరు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. తమ దేశంపై హమాస్ దాడిలో ఇరాన్ కీలక పాత్ర పోషించిందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. ఈ కథనం వెలువడడానికి కొద్ది గంటల ముందు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మాట్లాడుతూ.. 'ఈ యుద్ధానికి ముందు శిక్షణ, ఆయుధాల సరఫరా, ఆర్థికంగా, సాంకేతికంగా హమాస్‌కు ఇరాన్ సహకారం అందించింది. ఇప్పటికీ హమాస్‌కు ఇరాన్ సాయం కొనసాగుతూనే ఉంది' అని ఆరోపించారు. అటు, అమెరికా దీనిపై గతంలో స్పందిస్తూ.. హమాస్‌కు ఇరాన్ మద్దతు ఉందనడంలో ఎలాంటి రహస్యం లేదని పేర్కొంది. అయితే, హమాస్ తాజా దాడిలో ఇరాన్ అధికారులకు నేరుగా సంబంధం ఉందని చెప్పేందుకు స్పష్టమైన ఆధారాలు మాత్రం లేవని వెల్లడించింది. మరోవైపు, ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని ఇరాన్ స్వాగతించింది. అయితే, ఉగ్ర సంస్థకు ఇరాన్ నిధులు సమకూ ర్చుతోందన్న ఇజ్రాయెల్ వాదనలను మాత్రం ఆ దేశం కొట్టిపారేసింది. ఇక, దాడి సమయంలో హమాస్ ప్రయోగించిన రాకెట్లు, వినియోగించిన ఇతర ఆయుధాల్లో చాలావరకు ఇరాన్ నుంచి వచ్చినవే అనే అనుమానాలు కూడా ఉన్నాయి.

### సురక్షిత ప్రాంతంలో జర్నలిస్టు కుటుంబం దుర్మరణం!

హమాస్ జరిపిన ఉగ్రదాడికి ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న వైమానిక దాడులతో సామాన్య పౌరుల బతుకులు దారుణంగా తయారయ్యాయి. ఓ పాత్రికేయుడు తన కుటుంబాన్ని కోల్పోయారు. కతర్‌కు చెందిన అంతర్జాతీయ మీడియా సంస్థ 'అల్‌జజీరా' గాజా బ్యూరో చీఫ్ వాయెల్ దాహ్‌దౌ భార్య, కుమారుడు, కుమార్తె, మనవడు వైమానిక దాడుల్లో మృతి చెందినట్లు ఆ ఛానెల్ వెల్లడించింది. ఈ మృతికి సంబంధించిన దృశ్యాలు 'అల్‌జజీరా' ప్రసారం చేసింది. అల్ జజీరా సంస్థలో దాహ్‌దౌ ప్రముఖ పాత్రికేయుడు. ఆయన గాజాలో సాయుధ ఘర్షణను కవర్ చేస్తున్నారు. తనకు జరిగిన నష్టంపై మీడియాతో మాట్లాడుతూ, 'పెద్ద సంఖ్యలో ప్రజల ఇళ్లపై బాం బుల వర్షం కురుస్తోంది. మహిళలు, పిల్లలపై జరుగుతోన్న ఈ విషాదం, ఏ విపత్తు కంటే తక్కువ కాదు' అని వాపోయారు. అల్-అక్సా ఆసుపత్రిలో మృతి చెందిన తనవారి కోసం ఆయన కుమిలిపోతున్న దృశ్యాలను అల్‌జజీరా ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేసింది. ఆయన కుటుంబానికి చెందిన మరికొందరు ఈ దాడి నుంచి బయటపడ్డారని పేర్కొంది. అయితే ఇజ్రాయెల్ సైన్యం ఈ మరణాలను ధ్రువీకరించలేదు. గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న దాడులతో లక్షలాది మంది ఇళ్లను వదిలి దక్షిణ ప్రాంతంలోని శిబిరాలకు వెళ్లి తలదాచుకుంటున్నారు. మధ్య, దక్షిణ గాజాలోనూ దాడులు చేస్తుండడంతో మరణాల సంఖ్య తీవ్రంగా ఉంటోంది. కానీ తాము హమాస్ కమాండర్లే లక్ష్యంగా దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ అంటోంది. ఈ యుద్ధం కారణంగా మధనయ గాజాలోని ఐక్యరాజ్యసమితి గుర్తించిన నుసీరత్ శరణార్థి శిబిరంలో ఈ పాత్రికేయుడి కుటుంబం తలదాచుకున్నట్లు తెలుస్తోంది. దీనిని ఇజ్రాయెల్ దళాలు సురక్షిత ప్రాంతంగా పిలుస్తాయి. కానీ అక్కడే ఈ మరణాలు సంభవించడం విశేషం. ప్రస్తుతం గాజాలో విధులు నిర్వహిస్తున్న పాత్రికేయులు ప్రాణభయంతోనే పనిచేస్తున్నారని, గాజా సిటీ నుంచి దక్షిణ ప్రాంతం వైపు వెళ్తున్నారని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలో వేసుకున్న టెంట్లు పగటిపూట న్యూస్‌రూమ్‌లుగా, రాత్రి పూట డార్మెటరీలుగా మారుతున్నాయని తెలిపాయి. వలసవెళ్లిన 30వేల మంది నాస్సర్ ఆసుపత్రిలో ఆశ్రయం పొందు తున్నారు. దాంతో కనీస సదుపాయాలు అందడం గగనమైపోతోంది. ఆసుపత్రిలోని జనరేటర్లతో పాత్రికేయులు తమ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు ఛార్జింగ్ చేసు కుంటున్నారు. ఇక మహిళా పాత్రికేయులు ఆసుపత్రి బయట పార్క్‌చేసిన కార్లలో రాత్రుళ్ల నిద్రిస్తున్నారు. కనీస సదుపాయాలు లేకపోవడంతో తక్కువ నీరు తాగుతున్నట్లు ఓ మీడియా సంస్థలో పనిచేస్తోన్న విస్సమ్ యాసిన్ వెల్లడించారు. అక్టోబరు 7వ తేదీన గాజాలో ఉన్న తన ఇంటిని వదిలివచ్చానని, ఇప్పటి వరకు తిరిగివెళ్లలేదని చెప్పారు. ఇజ్రాయెల్ దాడుల్ని కవర్ చేశానని, అయితే ఇంతటి క్లిష్టపరిస్థితుల్ని మాత్రం చూడలేదని చెప్పారు.

# భద్రత కలిగిన నగరాల్లో చెన్నైకి మొదటి స్థానం

**చెన్నై, అక్టోబర్ 26:** దేశంలో భద్రత కలిగిన మహానగరాల జాబితాలో చెన్నై మొదటి స్థానంలో నిలిచింది. గూగుల్ సంస్థ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, బోస్నియా, హెర్జెగొవీనా, బంజాలూకా విశ్వవిద్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లేటన్ ఆడమోవిక్.. సెర్బియాకు చెందిన నంబియో అనే ప్రైవేటు సంస్థను నిర్వహిస్తున్నారు. ఈ సంస్థ ద్వారా ఆయన ప్రపంచంలోని ముఖ్యనగరాల భద్రతపై సర్వే నిర్వహించారు. పలు సంస్థలు నిర్వహించిన సర్వేల ఆధారంగా, విధులకు వెళ్లే మహిళల భద్రత తదితర అంశాలపై సర్వే చేపట్టారు. ఆ సర్వే వివరాలు ఇటీవల విడుదల కాగా, భద్రత కలిగిన మహానగరాల జాబితాలో చెన్నై జాతీయస్థాయిలో మొదటి



స్థానంలోను, అంతర్జాతీయ స్థాయిలో 127వ స్థానంలో నిలిచింది. ఇక ఈ యేడాది ప్రారంభంలో అవతార్ అనే సంస్థ జీవన పరిస్థితులు, భద్రత, మహిళలకు ప్రాధాన్యం కల్పించే అంశాలు తదితరాలపై సర్వే నిర్వహించగా, అందులో 10 లక్షల మందికి పైగా ప్రజలు ఉన్న నగరాల జాబితాలో 78.4 పాయింట్లతో చెన్నై మహిళలకు అత్యంత భద్రత కల్పించే నగరంగా ఉన్నట్లు ప్రకటించారు. తాజాగా దేశంలోనే భద్రత కలిగిన నగరంగా చెన్నై ఎంపిక కావడంపై నగర పోలీసు శాఖ హర్షం ప్రకటించింది. భవిష్యత్తులోనూ ప్రజలకు తగిన భద్రత కల్పించేలా కృషి చేస్తామని నగర పోలీస్ కమిషనర్ సందీప్‌రాయ్ రాథోడ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# చైనా శాస్త్రవేత్తల కంటికి ఎనిమిది వైరస్‌లు

చైనా, అక్టోబరు 26: ప్రపంచాన్ని 2019లో తాకిన కరోనా వైరస్ భయం అందరినీ నేటికీ వెంటాడుతూనే ఉంది. ఆ తర్వాత కరోనా వైరస్ ఆల్ఫా, బీటా, ఒమిక్రాన్ ఇలా పలు రూపాలను మార్చుకుని జనంపై దాడిచేస్తూనే వస్తోంది. కరోనా వైరస్ తొలిసారిగా చైనా నగరమైన ఊహాన్‌లో బయట పడింది. అనంతరం నెమ్మదిగా ప్రపంచం అంతటా విస్తరించింది. కొవిడ్-19కి వ్యాక్సిన్ కనుగొన్న తర్వాత కూడా కరోనా ప్రభావం కనిపిస్తూనే ఉంది. ఇదిలా ఉండగా చైనా దక్షిణ తీరంలోని ఉష్ణమండల ద్వీపమైన హైనాన్‌లో గతంలో ఎన్నడూ చూడని ఎనిమిది రకాల వైరస్‌లను చైనా శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఎలుకల్లో ఈ వైరస్‌లను గుర్తించారు. ఎప్పుడైనా ఈ వైరస్‌లు ఎలుకల నుంచి మనుషులకు వ్యాపించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరి స్తున్నారు. దీంతో ఈ వైరస్‌లు మరో మహమ్మారి ముప్పుపై ఆందోళనను సూచిస్తున్నాయి. కాగా భవిష్యత్ మహ మ్మారులను ఎదుర్కొనేందుకు ప్రపంచ ప్రజలను సిద్ధం చేసే దిశగా పరిశో ధకులు ఈ ఆవిష్కరణలు సాగి స్తు న్నారు. శాస్త్రవేత్తలు తమ పరి శోధ నల్లో భాగంగా 700 ఎలుకల నమూనాలను సేకరించారు. వీటిలో ఎనిమిది కొత్త వైరస్‌లను కనుగొన్నారు. ఇందులో ఒకటి సార్స్-కోవ్-2, కొవిడ్-19కి కారణమైన వైరస్ కుటుంబానికి చెందినదని గుర్తించారు. గబ్బిలాలపై పలు పరిశోధనలు చేసీ బ్యాట్ ఉమెన్'గా పేరు తెచ్చుకున్న శాస్త్రవేత్త డాక్టర్ షి జెంగ్లీ నూతన వైరస్‌లకు సంబంధించి అందించిన వివరాలను వైరోలాజికా సినికా జర్నర్‌లో ప్రచురించారు. కాగా ఈ వైరస్‌లు మనుషులపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయో తెలుసుకునేందుకు మరిన్ని పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. వైరోలాజికా సినికా అనేది చైనీస్ సొసైటీ ఫర్ మైక్రోబయాలజీ (సిఎస్ఎం)కి చెందిన ప్రచురణ విభాగం. చైనా ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఎఫైర్స్‌కి చెందినది. శాస్త్రవేత్తలు 2019-21లో హైనా న్‌లో ఎలుకల గొంతు నుంచి 682 నమూనాలను సేకరించారు.

# అఫ్ఘానీయులు వెళ్లిపోవాల్సిందే..! డెడ్‌లైన్ వేళ పాక్ స్పష్టీకరణ

**ఇస్లామాబాద్,అక్టోబరు 26 :**అక్రమంగా ఉంటున్న అఫ్ఘానీయులు నవంబరు 1లోపు ఏదేశం విడిచి వెళ్లాల్సిందేనని, గడువు పొడిగించే ప్రసక్తే లేదని పాకిస్తాన్ స్పష్టం చేసింది. అనుమతి లేకుండా తమ దేశంలోకి వచ్చిన అఫ్ఘానీయులు వెంటనే తమదేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇది తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘనే అని ఐరాస (యుఎన్) ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ.. ఇస్లామాబాద్ తన నిర్ణయంపై ముందుకెళ్తోంది. గడువు పొడిగింపు (నవంబర్1) ప్రసక్తే లేదని దేశ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి సర్ఫరాజ్ బుగ్తీ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే గడువు దాటిన.. ఇంకా ఇక్కడే ఉండేవారిని అరెస్టు చేసి, తరలించేందుకు వీలుగా కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. స్థానికంగా మూడు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు బలూచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జన్ అచక్జాయ్ తెలిపారు. తమ ప్రాంతంలోనూ మూడు కేంద్రాలు ఉంటాయని ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్ తాత్కాలిక ముఖ్య మంత్రి అజంఖాన్ చెప్పారు. దేశం విడిచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేసినప్పటి నుంచి దాదాపు 60వేల మందికి పైగా అఫ్ఘాన్లు స్వదేశానికి తిరిగి వెళ్లినట్లు ఆయన చెప్పారు. అఫ్ఘాన్‌ను 2021లో తాలిబన్లు ఆక్రమించుకున్న తర్వాత లక్షలాదిమంది శరణార్థులు పాకిస్తాన్‌కు శరణార్థులుగా వచ్చారు. ఐరాస నివేదిక ప్రకారం .. దాదాపు 13 లక్షల మంది అఫ్గాన్ పౌరులు శరణార్థులుగా నమోదు చేసుకున్నారు. మరో 8.8 లక్షల మంది శరణార్థులుగా ధ్రువీకరణ పొందారు. మరో17 లక్షల మంది అక్రమంగా తమ దేశంలోకి చొరబడ్డారని మంత్రి సర్ఫరాజ్ బుగ్తీ ఇటీవల పేర్కొన్నారు. అక్రమంగా వచ్చిన వారంతా నవంబర్ 1నాటికి తమ దేశం విడిచిపోవాలని ఆదేశించారు. లేదంటే భద్రతా బలగాల సాయంతో వారిని గుర్తించి.. బలవంతంగా బహిష్కరిస్తామన్నారు.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II 1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD**

**O.A. No. 559 OF 2023**

**Between**
**ICICI BANK LTD. ...Applicant**
**AND**
**M/s. QUADRO FACILITY MANAGEMENT PVT. LTD. AND ANOTHER ...Defendants**

**To,**
**D1) QUADRO FACILITY MANAGEMENT PVT. LTD.,**
Rep by its Director, Having, Regd. Office At Plot No. 306, Abdul Kallam Enclave, C- Block, Palace Heights, Sivajinagar, Kunmannapalem, Tollgate, Vishakapatnam- 530045

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

Please take the summons in the above O.A 559/2023 filed by the Applicant for recovery of Rs. 37,07,343.17/ (Rs. Thirty Seven Lakhs, Seven Thousand, Three Hundred Forty Three and Seventeen paise Only) As on 23-03-2023 against the Defendants. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha" Telugu daily newspaper Vishakapatnam, Edition and posted the Matter 30/11/2023.

In accordance with sub- section (4) of section 19 of the Act, you the defendants are directed as under;

1) To show cause within Thirty days of the service of summons as to why relief prayed for should not be granted;

2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial No III A of the original You are restrained from dealing with or disposing of secured assess or application:

3) such other pending hearing and disposal of the application for attachment of properties:

4) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assess over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number IIIA of the original application without the prior approval of the Tribunal;

5) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 30/11/2023. at 10.30 A. M at Debts Recovery Tribunal -II, 1st floor, Triveni Complex, Abids, Hyderabad -500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the18th day of October, 2023

**REGISTRAR**
**Debts Recovery Tribunal - II**
**1st Floor, Triveni Complex, Abids, Hyderabad**



**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**
**ప్రజారోగ్యం ఇంజనీరింగ్ విభాగం**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన**

నెం.04/2023/EE-PH-VSP/TS-T1/ తేదీ: 25.10.2023

పనిపేరు: అనకాపల్లి యొక్క GVMC లో MPLAD గ్రాంట్ క్రింద వార్డు నం.82 వద్ద శాంతి పబ్లిక్ పార్క్ యొక్క అభివృద్ధి. అంచనా విలువ: రూ.10,00,000/-. స్వీకరణ చివరి తేదీ: 09.11.2023 సా.5.00గం.వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్‌ప్లేస్ అనగా http://tender. apeprocurement.gov.in నుండి 26.10.2023 ఉ.10.00 గం. ఆపై చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (PH), విశాఖపట్నం.

DIPR.No. 11361/CL/Advt/1/1/2022-23 తేదీ: 26.10.2023

# గురుదక్షిణామూర్తికి విశేషపూజలు, అభిషేకాలు



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి గురువారం విశేష అభిషేకాలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని కర్నాల వీధి, చెన్నై రోడ్డులో వెలసిన షిరిడిసాయి మందిరాల్లో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి రోజూ ధార్మికత విల్లివిరుస్తుంది,

**ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి .. .** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.-ాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వ హించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళ హస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:** ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణా మూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభా యమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ కె వి సాగర్‌బాబు ఎఇఓలు ధనపాల్, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. ప్రధానార్చకులు సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

### అన్నిరాజకీయ పార్టీలు ఏకమైనా

# జగన్‌ను ఓడించే ధైర్యం ఏ పార్టీకిలేదు

## డిప్యూటీ సిఎం, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్‌భాషా



బస్సులో తరలి వస్తున్న మంత్రులు

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 26 ప్రభాతవార్త** రాబోయే 2024లో జరిగే ఎన్నికల్లో జగన్‌మెహన్‌రెడ్డి ఓడించడానికి అన్ని రాజకీయ పార్టీలు ఏకమైనా జగన్ ఓడించే దమ్ము, ధైర్యం ఏ రాజకీయ పార్టీలకు లేవు, సింహం సింగిల్‌గా వస్తుంది, గుంపులుగా వచ్చేటివి పందులు, కుక్కలు, నక్కలు, మాత్రమే, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న ఎందరో ముఖ్యమంత్రులు వచ్చిన ఇలాంటి ముఖ్యమంత్రులను చూడలేదని డిప్యూటి సిఎం, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి వర్యులు అంజాద్‌భాషా అన్నారు. గురువారం అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో నిర్వహించిన సామాజిక సాదికార బస్సు యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమం శింగనమ నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగ వారుమాట్లడుతూ చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటూ 40 సంవత్సరాల ఇండ్రస్రీ అనిచెప్పుకొనే చంద్రబాబు నాయుడు జిల్లాలో ఏ ఒక్క చెరువైనా నీటితో నింపినార, వైకాపా అదికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గంలో అన్నిచెరువులను నింపా మన్నారు. కార్మిక శాఖ మంత్రివర్యులు గుమ్మ నూరు జయరాం మాట్లడుతూ వైకాపా అది కారంలోకి వచ్చిన తరువాత జగన్ ప్రభుత్వంలో మీ కుటుంబానికి మేలు జరిగింటేనే నన్ను ఆదరించండిని చెప్పె దమ్ము, ధైర్యం ఏ రాజకీయ పార్టీకి లేదన్నారు. 2024లో పేదలకు పెత్తం దారులకు జరిగే కురుక్షేత్రమంలో మనమందరం అండగా నిలవాలన్నారు. మాకు ఏ పేపర్‌ను నమ్ముకోలేదు, ఏ ఛానల్‌ను నమ్ముకోలేదు నేను నమ్మినది రాష్ట్ర ప్రజలను. జగనన్నకు ఎస్సీలు, ఎస్టీలు, బిసిలు, మైనార్టీలు అండగా నిలవాలన్నారు. స్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష్రశీచరణ్ మాట్లడుతూ నా ఎస్సీ, నా ఎస్టీ, నా బిసి, నా మైనార్టీ అంటూ అందరిని కలుపుకొనే పొయ్యే జగనన్నకు అండగా నిలుద్దాం, చంద్రబాబు నాయుడు బిసిలను కేవలం ఓటు బ్యాంకు మాత్రమే చూశారు. పనిముట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. జగనన్న ప్రభుత్వంలో బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారికి చైర్మెన్ పదవులు కేటాయించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బాపట్ల పార్లమెంటు సభ్యులు నందిగం సురేష్ బాబు, అనంతపురం ఎంపి డాక్టర్ తలారి రంగయ్య, హిందూపురం ఎంపి గోరంట్లమాదవు, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ, వివిద కార్పొరేషన్ చైర్మెన్లు, డైరెక్టర్లు వైకాపా ప్రజాప్రతినిదులు, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

# అభివృద్ధితోనే సంక్షేమం సాధ్యం

## టిడిపి ఎమ్మెల్యే, మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి





**నెల్లూరు అక్టోబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలలో అభివృద్ధి సాధిస్తేనే, ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమ ఫలాలను అందించ గలగడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. గురువారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న నెల్లూరు ఆసుపత్రిలో ఉమ్మడి నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధిపై జరిగిన చర్చా గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామనారాయణరెడ్డి మాట్లాడుతూ గోదావరి, కృష్ణా, పెన్నా, స్వర్ణముః నదుల అనుసంధానం చేయడం ద్వారానే ఉమ్మడి నెల్లూరు జిల్లాల నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం ఉంటుందన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుండి సుమారు 3వేల టీఎంసీల నీటిని కృష్ణానదిలోకి రప్పించడంలో వైసీపీ విఫలమైందన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వాలు నీటిపారుదల ప్రాజెక్టులపై పది నుండి 12శాతం నిధులను బడ్జెట్లో కేటాయిస్తే జగన్ 5శాతం కేటాయించి 3శాతంలోపే ఖర్చు చేసి సాగునీటి పారుదల ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందన్నారు. అన్నమయ్య, సోమశిల ప్రాజెక్టుల మరమ్మత్తులకు కూడా నిధులు కేటాయించకపోవడం దురదృష్టకర మన్నారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్ర మణ్యంలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం విద్వేష రాజకీయాలతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారన్నారు. జనచైతన్య వేదిక ఉమ్మడి నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధిపై చేస్తున్న కృషిని శ్రీధర్‌రెడ్డి అభినందించారు. స్థానిక ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న నిధులను దారి మళ్ళించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంటు డైరెక్ట రేట్, ఐటి, సిఐబిలాంటి సంస్థల ద్వారా ప్రతిపక్ష నేతలపై దాడులు నిర్వహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందన్నారు. శాసనవ్యవస్థ కార్యనిర్వాహక వ్యవస్థపై పెత్తనం చేస్తూ సమాజాన్ని అవినీతి మయం చేస్తోందని వారు ఆరో పించారు. నెల్లూరు జిల్లాలో యానాదులు, ముస్లింలు అత్యంత వెనుక బడి ఉన్నారని వారి అభ్యున్నతి కోసం ప్రత్యేక కృషి చేయాలన్నారు.

పని సంస్కృతిని పెంచాల న్నారు. దేశంల, రాష్ట్రంలో నడుస్తున్న పరిస్థితులు మరో ఆరునెలలు కొనసాగితే భవిష్యత్తులో ప్రజాస్వామ్యం ప్రశ్నా ర్థకంగా మారుతుందన్నారు.

ఈ గోష్టిలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జగసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మను క్రాంత్‌రెడ్డి, ప్రజాసైన్స్ ఉద్యమనేత జి మాల్యాద్రి, జనచైతన్య వేదిక కార్యదర్శి ఎం మాలకొండారెడ్డి, గాలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



జామియామస్‌జిద్‌లో ప్రసంగిస్తున్న మౌలాన అతాఉల్లా ఖాస్మి

# శిక్షణ పునాదులుమాత్రమే: సాధనతోనే సాకారం

## 27సంవత్సరాలుగా ఖురాన్‌పై శిక్షణలు

**శ్రీకాళహస్తి రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** అక్షరాలు నేర్చుకొనుటకు శిక్షణలు పొందటం కేవలం పునాదులు మాత్రమే అని తరువాత సాధనతోనే సత్ఫలితాలు సాధిస్తారని కలకత్తాకు చెందిన మౌలాన అతాఉల్లాహ్ ఖాస్మి అన్నారు. శ్రీకాళహస్తిలోని మూడు మసీదుల్లో వందలాది మందికి సులభశైలిలో దివ్యఖురఆన్ నేర్చుకొనుటకు శిక్షణ ఇచ్చిన ఆయన గురువారం ఆలోచనాత్మక ప్రసంగాన్ని అందించారు. సుమారు 27 సంవత్సరాలుగా ఆయన వివిధ ప్రాంతాల్లో వివిధ భాషల్లో యువకులు, వృద్ధులకు దివ్యఖురఆన్ నేర్చుకొనుటకు నూతన విధానాన్ని ఆయన శిక్షణ ఇస్తున్నారు. కలకత్తాకుచెందిన ఆయన ఏ రాష్ట్రంలో అయితే శిక్షణ ఇవ్వదల్చుకున్నారో ఆ ప్రాంత భాషను నేర్చుకొని కొత్తవారికి శిక్షణ ఇస్తున్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని చిత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తిలో శిక్షణ ఇచ్చిన ఆయన తమిళనాడు సరిహద్దులోని వరదయ్యపాళెం, నాయుడుపేటలలో శిక్షణ ఇవ్వనున్నారు. కేవలం 21 రోజుల్లో యువతి, యువకులతో పాటు వృద్దులకు కూడా 'అరబ్బి'అక్షరాలతో పాటు వ్యాకరణాన్ని నేర్పుతున్నారు. దివ్యఖురఆన్‌ను అల్లాహ్ మానవుని జీవన విధానాన్ని సంపూర్ణంగా పొందుపరచారని దానిమీద అవగాహన కల్పించుటకు మహమ్మద్ ప్రవక్తను కూడా పంపారని మౌలాన అతాఉల్లా సాహెబ్ అన్నారు. జామియా మస్‌జిద్‌లో ఆయన ప్రసంగిస్తూ ముస్లింలకు నమాజ్ ఫరజ్ అని నమాజ్‌కు మూలం దివ్యఖురఆన్ అని వివరించారు. ఎవరైతే దివ్యఖురఆన్‌ను నేర్చుకొని అవగాహన కల్గి ఉంటారో వారు తమ జీవితాన్ని సుఖమయం చేసుకుంటారని వివరించారు. మానవుని జీవిత విధానాలను ఆచరించాల్సి న నియమనియమ నిబంధనలకు సంబంధించి దివ్యఖుర ఆన్ సంపూర్ణంగా పొందుపరచబడిందన్నారు.

# సముద్ర తీరంలో గల్లంతైన వారు కోడూరు పాతపాలెంలో గుర్తింపు

**తోటపల్లిగూడూరు(నెల్లూరు), అక్టోబర్ 26, ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరు మండలంలోని మైపాడు సముద్ర తీరంలో బుధవారం గల్లంతైన మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు కైలాసం జోషి(33), రాహుల్ బూత్(19) గురువారం తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పాతపాలెం సముద్ర తీరంలో తేలియాడుతున్న ఇరువురిని స్థానికులు గుర్తించారు. అనంతరం ఎస్సై జంపాని కుమార్‌కు విషయం తెలియజేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై జంపాని కుమార్ పరిశీలించి పోస్టుమార్టం నిమత్తం నెల్లూరు జీజీహెచ్‌కు తరలించారు. మీడియాతో ఎస్సై జంపాని కుమార్ మాట్లాడుతూ ఇద్దరు మధ్యప్రదేశ్ బలాగుత్ జిల్లాకు చెందిన వారని నెల్లూరుకు కూలి పనులు నిమిత్తం వచ్చి జీవనం సాగిస్తున్నారని, దసరా కావడంతో మైపాడు సముద్రం తీరం వద్ద వీళ్ళు గల్లంతైనట్లు ఆయన తెలిపారు.

# నేర చరిత్రగల పాత నేరస్తులపై గట్టి నిఘా

## -గుంతకల్లు రైల్వే ఎస్పీ చౌడేశ్వరి ఆదేశాలు



ఆన్‌లైన్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రైల్వే ఎస్పీ చౌడేశ్వరి

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 26 ప్రభాతవార్త** నేర చరిత్రగల పాత నేరస్తుల కదలికలపై గట్టి నిఘా ఉంచి రైళ్లలో నేరాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా ఎస్పీ చౌడేశ్వరి ఆదేశించారు. రాష్ట్ర డిజిపి కె.రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం స్థానిక రైల్వే ఎస్పీ కార్యాలయం నుంచి ఆమె ఆన్‌లైన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డిఎస్‌ఆర్‌పిలు షేక్ అబ్దుల్ అజీజ్, మల్లికార్జునరావులతోపాటు జిల్లా పరిధిలోని ఐఆర్‌పిలు, సబ్ ఇన్స్‌పెక్టర్లతో మాట్లాడుతూ.. గత రెండేళ్లలో చోరీలకు పాల్పడి జైలు శిక్ష అనుభవించి విడుదల అయిన తరువాత కూడా నేరాలకు పాల్పడుతున్న పాత నేరస్తుల రికార్డు వివరాలపై సమీక్షిస్తూ అలాటి వారిని గుర్తించేందుకు ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులతోపాటు ఆర్‌పిఎఫ్, ఎస్ఇబి విభాగాలతో సమన్వయంతో రైల్వే పోలీసులు విధులు నిర్వర్తించాలన్నారు. నేరస్తులు సంచరించే రైల్వే స్టేషన్లు, ప్రాంతాలలో ఉమ్మడిగా గస్తీ నిర్వహిస్తూ నేరాల నివారణకు అడ్డు కట్ట వేలయాలన్నారు. పాత నేరాలకు సంబంధించి వాటి దర్యాప్తు తాజా పరిస్థితి, అరెస్టు అయిన నేరస్తుల నుంచి స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు, డిటెక్షన్ కావలసిన పాత కేసుల దర్యాప్తు, పెండింగ్‌లో ఉన్న అరెస్టు వారెంట్లు, సమన్లు తదితర అంశాలపై ఆమె సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. సస్పెక్టివ్ మానిటరింగ్ సిస్టం, ఫింగర్ ప్రింట్స్ గుర్తింపు నెట్‌వర్క్ విధానం , జైల్ రిలీజ్ మానిటరింగ్ సిస్టం వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా అనుమానిత నేరస్తులను గుర్తించి అదుపులో తీసుకోవడం ద్వారా నేరాలు పునరావృతం కాకుండా రైల్వే ప్రయాణికులకు గట్టి భద్రత కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. గుంతకల్లు ఐఆర్‌పిలు బివి.నాగేష్‌బాబు, సాయినాథ్, ఎస్ఆర్‌పి కార్యాలయం సిబ్బంది, చిన్న రాయుడు, రంగస్వామి, రైల్వే జిల్లా పరిధిలోని ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలందరిని ఏకంచేసే సామాజిక సాధికార యాత్ర

## - పెత్తందార్లను మట్టికరిపించాలి : ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో గడచిన నాలుగున్నరేండ్ల కాలంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు గమనించి ప్రజలు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతునివ్వాలని, రాష్ట్ర ప్రజలందరిని ఏకంచేసేందుకు సంకల్పించిన వైఎస్‌ఆర్‌సిపి సామాజిక సాధికార యాత్రను పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేపట్టారని ప్రభుత్వవిప్, టిటిడి పాలకవర్గ సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో మీడియాకు సమాచారం అందిస్తూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల వారు వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా నిలిచి పెత్తందార్లను మట్టికరిపించాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం, కోస్తాలో తెనాలి, రాయలసీమలోని శింగనమల నియోజకవర్గాల్లో ఒకేసారి యాత్రలు ప్రారంభమైనట్లు తెలిపారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక నాయకుడు జగన్మోహనరెడ్డి అంటూ తమ పార్టీకి మద్దతునివ్వాలని ప్రజలను కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు జగనన్నపాలనలో న్యాయం జరుగుతుందన్నారు. నవంబర్ 9వ తేదీతో ఈయాత్ర ముగుస్తుందని, చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గమనించి తమ పార్టీకి అండగా నిలవాలని కోరుతున్న ఏకైక పార్టీ తమదేనన్నారు. ఇచ్చిన హామీలేకాకుండా ఇవ్వని హామీలను కూడా ప్రజల అవసరాలు గమనించి అమలుపర్చిన నేత జగన్మోహనరెడ్డిని తిరిగి అధికారంలో నిలపటం ద్వారా రాష్ట్రానికి, ప్రజలకు, ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు న్యాయం జరుగాలంటే మళ్ళీ సిఎంగా జగనన్నను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత గురించి ప్రజలకు తెలియజెప్తున్నామని ఆయన వివరించారు.

# వైఎస్సార్సీ దగా కోరుల దండయాత్ర

## మాజీ మంత్రి కాలవ మండిపాటు





విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త** బలహీన వర్గాల సంక్షేమానికి సమాధి కట్టిన నయవంచకులు వైసిపి నాయకులని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. నగరంలోని ఎంవైఆర్ కళ్యాణమండపంలో గురువారం సాయంత్రం జరిగిన శింగనమల నియోజకవర్గం టిడిపి విసృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇందులో భాగంగా వైసిపి సామాజిక బస్సు యాత్రకు నిరసనగా పార్టీ నాయకులతో కలిసి నల్ల బెలూన్లను ఎగురవేశారు. మోసకారి సంక్షేమంతో బడుగుల భవిష్యత్తును సర్వనాశనం చేస్తున్న వైసిపి మంత్రులకు బలహీన వర్గాల పేరెత్తే నైతిక అర్హత లేదన్నారు. అది సామాజిక బస్సు యాత్రలా లేదని వైకాపా దగాకోరుల దండయాత్రలా వుందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం నలుగురు రెడ్ల చేతుల్లో నలుగుతోందని దుయ్యబట్టారు. సిఎం బాబాయ్ వైవి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనే దుష్టచతుష్టయం రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేస్తోందన్నారు. పాలనలో ఎలాంటి భాగస్వామ్యం లేని ఉత్సవ విగ్రహాల్లాంటి బిసి, ఎస్‌సి మంత్రులు సామాజిక బస్సు యాత్ర పేరుతో ఏ ముఖం పెట్టుకుని ప్రజల దగ్గరకొస్తున్నారని నిలదీశారు. జగన్‌రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో బడుగుల సంక్షేమం నిర్లక్ష్యపు ఉరికొయ్యకు వేలాడు తోంద్నారు. ముఖ్యంగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ కార్పొరేషన్ల స్వయం ఉపాధి పథకాలను పూర్తిగా ఎత్తివేసి అట్టడుగు వర్గాల అభ్యున్నతిని దారుణంగా దెబ్బతీశారన్నారు. సిఎం జగన్ తన పెత్తందారీ పోకడలతో బిసి నాయకులను అణచివేస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లలో పది శాతం కోత విధించి 16 వేల పైచిలుకు పదవులను బిసిలకు జగన్ దూరం చేశాడన్నారు. దళితులకు వ్యవసాయ భూములు కొనుగోలు చేసి కూలీలను రైతులుగా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అలాంటి శాశ్వత పనులు, పేదల ఆర్థిక స్థితిని పెంచే కార్యక్రమాలు ఇప్పుడెందుకు జరగడంలేదని ఆయన ప్రశ్నించారు.



# చంద్రబాబును ఆసుపత్రికి తరలించాలని

## మాజీ ఎమ్మెల్యే ఆనందరావు జలదీక్ష

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో చంద్రబాబును ఆసుపత్రికి తరలించాలని జలదీక్ష నిర్వహించారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలంలోని వాసలతిప్ప గ్రామంలో జలదీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆనందరావు మాటా్ల్లడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంటికి ఆపరేషన్ చేశారని ఆయన రెండవ కంటికి కూడా ఆపరేషన్ అవసరమని ప్రభుత్వ డాక్టర్స్ చెప్పారని కానీ ఆ రిపోర్ట్‌ని ఈ దురా ర్గమైన జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం దాచి ప్రజలకు అసలు విషయం చెప్పకుండా మభ్య పెడుతుందన్నారు.

### చంద్రగ్రహణంతో త్రికోటేశ్వరస్వామి ఆలయం మూసివేత

**నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయాన్ని ఈ నెల 28న శనివారం మూసి వేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి జి.శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్ర గ్రహణం కారణంగా స్వామివారి దేవస్థానాన్ని సాయంత్రం 4 గంటలకు మూసి వేసి మరుసటి రోజు అనగా 29వతేదీన శైవాగామ శాస్త్ర ప్రకారంగా సంప్రోక్షణ జరిపి ఉదయం 9 గంటల నుండి ప్రత్యేక పూజలు జరుపుతామన్నారు.

# చంద్రబాబు కుటుంబంపై ప్రేలాపనలు సహించేది లేదు

## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మతిభ్రమించి పిచ్చికుక్కలా ఊరుమీద పడిన కొడాలి నాని అలియాస్ గుట్కా నానిని తక్షణం పిచ్చాసుపత్రికి తరలించాలని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్‌చేశారు. గురువారం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు పుట్టిన, నడిచిన గుడివాడ గడ్డపై చెడబుట్టాడు ఈ దరిద్రుడు నాని అని ప్రత్తిపాటి మండిపడ్డారు. చంద్రబాబు కుటుంబం, భువనేశ్వరి జోలికి రావొద్దని వెధవకు ఇంతకు ముందే హెచ్చరిక పంపించామని, ఇప్పుడు చివరిసారిగా హెచ్చరిస్తున్నామని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు కుటుంబ సభ్యులపై పిచ్చి ప్రేలాపనలు పేలితే సహించేది లేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. త్వరలోనే కొడాలి నాని నాలుకకు వాతల పెడతామని అన్నారు. నిండు శాసనసభలో అదే కౌరవసేన భువనేశ్వరమ్మపై చేసిన దారుణ వ్యాఖ్యల్ని రాష్ట్ర ప్రజలు ఎవరూ మరిచిపోలేదన్నారు. సమయం వచ్చినప్పుడు గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. కొడాలి నాని లాంటి పిచ్చి కుక్కలకు గుట్కా, మట్కా, క్యాసినో బ్యాచ్‌లకు చంద్రబాబు గొప్పతనం ఏం తెలుసునని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. జగన్ మెచ్చుకోలు కోసం పదవుల కోసం కక్కుర్తిపడి ఊరి మీదపడి నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నాడని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. మచ్చలేని చంద్రబాబుపై అక్రమకేసులు పెట్టి జైలులో పెట్టటాన్ని ప్రశ్నిస్తూ, ప్రజలకోసం. రాష్ట్ర భవిష్యత్ కొరకు భువనేశ్వరమ్మ నిజం గెలవాలని యాత్ర చేపడితే ఆమెపై నోరు పారేసుకుంటారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. నిజం ఏంటో ప్రజలందరికి తెలుసునని ప్రత్తిపాటి తెలిపారు. ఇవాళో, రేపో కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని ప్రత్తిపాటి అన్నారు. చంద్రబాబు కేసులకోసం 45రోజులలో న్యాయవాదులకు 30 కోట్లు రూపాయిలు ఖర్చు చేశారని కొడాలి నాని మాట్లాడుతునా న్నరని నువ్వు దగ్గరుండి లెక్క పెట్టావా అని కొడాలి నానిని ఉద్దేశించి ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఈ మద్య తెలుగుదేశం ఆఫీసులో గుమస్తా ఉద్యోగం చేస్తున్నావా అని కొడాలిని ఉద్దేశించి ప్రశ్నించారు. సైకో జగన్ తన సొంత చిన్నాన్నను చంపిన కేసులో ఎంత ఖర్చుపెట్టడో వెల్లడిస్తావా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. తలపై 10కేసులు పెట్టుకొని కనీసం ఇంతకాలం కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా ఉండటానికి లాయర్లపై ఎంత ఖర్చుచేశాడో, చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల వాదనకు ఖర్చు పేరుతో జగన్ ఎంత ప్రజాధనం దోచిపెట్టడో చెప్పగలవా అని కొడాలి నానిని ప్రత్తిపాటి ప్రశ్నించారు.

గుట్కా నాని ఇకనైనా ముందు నీ స్థాయి తెలుసుకో నువ్వు ఒక ఎమ్మెల్యే, మాజీ మంత్రివి అని గుర్తుపెట్టుకోవాలని, ఆడవారి విషయంలో ముఖ్యంగా చంద్రబాబు కుటుంబ సభ్యుల విషయంలో మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొనాలన్నారు. ఇష్టానుసారం పిచ్చి ప్రేలాపనలు పేలితే సహించేది లేదన్నారు.

# సామాజిక సాధికార యాత్రకు భారీగా జనసంద్రంతో తరలివచ్చిన కాయల



విశాఖపట్నం అక్టోబర్ 26, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సంకల్పించిన సామాజిక సాధికార న్యాయ బస్ యాత్ర కార్యక్రమాన్ని మొదటిగా సిక్కోల్ జిల్లా ఇచ్ఛాపురంలో ప్రారంభించడం జరిగింది అని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ పేదవాడి పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక మిగతా 11లో



వైఎస్సాఆర్‌సీపీకి

# మేనిఫెస్టో దైవంతో సమానం

మేనిఫెస్టోని చిత్తుకాగితంలా చూస్తున్న టీడీపీ -వీధికుక్కల దాడులపై కేంద్రం చర్యలు తీసుకోవాలి : ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి

వైఎస్సాఆర్‌సీపీ మేనిఫెస్టోను ఖురాన్, బైబిల్, భగవద్గీతగా భావించి చెప్పిన ప్రతీ హామీని గత నాలుగున్నర సంవత్సర కాలంలో సీఎం జగన్ నేతృత్వంలో ప్రభుత్వం నెరవేర్చిందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. సోషల్ మీడియాలో ఆయన పలు అంశాలపై గురువారం స్పందించారు. తెలుగుదేశం పార్టీ 2014 ఎన్నికలకు ముందు ఎడాపెడా హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ప్రజలు మోసం చేసిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను చంద్రబాబు పార్టీ టిష్యూ పేపర్‌లాగా పక్కన పడేసిందని మిగతా 11లో

# ఉపరాష్ట్రపతి పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు గావించాలి



అధికారులకు దిశ నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ మల్లికార్జున

విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

భారత ఉపరాష్ట్రపతి జిల్లాకు రానున్న సందర్భంగా ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎ మల్లికార్జున అధికారులకు సూచించారు. ఈనెల 28వ తేదీన భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొననున్నందున ఆందుకు అవసరమైన ఏర్పాట్లు విషయమై జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ ఎ రవిశంకర్ తో కలిసి గురువారం సాయంత్రం ఎ ఎస్ఎల్ నిర్వహించారు ఇందులో భాగంగా ముందుగా ఐఎన్ఎస్ డేగాలో ఉపరాష్ట్రపతికి రిసెప్షన్ పర్యటన ఏర్పాట్లు విషయమై నేవీ అధికారులతో చర్చించారు. తదుపరి ఎంఎంసి చేరుకొని అక్కడ పైలాన్, ప్లాంటెషన్ ఫోటో ఎగ్జిబిషన్ ఫోటో సెషన్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు ఈసందర్భంగా ఎ ఎం సి ప్రిన్సిపాల్ డా బుచ్చిబాబుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. తదుపరి ఏ యు కన్వెషన్ సెంటర్‌లో ఎంఎంసి శతాబ్ధి వేడుకలు చేశారు. ఈపర్యటన కార్యక్రమంలో నేవల్ అధికారుల పోలీస్ అధికారులు ఎ ఎం సి కళాశాల ప్రిన్సిపాల్ డా బుచ్చిరాజు కెజీహెచ్ సూపరిండెంట్ డా. పిఅశోక్ కుమార్, పలువురు జిల్లా అదికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరాలను

# పరిశీలించిన జెడ్పీటీసీ అనురాధ



11లో

రానున్న ఎన్నికలలో

# గాజువాక ఎమ్మెల్యే దేవన్ రెడ్డే...



11లో

తిప్పల దేవన్‌రెడ్డికి జేజేలు పలుకుతున్న గాజువాక ప్రజలు -తండ్రి ఎమ్మెల్యే నాగిరెడ్డి అడుగుజాడలలో తనయుడు "దేవన్ రెడ్డి" -నిత్యం ప్రజలతో మమేకం -కష్టాలలో చేదోడు వాదోడుగా -ప్రాణమున్నంతవరకు ప్రజాసేవలోనే : తిప్పల దేవన్‌రెడ్డి

స్కిల్ డెవలప్‌మెంట్‌లో అక్రమాలు జరిగాయని నిరూపిస్తే

# రాజకీయాల నుంచి తప్పుకుంటా

బహిరంగ చర్చకు సిద్ధమేనా? : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు





జగదాంబ, అక్టోబర్ 26, ప్రభాతవార్త

స్కిల్ డెవలప్‌మెంట్‌లో అక్రమాలు జరిగాయని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు సవాల్ విసిరారు. గురువారం ఆయన ఎమ్మెల్యే వెలగపూడి రామ కృష్ణబాబు, మాజీ ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావుతో కలిసి ఆంధ్రా మిగతా 11లో

ఆంధ్రమెడికల్ కాలేజ్

# పరిసరాలను పరిశుభ్రపరచండి

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



11లో

విశాఖ ఉత్తరంలో

# లేని వారి పేర్లుతో 38వేల ఓట్లు

బీజేపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



విశాఖపట్నం అక్టోబర్ 26, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఆయా వ్యక్తులు నివసించక పోయినా వారి పేర్లతో 38వేల ఓట్లు ఓటర్ల జాబితాలో చోటు చేసుకోవడం చర్చనీయాంశమైంది. వీళ్ళంతా వేరే ప్రాంతాలకు వలస పోయినప్పటికి వారి ఓట్లు మాత్రం ఇంకా ఇక్కడ రద్దు కాకుండా కొనసాగుతూనే వున్నాయి. ఓటర్ల జాబితాలో చోటు చేసుకున్న అవకతవకల్ని బయట పెట్టడం కోసం మాజీ శాసనసభ్యుడు బీజేపీ నాయకుడు పి విష్ణుకుమార్‌రాజు ఈ నియోజకవర్గంలో వినూతన సర్వే ఒకటి చేయించారు. ఓటర్ల జాబితాలో అర్హతగల వారందరికి ఓట్లు వున్నాయాలేదో తెలుసుకోవడమే ఈ సర్వే మిగతా 11లో

# తిప్పలదేవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి జన్మదిన సందర్భంగా విశాఖ జిల్లా ఉపాధ్య క్షులు, 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు వారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వీరితో పాటు వార్డు అధ్యక్షులు వెలుగుల పరుశురాముడు, (బాబు) చేగొండి శ్రీనివాసరావు, శ్రీనివాస్ పట్నాయక్, భూపతిరాజు శ్రీనివాసరాజు, బాలకృష్ణ వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులు, కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

బస్సుయాత్ర పేరుతో

# మరోసారి మోసం...

బీసీలను ఎస్సీలను ఎస్టీలను ముస్లిం మైనార్టీలను మోసం -టీడీపీ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీష్





11లో

కార్పొరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు

# శ్రీదుర్గా బార్ అండ్ రెస్టారెంట్ సీజ్

పోర్జరీ పత్రాలతో లైసెన్స్ పొందిన వైనం -చట్టపరమైన చర్యలకు సిద్ధపడుతున్న ప్రొఅండ్ ఎక్సైజ్ విభాగం




11లో

# జీవీఎంసీ పాలక వర్గం మాఫియా గ్యాంగ్

పర్సంటేజీల కోసమే స్టాండింగ్ కమిటీలు -టీడీపీ, జనసేన కార్పొరేటర్లు




12లో

# విశాఖలో మరో విషాదం

తెలుగుతల్లి పై ఓవర్‌పై రోడ్డు ప్రమాదం -ఇద్దరు యువకులు దుర్మరణం -ఒకరి పరిస్థితి విషమం -మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణం





12లో

# గాజువాకలో ఘనంగా వైకాపానేత తిప్పల దేవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



9లో

పోటెత్తిన జనసముద్రం



### జగనన్న పాలవెల్లువ

## పాడి రైతులకు అమూల్ దసరా కానుక



**నక్కపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**

పాడిరైతులకు అమూల్ దసరా కానుకగా బోనస్ అందించింది. ఆవుపాలపై ప్రతి లీటరుకు రూ1.73 గేదెపాలపై లీటరుకు రూ.7.30 సేకరణ ధర పెంచుతూ అమూల్‌బనాస్‌మిల్క్ యూనియన్ ఈసంవత్సరం జూన్ నెలలో నిర్ణయం తీసుకుంటూ సర్క్యులర్‌ను జారీచేసిన విషయం తెలిసింది. జగనన్న పాలవెల్లువపై కార్యక్ర మాన్ని 2022 మే 20వ తేదీన జిల్లా వ్యాప్తంగా ప్రారంభించారు. మొదటిదశలో 5కేంద్రాలలో పాల సేకరణ ప్రారంభమై ప్రస్తుతం రోజుకు 1000లీటర్లు చొప్పున రైతులు పాలను సరఫరా చేస్తున్నారు.దళారులతో సంభందం లేకుండా రైతులు ఖాతాల్లో నేరుగా ప్రతి 15 రోజులకు నగదువేయడం జరుగుతుంది. 90 రోజుల పాలు పోసిన పాడిరైతులతో సహకార సంఘముల చట్టం 1964 కింద ఇప్పటివరకూ 91 మహిళ డైరీ సహకార సంఘాలు ఏర్పాటు చేయడమైనది. రైతు సంవత్సరం మొత్తానికి మే 2022 నుంచి మార్చి 2023 వరకూ సరఫరా చేసిన పాలధర మీద కనిష్టంగా 4.07శాతం నుండి గరిష్టంగా 6.12శాతం సగటున 5.3శాతం చొప్పున మొత్తం 98. 37.673 లాయల్టీ ఇన్సెంటివ్‌ని దససరా కానుకగా బనాస్‌మిల్క్ యూనియన్ వారు మహిళా పాడి రైతుల ఖాతాలకు నేరుగా చెల్లించారు. దీనివలన లీటరుకు రూ.40ధర తీసుకున్న రైతుకు రూ2చొప్పున రూ. 80 ధర తీసుకున్న పాడిరైతుకు రూ.450 చొప్పున ఆదాయం కలిగింది. జిల్లాలో నక్కపల్లి మండలంలో సరిపల్లిపాలెం సంఘానికి చెందిన మహిళ పాడిరైతు రమణకుమారి గరిష్టంగా రూ. 23వేల307 అదనపు ఆదాయం చేకూరింది. దీంతో పాడిరైతులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. మహిళా డైరీ సహకార సంఘాల్లో పాలుపోసే పాడిరైతులకు ప్రోత్సహించేందుకు పాడిరైతుకు నాణ్యమైన దాణా జిల్లాకేంద్రసహకార బ్యాంకు ద్వారా 7శాతం వడ్డీకి 3శాతం రాయితీ పోను 4శాతం మాత్రమే స్వల్ప కాలిక రుణాలు 35వేల వరకూ అలాగే 11శాతం వడ్డీకి పాడిపశువులు కొనుగోలు నిమిత్తం దీర్ఘకాలిక రుణాలు కూ1.60వేలు ప్రభుత్వం అందచేస్తుంది. అంతేకాకుండా పాడిరైతుల సమస్యలను ఎప్పటి కప్పుడు నివృత్తి చేసేందుకు కమాండ్ కంట్రోల్‌సెంటర్‌ను చరవాణి నెంబర్ 8309419259 కలెక్టర్ వారి కార్యాలయం నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సౌకర్యాన్ని జిల్లాలో మిగిలిన పాడిరైతులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజాపరిషత్ అధికారి కోరుచున్నట్లు తెలిపారు.

## బీఎన్ రోడ్డు మరమ్మతులు చేసి రోడ్డు వేయాలి

**చోడవరం, అక్టోబరు 26, ప్రభాతవార్త**

చోడవరం నుంచి నర్సీపట్నం వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డులో పూర్తిగా గోతులు పడిపోయి రోజూ ప్రయాణీకులు ప్రమాదాలు గురవుతున్నా ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ రెడ్డిపల్లి అప్పలరాజు ఆరోపించారు. బీఎన్ రోడ్డులో బుధవారం రాత్రి ఒక వ్యక్తి కల్వర్టు నిర్మాణంలో వున్న గొయ్యిలో ప్రమాదవశాత్తు పడిపోయిన సంగతి తెలిసిందే. ఈ విషయమై రెడ్డిపల్లి అప్పలరాజు స్పందించి వెంటనే అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆర్‌అండ్‌బీ అధికారులు క్షేత్రస్థాయిలో ఎటువంటి పర్యవేక్షణ చేయడం లేదని అందువలనే ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ఇప్పటికే ఇక్కడ మూడు ప్రమాదాలు చోటు చేసుకున్నా అధికారులు గాని కాంట్రాక్టర్ గాని ఎటువంటి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయకపోవడంపై వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని ఆయన మండిపడ్డారు. అధికారులు ఎలాగూ పనిచేయడం లేదు కనీసం ఎమ్మెల్యే అయిన ఈ విషయమై స్పందించి అధికారులపై చర్యలు తీసుకోవాలని అప్పలరాజు సూచించారు.

## విజయరామరాజుపేట వద్ద ప్రమాదం

### - ఒకరికి తీవ్ర గాయాలు



**చోడవరం, అక్టోబరు 26, ప్రభాతవార్త**

చోడవరం నియోజకవర్గం బుచ్చియ్యపేట మండలం విజయరామరాజుపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. చోడవరం నుంచి వడ్డాది వెళ్తుండగా కల్వర్టు గొయ్యిలో ప్రమాదవశాత్తు జీ.అనిల్ (27) అనే ద్విచక్ర వాహనంతో పడిపోయాడు. ఈ ప్రమాదంలో అనీల్ నాలుకకు తీవ్ర గాయాలయ్యాయి. ఇందుకు స్థానికులు అందించిన వివరాలివి. వడ్డాది నుంచి చోడవరం వెళ్లే ప్రధాన రహదారి వద్ద కల్వర్టు నిర్మిస్తున్నారు. అయితే అక్కడ గొయ్యిని తవ్వారు గాని ఎటువంటి హెచ్చరిక బోర్డును ఆర్‌అండ్‌బీ అధికారులు అమర్చలేదు. దీంతో చీకటి సమయంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటూనే వున్నాయి. నిన్నమొన్నటి వరకు చిన్నచిన్న ప్రమాదాలు జరిగాయి. తాజాగా బుధవారం రాత్రి అనిల్ అనే వ్యక్తి ఏకంగా బైక్‌తోపాటు గొయ్యిలో పడిపోయాడు. దీంతో అతను తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు స్పందించి అతన్ని హుటాహుటీన చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

## వ్యవసాయ కార్యాలయంలో కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ



**చోడవరం, అక్టోబరు 26, ప్రభాతవార్త:**

చోడవరం సహాయ వ్యవసాయ కార్యాలయంలో డివిజన్ స్థాయి కెపాజిటీ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా వ్యవసాయాధికారి బి.మోహనరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఈక్రాప్, పంటకోత ప్రయోజనాలు వివిధ రకాల వ్యవసాయ పథకాలు, సీజనల్ రిపోర్టులు పంటలో వచ్చే పలు రకాల పురుగులు, చీడపీడలు మరియు వాటి నివారణ పద్ధతులు తదితర అనేక విషయాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో చోడవరం ఏడీఏ వీ.రవీంద్రనాథ్, చోడవరం, బుచ్చియ్యపేట, చీడికాడ, కె.కోటపాడు, దేవరాపల్లి మండలాల వ్యవసాయ అధికారులు, విస్తరణాధికారులు వీఏఏలు, వీఎంఏలు మరియు ఎంపీఈవోలు పాల్గొన్నారు.

## క్లబ్ కెమికల్స్ కంపెనీ కాలుష్యాన్ని నియంత్రించాలని గ్రామస్థుల ఆందోళన



**కశింకోట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

మండలంలోని తేగాడ సమీపంలో గల క్లబ్స్ బయో కెమికల్స్ కంపెనీ నుంచి వాయు కాలుష్యం నీటి కాలుష్యం గ్రామాలలో అలుముకొని ప్రజలకు అనారోగ్యం ప్రభలిస్తుందని గురువారం గంట వానిపాలెం పేరంటాలపాలు గ్రామస్థులు కంపెనీ గేటు వద్ద ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న సిఐ డి.మోహన్ కశింకోట ఎస్సైకస ఏ.ఆదినారాయణ రెడ్డి కంపెని వద్ద ఇటువంటి అవాంఛనాయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.గ్రామస్తులు ఫిర్యాదు మేరకు కాలుష్య నియంత్రణ మండలి అధికారి జి.నాగిరెడ్డి గంటవరపాలెం పేరంటాలపాలెం గ్రామాలను సందర్శించి కాలుష్యాన్ని పరిశీలించారు.ఫిర్యాదుదారులు సూచన మేరకు గ్రామాలలో నీటి శాంపిల్స్ అన్ని తీసుకున్నారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ నీటి శాంపిల్స్‌లను లేబలకు పంపిస్తామని తెలిపారు.రిపోర్టు వచ్చిన అనంతరంపై అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు.తగతంలో కూడా ఈ కంపెనీపై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. దీనిపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కాలుష్యం ఉంటే చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఆందోళనకారులు కోన శ్రీను ఆరిగా రామకృష్ణ, గంధం రామకృష్ణ,వజ్రం నాగశ్రీను ఎంపి రాజు సేనాపతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత ఊరేగింపు నిమజ్జనం

**కశింకోట,అక్టోబర్ 26, ప్రభాతవార్త**



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన కశింకోట గ్రామంలో శివాలయం పీఠం ఆధ్వర్యంలో దుర్గామాతను ప్రతిష్టించగా బుధవారం అమ్మవారి నిమజ్జ నోత్సవం ఘనంగా నిర్వహించారు. డీజే పాటలటో,యువతీ యువకుల నృత్యాలతో, చిన్నారుల కోలాటాలతో గ్రామవీధుల గుండా దుర్తమాత ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం శారదా నదిలో నిమజ్జనం చేసారు. మండల మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపి కృష్ణ,టీడీపీ యువజన నాయకులు కాంద్రేగుల సతీష్,మళ్ల జోగరావు,నక్క నూక సత్తి,నిమ్మదల సత్తిబాబు,ఆళ్ల రాము,రాము,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు విద్య,వైద్యం అందించడమే సీఎం లక్ష్యం

### రావణాపల్లి 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

**కొయ్యూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



రాష్ట్రంలోని అర్హులైన ప్రతీఒక్కరికీ విద్య,వైద్యం అందాలన్నదే సిఎం జగన్ లక్ష్యమని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. రావణాపల్లి గ్రామ సచివాలయంలో గురువారం ఆమె జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్‌శాఖ ఏర్పాటుచేసిన స్టాల్‌ను ఆమె పరిశీలించారు. అక్కడికొచ్చిన రోగులతో మాట్లాడి అందుతున్న వైద్యతీరును ఆరా తీసారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి మాట్లాడుతూ-ప్రజలకు ఉచితంగా ఇంత ఉన్నతవైద్యం అందించాలన్న ఆలోచన గతంలో ఏ ప్రభుత్వం చేయలేదన్నారు. చిన్నపాటి రోగానికికూడా రుసుము చెల్లించాల్సిన దుస్థితి ఉండేదన్నారు. కానినేడు గ్రామంలోని ప్రజలచెంతకు వైద్యనిపుణులువచ్చి 18రకాల వైద్యపరీక్షలు ఉచితంగాచేసి, ఉచితంగా మందులు ఇచ్చే కార్యక్రమానికి వైసిపిప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. మరింతవైద్యం అవసరమైన రోగులను ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు రిఫర్‌చేసి ప్రభుత్వం వైద్యంచేయిస్తుందని,ఆ సమయంలో ప్రభుత్వమే ఆరోగ్యఆసరా కింద రోజువారి భత్యాన్ని కూడా చెల్లిస్తుందని ఎమ్మెల్యే వివరించారు. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రతీఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని కోరారు. బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారాన్ని తీసుకో వాలని సూచించారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకుంటే సుఖవంతమైన ప్రసవాలు జరుగుతాయని, తల్లీబిడ్డా ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఇటువంటి మహత్తర కార్యక్రమాలపై కూడా ప్రతిపక్షాలు విమర్శలుచేయడం సిగ్గుచేటన్నారు. ఇంతకాలం పాలించిననేతలు ఇటువంటి కార్యక్రమాన్ని ఎందుకు చేపట్టలేకపోయారని ఆమె నిలదీసారు. రావణాపల్లిసర్పంచ్ కాకూరులక్ష్మి, ఎంపిపి బడుగురమేష్, వైస్‌ఎంపిపిలు అప్పనవెంకటరమణ, అంబటినూకాలమ్మ, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, చింతపల్లిఎఎంసిఛైర్మన్ జైతిరాజులమ్మ, బిసిడైరెక్టర్ గాడినాగమణి, మండల సచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, పిఎసిఎస్‌ఛైర్మన్ సుమర్లసూరిబాబు, సర్పంచ్‌లఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, సర్పంచులు జంపారాజకుమారి, దడాలరమేష్, రాజు, సుర్లచంద్రరావు, నేమానినూకాలమ్మ, చిన్నారావు, ఎంపిటిసిలు సిహెచ్‌మల్లేశ్వరి, నూకరత్నం, జిల్లాఎగ్జిక్యూటివ్‌మెంబర్లు నీలాపుసూరిబాబు, రీమెలగంగాధర్, మహిళాఅధ్యక్షులు సిహెచ్.సావిత్రి, సీనియర్‌నేతలు గాడిసత్యనారాయణ, గజ్జయదొర, అచ్యుత్, శేఖర్, రామరాజు, వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ గాడిఅచ్చిరాజు, అల్లాడనగేష్, అలాగే మండల స్థాయిఅధికారులు, సచివాలయసిబ్బంది, వైద్యసిబ్బంది, అంగనవాడికార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పొమ్మనలేక 'పొగ'బెడుతున్నారు..!

### స్వపార్టీ నేతల తీరుపై ఎఎంసి ఛైర్మన్, వైసిపి నేత రాజులమ్మ ఆగ్రహం



**కొయ్యూరు, అక్టోబర్26, ప్రభాతవార్త**

వైసిపిలోని కొంతమందినేతలతీరు తనను బయటకు పొమమ్మలేక పొగబెడుతున్నట్టుందని చింతపల్లి ఎఎంసిఛైర్మన్ జైతిరాజులమ్మ గురువారం ఆగ్రహం వ్యక్తం చేసారు. గురువారం ఆమె సోషల్‌మీడియా వేదికగా వాట్సాప్ గ్రూపుల్లో ఆడియో క్లిప్పింగ్‌లతో తన ఆవేదనను ఇలావెల్లగక్కారు. మండలంలోని రావణాపల్లి గ్రామసచివాలయంలో నిర్వహించిన జగనన్నఆరోగ్యసురక్ష, అలాగే వెలగలపాలెంలో నిర్వహించిన క్రీ.శే.గొడ్డేటిదేముడు ఎనిమిదోవర్ధంతిలోనూ తాను పాల్గొన్నప్పటికీ మీడియాకు విడుదల చేసిన ప్రకటనల్లో మాత్రం తనపేరును చేర్చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తన సొంత పంచాయితీ రావణాపల్లిలో నిర్వహించిన సురక్షలో తాను పాల్గొన్నప్పటికీ తన పేరులేకపోవడం ఏమిటని, తనపై ఎందుకీ వివక్ష?అంటూ ఆవేదన వ్యక్తం చేసారు. నిన్నకాక మొన్న వచ్చిననేతలే ఎక్కువైపోయారా? తాను ఏమీకానా?అంటూ ప్రశ్నించారు. ప్రస్తుతం వైసిపిఅధికారంలో ఉందికాబట్టి కొంతమంది నేతలు పార్టీలో ఉన్నారని, రేపోమాపో వారు జంప్ అయిపోతారని, కాని తానుమాత్రం జీవితాంతం జగనన్నకోసమే బతుకుతానని, జగనన్నపార్టీలోనే ఉంటానని స్పష్టంచేసారు. తన పంచాయితీలో జరిగే కార్యక్రమాలకు తనకు సమాచారమివ్వకపోవడం, తాను పాల్గొన్న కార్యక్ర మాల్లో కూడా తనపేరును వాడకపోవడం చూస్తుంటే తనపై వివక్ష చూపిస్తున్నట్టు వ్యక్తమవుతుందని, దీనిపై నేతలు తనకు సమాధానంచెప్పాలని, లేకపోతే తాను ఎంతవరకైనా తెగిస్తానని రాజులమ్మ హెచ్చరించారు. కాగా అటుపై వైసిపినేతలు మీడియాప్రకటనలో రాజులమ్మపేరును చేర్చినప్పటికీ ఆమె చల్లబడలేదు.

## దేముడు..బడుగు,బలహీన వర్గాల్లో 'దేవుడు'!

### 8వ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

**కొయ్యూరు, అక్టోబర్26, ప్రభాతవార్త**



సిపిఐ దివంగతనేత, చింతపల్లి మాజీ ఎమ్మెల్యే కా.గొడ్డేటిదేముడు బడుగు, బలహీనవర్గాలవారికి నిజంగా దేవుడు'అంటూ పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అభివర్ణించారు. గురువారం మండలంలోని వెలగపాలెంలో దివంగత మాజీఎమ్మెల్యే సిపిఐ నేత కా.గొడ్డేటిదేముడు ఎనిమిదోవర్ధంతి వేడుకలను ఆయన తనయ, ప్రస్తుత అరకుపార్లమెంటు సభ్యురాలు గొడ్డేటిమాధవి, శివప్రసాద్ దంపతుల నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపిపి బడుగు రమేష్, జెడ్పీటిసి వారా నూకరాజు, చింతపల్లిఎఎంసిఛైర్మన్ రాజులమ్మ, వైస్‌ఎంపిపి అప్పనవెంకటరమణ, వైసిపి మండలాధ్యక్షుడు జల్లిబాబులు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, గాడిసత్యనారాయణ, సచివాలయకన్వీనర్ బండిసుధాకర్, నీలాపుసూరిబాబు, రీమెల గంగాధర్ పలువురు వైసిపిసర్పంచులు సుర్లచంద్రరావు, పొట్టికభవాని, వెంకటలక్ష్మి, నేమాని నూకాలమ్మ తదితరులు, ఎంపిటిసిలు బిడిజనఅప్పారావు, సోమ గాంధీ తదితరులు, వివిధకార్పోరేషన్ల ఛైర్మన్లు హాజరై కా.దేముడు చిత్రపటానికి, శరభన్నపాలెంలోని విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అంతేగాక వెలగలపాలెంలోని గొడ్డేటిదేముడు మెమోరియల్‌పార్కు ఆవరణలో స్వాతంత్ర్యసమరయోధులు గాంగంటందొర, మల్లుదొర, మర్రికామయ్య విగ్రహాలను ఆవిష్కరించారు. అతిధులందరికీ జ్ఞాపికలు అందజేసి, 'కను'విందు చేసారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి మాట్లాడుతూ-కా.దేముడు ఆశయాలను సాదిద్దామని ప్రతినబూనారు. రెండుదఫాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన గొడ్డేటిదేముడు బడుగుబలహీన వర్గాలప్రజల అభ్యున్నతికై ఎంతోశ్రమించారని కొనియాడారు. ఏజన్సీలో గిరిజనులహక్కులకోసం, కొండపోడుపట్టాలకోసం, పనికిఆహారపథకంకోసం కా.దేముడు చేసిన పోరాటాలు శ్లాఘనీయమన్నారు. దేముడు ఆశయాలను నేడు వైసిపిప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ట్రైకార్‌డైరెక్టర్ సుమర్లసరస్వతి, సుర్లలోవరాజు, పిఎసిఎస్‌ఛైర్మన్ సుమర్లసూరిబాబు, సడ్డాసావిత్రి, గజ్జయదొర, పొట్టికపోతురాజు, నర్సిక్రిష్ణ, నర్సికిరణ్,శేఖర్, రామరాజు, గాడిఅచ్చిరాజు,పెట్లగాంధీ, అల్లాడ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

### కా.గొడ్డేటి దేముడికి ప్రముఖుల ఘన నివాళి

దివంగత మాజీఎమ్మెల్యే, సిపిఐనేత కా.గొడ్డేటిదేముడు ఎనిమిదోవర్ధంతి వేడుకలను దేముడు కుమార్తె అరకుపార్లమెంటుసభ్యురాలు గొడ్డేటిమాధవి, శివప్రసాద్ దంపతుల ఆహ్వానం మేరకు ప్రము ఖులు గురువారం వెలగలపాలెం విచ్చేసి కా.దేముడు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పిం చారు. జిల్లాపరిషత్‌ఛైర్మన్ జల్లిపల్లిసుభద్ర, అలాగే అనంతగిరి, అరకు, హకుంపేట, రంపచోడవరం, రాజవొమ్మంగి,మారేడుమిల్లి తదితర మండలాలకు చెందిన జెడ్పీటిసిలు, ఎంపిపిలు, తదితర నేతలు విచ్చేసి ఘనంగా నివాళులర్పించి, కా.దేముడు ప్రజలకుచేసిన సేవలను స్మరించుకున్నారు.

## చింతూరు ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన పివో

**చింతూరు ,అక్టోబర్ 26 , ప్రభాతవార్త:**



చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య గురువారం చింతూరు ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యాధికారుల రిజిస్టర్లు, రికార్డులు తనిఖీ చేశారు.ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి రోగులతో నేరుమాట్లాడిన పివో వారికి అందుతున్న వైద్యసేవల పట్ల రోగులు సంతృప్తిగా ఉన్నారా లేదా అనే అంశాన్ని ఆయనే రోగులను స్వయంగా అడిగి తెలుసు కున్నారు. డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించారు. అక్కడ వైద్యసేవలు పొందుతున్న రోగులను వైద్యసేవల గుంరించి వాకబుచేశారు.ఆసుపత్రిలోని మందుల విభాగం,పిల్లల విభాగం, జనరల్ వార్డు, ఆపరేషన్ థియేటర్లు, ల్యాబ్‌లను పరిశీలించారు. రక్తపరీక్షలు ఏఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు.పరీక్షలకు సంబం ధించిన కిట్లు అందుబాటులో ఉన్నాయా? లేదా? మందులు అందుబాటులో ఉన్నావి? లేనిది అడిగి తెలుసుకున్నారు.అనంతరం డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో పుల్లయ్య, మిగతా వైద్యాధికారులతో మాట్లాడిన ఆయన రోగులకు వైద్యసేవలు సకాలంలో అందేలా చూడాలని కోరారు. ఆసుపత్రిలో వైద్యసేవల పట్ల పివో సంతృప్తి వ్యక్తం చేశారు.

## అప్పన్న ఆలయంలో అపచారం

### -ప్రాంగణంలోకి శునకం ప్రవేశం

**సింహాచలం, ప్రభాతవార్త:**



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మీనృసింహస్వామివారి ఆలయంలో గురువారం ఉదయం అపచారం చోటుచేసుకుంది. ఉదయం గం. 7 నుంచి 7.30 గంటల మధ్య ఆలయ ప్రాంగణంలోకి భక్తులతో పాటు శునకం ప్రవేశించింది. దీంతో రెండు గంటలపాటు భక్తులకు దర్శనాలను అధికారులు నిలిపివేశారు. నీలాద్రి గుమ్మం వరకు శునకం ప్రవేశించిందని భక్తులు అంటున్నారు. ఆలయంలో అర్చక వర్గాలు, సిబ్బంది సంప్రోక్షణ చేపట్టారు. సిబ్బంది నిర్లక్ష్యం వల్లే వీధికుక్క ఆలయంలోకి వచ్చిందని భక్తులు ఆరోపిస్తున్నారు.

## గోదావరి వరద నీటిలో మళ్లీ మునిగిన గండి పోచమ్మ ఆలయం

### -ఈ ఏడాది దసరా ఉత్సవాలకు నోచుకోని వైనం- మేడిగడ్డ ప్రభావంతో మరోసారి మునక



**చింతూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

దేవిపట్నం మండలంలో గోదావరి నదిలో కొలువై ఉన్న గండిపోశమ్మ అమ్మవారి ఆలయం మరో సారి వరదనీటిలో మునిగి పోయింది. ఈ ఏడాది దసర ఉత్సవాలు కూడా నిర్వహించే వీలులేకుండా పోయింది.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా బ్యాక్ వాటర్ ప్రభావంతో గత నాలుగు నెలలుగా ఈ ఆలయం నీటమునిగే ఉంది.గత 20 రోజుల క్రితం వరద తాకిడి తగ్గటంతో అమ్మవారి ఆలయాన్ని శుభ్రం చేసి పూజలు నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్న సమయంలో మరో సారి మేడిగడ్డ వరదనీటి ప్రభావంతో ఆలయం మునిగిపోయింది. పూజకార్యక్రమాలు నిర్వహించటానికి వీలులేకుండా పోయింది.ఈనెల 21 ఆకస్మాత్తుగా మేడిగడ్డ (లక్ష్మిబ్యారేజ్) వద్ద 15 నుంచి 20 పిల్లర్‌ల మధ్య ఆరు మరియు 8 బ్లాకుల్లో పిల్లర్లు కుంగిపోవటం అందరికి తెలిసిన విషయమే.దాంతో రంగంలోకి దిగిన ఉన్నతాధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా దాదాపు 10టియంసి నీటిని దిగువకు విడుదల చేశారు.దాని ప్రభావంతో గోదావరిలో నీటి ప్రవాహం కాస్త పెరగటంతో పాటు దిగువ ప్రాంతాల్లో ఆ నీటి ప్రభావం కనిపించింది. వరద నీటి ప్రభావంతో అమ్మవారి ఆలయంతో పాటు ఇవో కార్యాలయం,భక్తుల క్యూలైన్లు,ఆలయ పరిసరాలు అన్ని నీటిమునిగాయి.ఈనెల 23 ముందు కాస్త వరద తగ్గుముఖం పట్టడంతో ఆలయం బయటపడింది.దాంతో అధికారులు ఆలయాన్ని శుభ్రం చేయించి దసర ఉత్సవాలతో పాటు భక్తులకు దర్శనం చేసుకునే అవకాశం కల్పించాలని ఏర్పాట్లు చేస్తుండగా ఆకస్మిక వరద కారణంగా 23 తేదీ నుంచి మళ్లీ ఆలయం వరద నీటిలో మునిగి పోయింది. డి.రావిలంక నుండి దండంగి గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బి రహదారిపై సైతం నీరుచేరింది.సీతానాగరం వైపు రాకపోకలు నిలిచిపోయాయి.సీతపల్లి వాగుకు సైతం వరద పోటెత్తింది. అలానే కూనవరం వద్ద గోదావరి నదిలో ఇసుక తిన్నెలు కనిపించే ప్రాంతంలో కూనవరం-రుద్రంకోట గ్రామాల మధ్య ఇసుక తిన్నెలు మునిగిపోయాయి. అలానే ఆ వరద ప్రభావంతో పోలవరం వద్ద బ్యాక్ వాటర్ సైతం కొంతమేర పెరగటంతో దేవిపట్నం మండలంలోని గండిపోశమ్మ ఆలయంలోకి నీరు చేరింది.దాంతో అమ్మవారి దర్శనానికి అవకాశం లేకుండా పోయింది.ప్రస్తుతం అమ్మవారి ఆలయం సగభాగం నీటిమునిగిన దృశ్యాన్ని ఫోటోలో చూడవచ్చు. ఇది గండిపోచమ్మ ఆలయం వద్ద తాజా పరిస్థితి.

## కాఫీ కొనుగోలు లక్ష్యాన్ని సాధించేలా చర్యలు

### - దళారీలను నమ్మి మోసపోవద్దు- గిరిజన కాఫీ రైతుల గ్రామాల్లో జిసిసి డిఎం పర్యటన

### - గిరిజన కాఫీ రైతులకు జిసిసి డిఎం సింహాచలం పిలుపు

**పాడేరు,అక్టోబర్26,ప్రభాతవార్త:**



గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్‌కుమార్ ఆదేశాలు మేరకు ఈఏడాది కూడా కాఫీ కొనుగోళ్ల లక్ష్యాన్ని సాధించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని అయితే గిరిజన కాఫీ రైతులు దళారీలను ఆశ్రయించి మోసపోకుండా జిసిసికే కాఫీని విక్రయించాలని జిసిసి పాడేరు డివిజనల్ మేనేజర్ డి.సింహాచలం విజ్ఞాప్తి చేసారు.జిసిసి ఎండి ఖదేశాలు మేరకు గిరిజన కాఫీ రైతులు గ్రామాలైన దొడ్డిపల్లి, లాడాపు ట్టు, ఎర్రగుప్ప, కోడిగుడ్లు, మోదాపల్లి, దిగువమోదా పల్లి,మినుములూరు,డిప్పలగొందూరు గిరిజన గ్రామాల్లో గురువారం జిసిసి డిఎం సింహాచలం జిసిసి సిబ్బందితో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కాఫీ రైతులను డిఎం కలిసి ఈ ఏడాది ఎఫెక్స్ కమిటీ నిర్ణయించిన పార్చ్‌మెంట్ కాఫీ కేజీ ధర 280 రూపాయలు,చెర్రీ కాఫీ కేజీ ధర 145 రూపాయలు ప్రభుత్వం ధర నిర్ణయించిందని కావునా కాఫీ రైతులు దళారీలను ఆశ్రయించకుండా జిసిసి కే విక్రయించి గిట్టుబాటు ధరను రైతులు పొందాలని డిఎం సింహాచలం రైతులను కోరారు.గత ఏడాది జిసిసి పార్చ్‌మెంట్ కాఫీని కేజీ 270 రూపాయలకు,చెర్రీ కాఫీని కేజీ 135 నుంచి 140 రూపాయలకు కొనుగోలు చేసామని అయితే ఈఏడాది ప్రభుత్వం అపెక్స్ కమిటీ పార్చ్‌మెంట్ కాఫీ ధర కేజీ 280 రూపాయలు,చెర్రీ కాఫీ కేజీ 145 రూపాయలు ధర నిర్ణయించినట్టు డిఎం సింమాచలం రైతులకు వివరించారు.ఈ ఏడాది పాడేరు డివిజన్ పరిధిలో పార్చ్‌మెంట్ కాఫీ 490 మెట్రిక్ టన్నులు,చెర్రీ కాఫీ 340 మెట్రిక్ టన్నులు నాణ్యమైన కాఫీని కొనుగోళు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని డిఎం సింహాచలం తెలిపారు.గత ఏడాది పార్చ్‌మెంట్ కాఫీ439 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి లక్ష్యాన్ని సాదించామని ఈఏడాది లక్ష్యాన్ని సాదించడానికి చర్యలు తీసుకుంటున్నామని గిరిజన కాఫీ రైతులు ఈ అవకావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎం సింహాచలం పిలుపునిచ్చారు.

## ఉమ్మడి విశాఖ జెడ్పీ సీఇవోగా పోలినాయుడు

**విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి**

ఉమ్మడి విశాఖ జెడ్పీ సీఇవోగా ఎం.పోలినాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు జిల్లా పరిషత్ కారా ్యలయంలో పలువురు అధికార్లు ఆయనకు అభినందనలు తెలియజేశారు. విశాఖ ఉమ్మడి జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ఫాస్ట్రాక్ నుంచి వీవైబీ పార్టీవేర్ వాచ్ ఆవిష్కరణ

**అల్లిపురం,అక్టోబర్ 26, ప్రభాతవార్త**

భారతదేశపు ఐకానిక్ యూత్ బ్రాండ్ ఫాస్ట్రాక్ ఇటీవల యువతుల కోసం ప్రత్యేకంగా ఒక సబ్ బ్రాండ్ అయిన వీవైబీ ని ప్రారంభించింది చిక్ స్టెలిష్, వినూత్నమైన వీవైబీ ట్రెండ్‌లు తాజా డిజైన ల ప్రపంచాన్ని ఆస్వాదించే ఫ్యాషన్ వాదులకు అంకితం చేయబడింది ప్రస్తుత ఫాస్ట్ ఫ్యాసన్ ప్రాధాన్యతలపై దృష్టి సారించి వీవైబీ బై ఫాస్ట్రాక్ అన్ని రకాల పార్టీల కోసం అందాన్ని మెరుగుపరిచే అద్భుతమైన విలువైన పీస్‌ల కోసం వెతుకుతున్న వారికి అందిస్తుంది. మొదటి కలెక్షన్ డ్రాప్‌లో 71 ఉత్కంఠభరితమైన డిజైన్‌లు ఉన్నాయి.

ఆసక్తికరమైన డయల్ ఆకారాల శ్రేణితో బ్రాండ్ ప్రతి మూడ్ క్షణానికి వాచ్ ఉండేలా చేస్తుంది. అన్నింటికంటే అగ్రగామిగా ఈ వాచీలు సరసమైన ధరలో 1250/- రూ. 2960/-మధ్య లభిస్తాయి వీవైబీ విడుదలతో ఫాస్ట్రాక్ తన ఫోర్టుపోలియోను కొత్త డిజైన్లతో విస్తరింపజేస్తుంది.ఇది ఫ్యాషన్ ఫార్వర్డ్ యువతుల కోసం బ్లింగ్ టచ్ కలిగి ఉంది. వారి స్వేచ్ఛా స్ఫూర్తిఓ కూడిన పార్టీ వెబ్ ను అత్యంత విశ్వాసంతో ప్రదర్శించేలా వారిని ప్రోత్సహిస్తుంది.

ప్రభాత వార్త
**రిపోర్టర్లు కావలెను**
విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.
**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**
— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన
**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**
అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి
అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 31-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.
'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## అలరించిన సినీ సంగీత విభావరి

**జగదాంబ, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**



సంగీత స్రవంతి, విశాఖ సంగీత్ సాగర్, శంఖారావం సంయుక్త ఆధ్వర్యంలో...త్రీస్టార్‌సుస్వరాలు సమర్పణలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అందరిని అలరించింది. ముందుగా షోషల్ మీడియా రాష్ట్రచైర్మన్ సన్‌మూర్తి, వెంకటేష్ మాష్టారు,పి.శ్యామ్‌సుందర్, ఫణిస్వామి, బొట్టానాగేశ్వరరావు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంగీత విభావరిలో పి.శ్యామ్‌సుందర్, కందర్పరాధ, మనుపల్లా,జె. శ్రీదేవి,గంటి నాగేశ్వరరావు,నాగులపల్లి వెంకటేశ్వరరావు, జగదీష్‌కుమార్,రామ్మోహన్ , రాజారావు తదితరులు సినీ గీతాలను మధురంగా ఆలపించారు.

## ఈస్ట్‌కోస్ట్ రైల్వే నౌపడ-గుణుపూర్ సెక్షన్‌ను తనిఖీ చేసిన జిఎం, డిఆర్ఎం

**జగదాంబ, అక్టోబర్ 26,ప్రభాతవార్త**



జిఎం ఈస్ట్‌కోస్ట్‌రైల్వే నౌపద- గుణుపూర్‌సెక్షన్‌ను గురువారం తనిఖీ చేసారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే జనరల్‌మేనేజర్ మనోజ్‌శర్మతోపాటు డిఆర్ఎం వాల్తేరు సౌరభ్‌ప్రసాద్, ఇకార్ హెడ్‌క్వార్టర్స్, డివిజన్ సీనియర్ అధికారులు నౌపడ- గుణపూర్‌సెక్షన్ స్టేషన్లను తనిఖీచేసారు. వివిధ అభివృద్ధి కార్యకలాపాల పురోగతిని సమీక్షించారు. మౌలిక సదుపాయాలు, రైల్వే సైకర్యాలు, ప్రయాణికుల సౌకర్యాలు మరియు సేవల అభివృద్ధిని సమీక్షించేందుకు తనిఖీ కేంద్రీకరించబడింది. మనోజ్‌శర్మ పర్లాకమిడి స్టేషన్‌ను తనిఖీచేసారు. ఇక్కడ స్టేషన్‌లో జరుగుతున్న పలు సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. కొత్త స్టేషన్ భవనంలో సౌకర్యాలు, సౌకర్యాల పెరుగుదల, ఫ్లాట్‌ఫారమ్ పనులు, సరు క్యులేటింగ్ ఏరియా అభివృద్ధి తదితర అంశాలపై ఆయన అధికారులతో విస్త్రతంగా చర్చలు జరిపారు. ఆయన తనిఖీల్లోమౌలిక వసతుల పరిస్థితి. పురోగతిని అంచనా వేయడంతోపాటు స్టేషన్‌లో జరుగుతున్న పనులను సమీక్షించారు.ఇంకా జిఎం ఈస్ట్‌కోస్ట్ రైల్వే గుణుపూర్ రైల్వేస్టేషన్‌ను తనిఖీచేసారు. ఈ తనిఖీ సందర్భంగా రాబోయే ప్రయాణికుల సౌకర్యాలు, ప్రజల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలపై దృష్టి సారించాలని సూచిస్తూ, ఈ సౌకర్యాల మెరుగుదలగురించి ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు జిఎం మనోజ్ శర్మ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులతో సంభాషించారు. వారి అవసరాలపై అభిప్రాయాన్ని తీసుకున్నారు. విభాగంలోని పనుల పురోగతిని తెలియచేసారు, వారు లేవనెత్తిన సమస్యలను పరిశీలిస్తారని హామీ ఇచ్చారని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, వరిష్ట మండల వాణిజ్య ప్రభాంధకం సీనియర్ త్రిపాఠి తెలిపారు.

## ఎపి హౌసింగ్ కార్పొరేషన్ ఎండి లక్ష్మీషాకు యాక్మీ సంస్థ అభినందనలు

**జగదాంబ, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



యాక్మీ సాంస్కృతిక సంగీత సంస్థ వ్యవస్థాపకుడు ప్రతాప్‌కుమార్,ఆయన కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండిగా నియమించబడిన గత జివిఎంసి కమిషనర్ డాక్టర్ లక్ష్మీషాను గురువారం విజయవాడ కార్యాలయంలోని ఛాంబర్‌లో ఆయనను మర్యాదపూర్వకంగా పుష ్పగుచ్చంలు ఇచ్చి సత్కరించారు.

## జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ కార్యక్రమం

**ఆరిలోవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

ప్రతిభావంతులైన కాళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, చిత్రబృందం అచంచలమైన అంకితభావంతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడంలో జీ తెలుగు తిరుగులేని ఎదుగుదల కొనసాగుతోందని, జీ తెలుగు కుటుంబ అవార్డులను ప్రదానం చేయడం ద్వారా అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులను ప్రోత్సహిస్తుందని ప్రతి ఏటా వైభవంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం మరింత ఘనంగా జరిగిందని మీడియా ప్రతినిధి తెలపారు. జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2023 వెండితెర, బుల్లితెర తారల తలుకులతో వైభవంగా సాగిన కుటుంబ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 29 సాయంత్రం 6గంటలకు ప్రారంభంకానుందని తెలిపారు. కార్యక్రమానికి యాంకర్స్ ని శ్యామల వ్యాఖ్యాతలుగా వ్యవహారించారని, కార్యక్రమంలో నాని, రామ్‌గోపాల్‌వర్మ, సంయుక్తా మీనన్, రేణుదేశాయ్ , అనిల్ రావిపూడి, తరుణ్ భాస్కర్, అనంత్ శ్రీరామ్, సుమ, రాజీవ్ కనకాల, రఘు బాబు, పాయల్ రాజ్పుత్, కావ్యకళ్యాణ్ రామ్, అనసూయ, తదితరులు హాజరయ్యారన్నారు.

## మధుమేహం రోగుల కోసం డాక్టర్ రెడ్డీస్ సెలెవిడా వెల్‌నెస్

**అల్లిపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

గ్లోబల్ ఫార్మాస్యూటికల్ కంపెనీ డాక ్టర్ రెడ్డీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ నేడు తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ స్వాస్ వెల్‌నెస్ లిమిటెడ ద్వారా మధుమేహ రోగుల కోసం తన మొదటి డైరెక్ట ్ టు కన్స్యూమర్ ఇ కామర్స్ వెబ్‌సైట్ సెలెవిడా వెల్‌నెస్ ప్రారంభించామని ప్రకటించింది. టైప్ 2 దయాబెటిక్ ప్రీ దయాబెటిక్ వ్యక్తుల కోసం వ్యక్తిగతీకరించిన దయాబెటిక్ సంరక్షణ అందించేందుకు సెలెవిడా వెల్‌నెస్ ఒన్ స్టాప్ పరిష్కారంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుందని ఎం వి బ్రాండెడ్ మార్కెట్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమణ చెప్పారు. దయాబెటిక్ రోగి రోజువారీ పోషకాహార అవసరాన్ని చూసుకునే మరియు అదే సమయంలో రోజులో మొత్తం పూర్తి సందర్భనికి గతిన ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను అందించేందుకు వెబ్‌సైట్ సెలెవిడా శ్రేణి ఉత్పత్తులను అలాగే ఇతర థర్డ్ పార్టీ బ్రాండ్‌లు అంటే అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రి భోజనం స్నాక్స్ పానీయాలు భోజనేం రీప్లేస్‌మెంట్ మొదులైన వాటిని హోస్ట్ చేస్తుందన్నారు. ఉత్పత్తులు వాటి పోషక కూర్పుపై కఠోరమైన శ్రద్ధతో కూడిన ఎంపిక ప్రక్రియ తర్వాత ప్లాట్‌ఫారమ్‌లో అందుబాటులో ఉంచుతారని వుబ్‌సైట్ పేర్కొన్న ఉత్పత్తులను ప్రస్తుతం భారతదేశం వ్యాప్తంగా 18,000 కన్నా ఎక్కువ పిన్ కోడ్‌లకు సేవలు అందించనున్నామని చెప్పారు.

## ఫాస్ట్రాక్ నుంచి వీవైబీ పార్టీవేర్ వాచ్ ఆవిష్కరణ

**అల్లిపురం,అక్టోబర్ 26, ప్రభాతవార్త**

భారతదేశపు ఐకానిక్ యూత్ బ్రాండ్ ఫ్యాస్టక్ ఇటీవల యువతుల కోసం ప్రత్యేకంగా ఒక సబ్ బ్రాండ్ అయిన వీవైబీ ని ప్రారంభించింది చిక్ స్టైలిష్, వినూత్నమైన వీవైబీ ట్రెండ్‌లు తాజా డిజైన ల ప్రపంచాన్ని ఆస్వాదించే ఫ్యాషన్ వాదులకు అంకితం చేయబడింది ప్రస్తుత ఫాస్ట్ ఫ్యాసన్ ప్రాధాన్యతలపై దృష్టి సారించి వీవైబీ బై ఫాస్ట్రాక్ అన్ని రకాల పార్టీల కోసం అందాన్ని మెరుగుపరిచే అద్భుతమైన విలువైన పీస్‌ల కోసం వెతుకుతున్న వారికి అందిస్తుంది. మొదటి కలెక్షన్ డ్రాప్‌లో 71 ఉత్కంఠభరితమైన డిజైన్‌లు ఉన్నాయి.ఆసక్తికరమైన దయల్ ఆకారాల శ్రేణితో బ్రాండ్ ప్రతి మూడ్ క్షణానికి వాచ్ ఉండేలా చేస్తుంది అన్నింటికంటే అగ్రగామిగా ఈ వాచీలు సరసమైన ధరలో 1250/- రూ. 2960/-మధ్య లభిస్తాయి వీవైబీ విడుదలతో ఫాస్ట్రాక్ తన ఫోర్టుపోలియోను కొత్త డిజైన్లతో విస్తరింపజేస్తుంది.ఇది ఫ్యాషన్ ఫార ్వర్ట్ యువతుల కోసం బ్లింగ్ టచ్ కలిగి ఉంది. వారి స్వేచ్ఛా స్ఫూర్తిఓ కూడిన పార్టీ వెబ్ ను అత్యంత విశ్వాసంతో ప్రదర్శించేలా వారిని ప్రోత్సహిస్తుంది.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అచ్చుతాపురం, అనకాపల్లి టౌన్, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 31-10-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


## 9వ తేదీ అనకాపల్లి బహిరంగ సభ

# ఎన్నికల శంఖారావం కావాలి

### -వచ్చే ఎన్నికల తొలి విజయానికి అనకాపల్లి నుంచి నాంది

### -నియోజకవర్గ స్థాయి సమావేశంలో మంత్రి అమర్నాథ్ పిలుపు

**విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా 26వ తేదీ నుంచి ప్రారంభమైన తొలి విడత సామాజిక న్యాయ బస్సు యాత్ర నవంబర్ 9వ తేదీన అనకాపల్లి నియోజకవర్గంలో ముగియనుందని ఆ రోజు అనకాపల్లిలో నిర్వహించనున్న బహిరంగ సభ వచ్చే ఎన్నికలకు శంఖారావం కావాలని ఇక్కడి నుంచే వైసీపీ తొలి విజయం నమోదు చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు. అనకాపల్లి నియోజకవర్గం స్థాయి పార్టీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఈ బస్సు యాత్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని చెప్పారు. డిసెంబర్ 31వ తేదీ నాటికి 175 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర పూర్తి కావాలని లక్ష ్యంగా నిర్ణయించినట్లు చెప్పారు. మొదటి విడత బస్సు యాత్ర ముగింపు సభ అనకాపల్లిలో కావాలని పట్టుబట్టి ఏర్పానటు చేసుకున్నామని కాబట్టి పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి ఈసభను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. గడిచిన నాలుగన్నర సంవత్సరాలు ఒక ఎత్తు ఈ ఆరు నెలలు జలపాల్సింది మరొక ఎత్తు అని అమర్నాధ్ చెబుతూ 9వ తేదీన అనకాపల్లిలో జరిగే సభ గడిచిన సబలన్నిటికన్నా విజయవంతం కావాలని విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి నియోజకవర్గం పార్టీ శ్రేణుల నిబద్ధత పట్టుదల తనకు తెలియనిది కాదని పార్టీ కోసం నిరంతరం శ్రమించే వీరు ఈ సభ విజయవంతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తారని నమ్మకం తనకు ఉందని అమర్నాధ్ అన్నారు. 9వ తేదీ మధ్యాహ్నం రెండున్నర గంటలకు బస్సు యాత్ర అనకాపల్లికి చేరుకుంటుందని మూడు గంటలకు సభా ప్రాంగణానికి వస్తుందని అని చెప్పారు. ఈసభలో ఉత్తరాంధ్రకు చెందిన మంత్రులు ముఖ్యనాయకులు కోఆర్డినేటర్లు ఈ సమావేశానికి పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యేటట్టు చూడాల దీని వలన పార్టీ విజయలక్ష్యం ఏమిటి అన్నది వారికి అర్థమవుతుందని అన్నారు. ఈసభ విజయవంతం చేయడం ద్వారా ఎన్నికలకు ముందు పార్టీ ఎంత బలంగా ఉంది పార్టీ శ్రేణులు ఎన్నికల కు ముందు పార్టీ ఎంత బలంగా ఉంది పార్టీ శ్రేణులు ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవుతున్నది తెలియజెప్పాల్సిన అవసరం వుందన్నారు.జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని వైసీపీ నినాదంగా మార్చుకుని మందుకు వెళుతుందని అన్నారు. గత ప్రభుత్వాలేవి ఇవ్వని విధంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ వర్గాలకు అందజేస్తుందని చెప్పారు. ఏపీ రాష్ట్ర ఇన్‌ల్యాండ్ వాటర్ వైస్ కార్పొరేషన్ చైర్మన్ దంతులూరి దిలిప్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిదో తేదీన అనకాపల్లిలో జరిగే సభ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి గుర్తుండిపోయేలా నిర్వహించాలని కోరారు. అనకాపల్లి నియోజకవర్గం ప్రజలు మళ్ళీ అమర్నాధ్‌నే గెలిపించుకోవాలన్న సంకల్పంతో ఉన్నారన్నారు. అలాగే 2024 ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవాలన్న లక్ష్యంతో పార్టీ శ్రేణులు పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి పట్టణ వైసీపీ అధ్యక్షులు మందపాటి జానికరామరాజు అధ్యక్షత వహించారు. ఈసమావేశంలో ఎంపీపీ గొర్ల సూరిబాబు, గొల్లవెల్లి శ్రీను, మలసాల కిషోర్ పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో పనులు వెంటనే ప్రారంభించండి

**అనకాపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



ఎంపి నిధులు కోటి నలబై అయిదు లక్షలతో అనకాపల్లి జీవీఎంసీ పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనుల ప్రణాళిక లను సిద్ధం చేసి పార్లమెంట్ సభ్యురాలు డాక ్టర్ సత్యవతి అమ్మని కలిసి వివరిస్తున్న జీవీఎంసీ పబ్లిక్ హెల్త్ అధికారులు పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని పార్లమెంటు సభ్యురాలు కోరారు. శాంతిపార్కు అభివృద్ధి పనులు, బిసి , ఎస్‌సి, హాస్టల్‌లలో స్టాడీ హాల్స్, ఎస్‌సి హాస్టల్‌కు రిపైయిర్స్ త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.అదేవిధంగా విలీన గ్రామం వల్లూరులో నిర్మిస్తున్న మహిళా సాధికార భవనాన్ని త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించడానికి తనకు అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

## డాట్‌ఇన్‌లో గొప్ప ఆఫర్లతో వివిధ ఉత్పత్తులు

**జగదాంబ,అక్టోబర్ 26, ప్రభాతవార్త:**

అమెజాన్ డాట్‌ఇన్‌లో గొప్ప ఆఫర్ల ఉత్పత్తుల అందుబాటులో ఉన్నట్టు ఆ సంస్థప్రతినిధి వెల్లడించారు. అమెజాన్ విత్త శ్రేణి వంటకాల రుచులను అందిస్తుందన్నారు.గృహావసరాల వస్తువు లు మొదలుకొని ప్యాక్ చేసిన ఆహార పదార్థాలు, పానీయాలు, చాక్లెట్లు, ఇట్‌నెస్ సప్లిమెంట్ల్ వరకు ఈ సీజన్‌లో మీరు ఆనందంగా ఉండడానికి అవసరమైనవన్నీ ఇక్కడ లభిస్తాయన్నారు. అలాగే, అతిధులను ఆనందపరిచే విందు అందించడానికి అవసరమైన ప్రతి ఒక్కటి ఇక్కడ లభిస్తుందన్నారు. బేబి, పెట్‌కేర్ ప్రొడక్ట్స్ లేదా హెల్‌తకేర్ అవసరాల సం అమెజాన్‌డాట్ ఇన్‌లో అందుబాటులో ఉన్నాయి అన్నారు. ఈ పండుగ సీజన్‌లో కుటుంబశ్రేయస్సు సౌకర్యం నిర్ధారించడం కోసం ఇది మీకు ఒక వన్‌స్టాప్ గమ్యంగా ఉంటుందని, పండుగ వేడుకల కోసం ప్రతి ఒక్కరి అభిరుచిని సంతృప్తిపరచడం కోసం ప్రతి ఒక్కటీ ఇక్కడ అందుబాటులో ఉంది. వినియోగదారులువారికి ప్రియమైన వారికి అతిగొప్పగా ఆతిధ్యం అందించడం కోసం పేపర్‌బోట్, టాటా, ల్దీరామ్స్ వంటి ప్రముఖ బ్రాండ్ల స్నాక్స, పానీయాలు, రెడీ టు ఈట్ పదార్థాలు కొనుగోలు చేయవచ్చని చెప్పారు.

## పోలీసు ఓపెన్‌హౌస్ ప్రారంభించిన కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

**అనకాపల్లి , అక్టోబర్ 26, ప్రభాతవార్త:**



అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో పోలీసు అమర వీరుల వారోత్సవాలు సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పోలీసుల విధి నిర్వహణలో వినియోగించే ఆయుధాలు వివిధ పరికరాలు నేరస్తులను పట్టుకోవడంలో జాగిలాల పనితనం తదతర అంశాలను విద్యార్థులు ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కొద్ది రోజుల్లో నర్సీపట్నంలో జాగిలాల కెనైన్ ను ఏర్పాటు చేయడం ద్వారా గంజాయి రవాణాను మరింత పటిష్టంగా ఆరికట్టేందుకు వీలవుతుందన్నారు. జిల్లా ఎస్పీ మురళికృష్ణ పోలీసు లు విధి నిర్వహణలో భాగంగా వారు వినియోగించే అతా ్యధునిక ఆయుధాలు వివిధ పరికరాలు క్రైమ్ కేసుల చేధనలో సాంకేతిక పరిజ్ఞానం కమ్యూనికేషన్ వినియోగం పోలీసు జాటిలాలు క్రైమ్ కేసులలో నిందితులను పటుటకోవడం మత్తు పదార్దాలను కనిపెట్టడం బాంబు డిస్పోజల్ పరికరాలు నేరదర ్యప్తు విధానం తదితర విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించాలని విద్యార్థులు పోలీసుల విధినిర్వహనలో వారి కష్టాన్ని శ్రమని అర్థం చేసుకొని వారి నుంచి స్ఫూర్తిని పొంది భవిష్యత్తులో పోలీసులకు అన్ని రకాలుగా సహయ సహకారాలు అందించి పోలీసు శాఖ పట్ల మక్కువ కలిగి పోలీసు విధుల్లో చేరేందుకు ఆసక్తి చూపించాలనే ఉద్దేశంతో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వారోత్సవాలల్లోసమాజ భద్రత దేశ రక్షణకు విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలై జీవీఎంసీ గర్ల్స్ హై స్కూల్ , జీవీఎంసీ మెయిన్ స్కూల్ నారాయణ, భాష్యం, సర్వేపల్లి జూనియర్ కాలేజ్, స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆనందించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గూర్చి మహిళా చట్టాలు ఫోక్సో యాక్ట్ దిశ యాప్ వలన వనగూరే ప్రయోజనాలను వీల్స్ ఆన్ అవేర్నెస్ ద్వారా , సైబర్ క్రైమ్ వలన జరిగే నష్టాలు అరికట్టేందుకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. దిశా బస్ లో బాధిత బాలికను పరీక్షించేందుకు బస్సు ను ప్రదర్శనలో ఉంచి విద్యార్థులకు అవగాహన కల్పించిన అనకాపల్లి దిశా పోలీసులు ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ బి విజయభాస్కర్, ఎస్ బి ఇనస్పెక్టర్ పైడపునాయుడు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు రామకృష్ణారావు సతీష్, అనకాపల్లి, టౌన్ ఎస్ హెచ్ ఓ మోహనరావు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీను, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ వెంకటచిట్టి, ఆదినారాయణ, భవానివరప్రసాదరావు ఢిల్లేశ్వరరావు, స్కూల్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలు గల వారికే ఉద్యోగ అవకాశాలు

### -గీతం హెచ్‌ఆర్ కాన్‌క్లేవ్‌లో పరిశ్రమల నిపుణులు




**విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

కోవిడ్‌తో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక రంగం ఉక్రేన్ రష్యా ముద్ధం తదితర పరిణామాల నేపధ్యంలో వివిధ కంపెనీల నియామకపు ప్రక్రియలో గణనీయమైన మార్పులు వచ్చాయని ముఖ్యంగా నైపుణ్యాలుగల వారికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని వివిధ పరిశ్రమల నిపుణులు పేర్కొన్నారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కెరీర్ గైడెన్స్ సెంటర్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈకార్యక్రమాన్ని గీతం వైస్ ఛాన్ స్లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పరిశ్రమలకు విద్యాలయాలతో మెరుగైన సంబంథాల ద్వారా కాలానుగుణంగా సిలబస్‌లలో మార్పులు చేయవచ్చునన్నారు. శాప్ ల్యాబ్స్ డైరెక్టర్ కమల్ స్టీఫెన్ మాట్లాడుతూ విద్యార్థులు పరిస్థితులకు తగిన విధంగా తమను మలచుకోవాలని నిరంతరం కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూ పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ సిహెచ్ విజయశేఖర్ ఐబిఎమ్ లోకల్ హెడ్ ఎ అనురాధ, కాగ్నిజెంట్ సీనియర్ డైరెక్టర్ సి సుబ్రహ్మణ్యం ఇన్‌టెల్ బిజినెస్ మేనేజర్ హెచ్ గిరీష్ బ్రాండిక్స్ టేలంట్ మేనేజ్‌మెంట్ హెడ్ డాక్టర్ షెహజాది అమర్‌రాజా గ్రూప్ బిజినెస్ హెచ్‌ఆర్ రవికుమార్, సిలికాన్ ల్యాబ్స్ సీనియర్ మేనేజర్ జాక్సన్ జాన్సన్, ఆల్‌స్టామ్ డైరెక్టర్ ఎ శ్రీనివాస్ గీతం జిసిజిసి డీన్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ తదితరులు పాల్గొని విద్యార్థులకు దిశనిర్దేశం చేశారు. ప్రొఫెసర్ సి శాంతి ప్రొఫెసర్ బి రవికిషోర్ సంధానకర్తలుగా వ్యవహరించారు. విద్యార్థులలో నాయకత ్వలక్షణాలు తాము చదివే కోర్సు పట్ల లోతైన అవగాహన బృందాలుగా పనిచేసే సామర్థ్యం పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకునే తత్వం అవసరమని పరిశ్రమల నిపుణులు సూచించారు.

# ఘనంగా వైకాపా నేత తిప్పల దేవన్ రెడ్డి జన్మదిన వేడుకలు









**గాజువాక, అక్టోబర్ 26,ప్రభాతవార్త:**

ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనయుడు యువనేత, గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. వైకాపా ఎంపీలు, మేయర్, డిప్యూటీ మేయర్, ఎమ్మెల్యేలు, కార్పోరేటర్లు, వివిధ రాష్ట్ర కార్పోరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ముఖ్యనేతలు, మహిళలు, అభిమానులు, స్నేహితులు, బంధువులు, ప్రజల నడుమ జరిగిన పుట్టినరోజు సంబరాలు అంబరాన్ని అంటాయి.ఆయనకు శాలువాలు కప్పి, పూల మాలలు వేసి,పుష్పగుచ్ఛాలిచ్చి భారీ కేక్ ను కట్ చేసి మిఠాయిలను పంచి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాయాలతో నిండునూరేళ్ళు జీవించాలని, రాజకీయంగా ఉన్నతశిఖరాలు చేరుకోవాలని, ఆ భగవంతుడు ఆయనకు శక్తిని ప్రసాదించాలని కోరారు. దేవన్ సేవలను కొనియాడుతూ తిప్పలదేవన్ నాయకత్వం వర్ధిల్లాలి అని గర్జించారు. రానున్న ఎన్నికలలో గాజువాక ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టాలని అందుకు మనమంతా ఆయనకు మద్దతుగా నిలవాలంటూ నినాదాలు చేసారు. పుట్టిన రోజు సంధర్భంగా పలువార్డులలో వార్డు అధ్యక్షుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను,పేదలకు చీరలు, రక్తదాన శిభిరాలను తదితర సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం బిసిరోడ్డులోని తన నివాసంలో వైకాపా శ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రజలకు అభిమానులకు, బంధువులకు, స్నేహితులకు వైకాపా శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. తాను ప్రజల మనిషినని, నియోజకవర్గం ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ స్ఫూర్తిగా, తండ్రి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అడుగుజాడలలో నడిచి ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. తనపై గాజువాక ప్రజల దీవెనులు ఉండాలని, రానున్న ఎన్నికలలో అత్యంత మెజార్టీతో తనను గెలిపించాలని, గాజువాక ప్రజలకు మరింత సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ ఎం.వి.వి, ఎమ్మెల్యేలు కన్నబాబురాజు,కార్పోరేటర్లు స్నేహితులు, మహిళా నేతలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఆదివాసీ ఉద్యోగుల నూతన భవనాలను నిధులు మంజూరు చేసిన అరకు ఎంపీ గొడ్డేటి మాధవి



పాడేరు,అక్టోబర్26, ప్రభాతవార్త

అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, అసోషియేట్ అధ్యక్షులు మాసాద ఈశ్వరరావు లు అరకు పార్లమెంట్ సభ్యురాలు గొట్టేటి మాధవిని ఆదివాసి ఉద్యోగుల సంక్షేమం కోరుతూ వారి ఉద్యోగపరమైనటువంటి సమావేశాలు నిర్వహించుకొనుటకు వైఎస్ఆర్ జిల్లా కేంద్రం పాడేరులో నూతన గిరిజన భవనం అవసరమై ఉందని, కొన్ని మండల కేంద్రాల్లో గిరిజన ఉద్యోగుల భవనాలు లేవని వీటి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కొయ్యూరు మండల కేంద్రంలో ఇరవై ఐదు లక్షలతో గిరిజన భవనం నిర్మాణం చేపడుతున్న ఎంపిని కలిసి దన్యవాదాలు తెలిపారు. పాడేరు రెవెన్యూ డివిజన్లో గిరిజన భవనం లేని మండల కేంద్రాలలో నూతన గిరిజన భవనాలను నిర్మించడానికి నిధులను కేటాయిస్తానని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘానికి ఎంపీ హామీ ఇచ్చారు. ఎంపిని వారి స్వగ్రామమైన సరభన్నపాలెంలో కలిసి నూతన జిల్లా కేంద్రంగా పాడేరు ఏర్పడడం మరియు జిల్లా కేంద్రానికి సుదూరంగా ఉన్నటువంటి చింతూరు, ఏటపాక, రంపచోడవరం నుండి వివిధ శాఖల ఆదివాసి ఉద్యోగులు పాడేరు వచ్చి జిల్లా అధికారులను కలవడానికి వచ్చి వుండవలసి ఉంటుంది. ఈ విషయాన్ని గౌరవ ఎంపీ దృష్టికి తీసుకొని వెళ్లి నిర్మాణానికి నిధుల మంజూరు చేయాలని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖి శేషాద్రి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మరియు సీపీఎస్పీఏ జిల్లా అధ్యక్షులు మాసాద ఈశ్వరరావు ఎంపీని కోరడం జరిగింది. ఎంపీ సానుకూలంగా స్పందించి పాడేరులో నూతన గిరిజన భవన నిర్మాణానికి నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఏ ఏ మండల కేంద్రాల్లో గిరిజన ఉద్యోగుల భవనాలు లేవో ఆ మండలాల్లో ఆదివాసీ ఉద్యోగ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గిరిజన ఉద్యోగుల భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు అరకు ఎంపీ గొడ్డేటి మాదవి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, అసోషియేట్ అధ్యక్షులు మాసాద ఈశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.

## పేదలకు ఉపయోగపడే కార్యక్రమం జగనన్న సురక్ష : వైకాపా రాష్ట్ర నేత వీసం

నక్కపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రాంతపు ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని కాగిత సచివాలయ పరిధిలో ఉన్న గ్రామంలో గురువారం ఎండిఓ శ్రీనివాసరావు ఏవో దెందుకూరు, సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, గ్రామ సర్పంచ్ లు రెడ్డి వరహాలుబాబు వెదుళ్ళ వరలక్ష్మి, సచివాలయ కార్యదర్శి నరసింహారావుల సారధ్యంలో ఆయన చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. అనంతరం శిబిరంలో వైద్య పరీక్షలు చేయించు కున్న వారి వివరాలను డాక్టర్ మురళీ కృష్ణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామకృష్ణ చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. సురక్ష కార్యక్రమం ఆవరణలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్ ను పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మన వద్దకే తీసుకొచ్చారని ఇది చాలా గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో మంది పేదవాళ్లకు వైద్య పరంగా ఆదుకుం టున్నారని అన్నారు. ఇంకా గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేదవాళ్లకు ఈ జగనన్న సురక్ష ఉపయోగపడే విధంగా ఇంటి వద్ద వైద్యం వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారని, దేశంలో ఎక్కడ కూడా ఇటువంటి కార్యక్రమాలు లేవని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పిఏసిఎస్ అధ్యక్షులు పొడగట్ల, పాపారావు, పోతంశెట్టి బాబ్జి, దేవవరపు సుధా భాస్కర్, రేబాక సర్పంచ్ సాదిరెడ్డి శీను, సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, సచివాలయ, సిబ్బంది, పీహెచ్సి పరిధిలో ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

## స్థానిక సమస్యలపై పోరాటానికి సిద్ధం...

### బల్క్ డ్రగ్ సెంటర్ను అడ్డుకుందాం... జిల్లా బిజెపి పతాధికారుల సమావేశంలో తీర్మానం...

నక్కపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో అనేకమైన సమస్యలతో సతమతమవుతున్న ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పెద్ద ఎత్తున పోరాటం చేసేందుకు గ్రామస్థాయిలో ఉన్న పార్టీ నాయకత్వాన్ని సమాయత్వం చేద్దామని అందులో భాగంగా నక్కపల్లిలో నెలకొల్పే బల్క్ డ్రగ్ సెంటర్ ప్రతిపాదనలను ఉపసంహరించు కునేందుకు ఉద్యమాన్ని చేపడతామని బిజెపి జిల్లా నాయకత్వం తీర్మానం చేశారు. గురువారం మండలంలోని అమలాపురం శివారు పాటి మీద ఉన్న బిజెపి



రాష్ట్ర నాయకులు తోట నగేష్ వ్యవసాయ క్షేత్రంలో జరిగిన పతాధికారుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు సమక్షంలో ప్రత్యేక తీర్మానం చేశారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు తోట నగేష్ మాట్లాడుతూ జిల్లాలోని కీలకమైన తాండవ తుమ్మపాల తో పాటు పలు షుగర్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయని వాటిని తెరిపించే విధంగా గ్రామాల వారీగా చెరుకు రైతులతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పెద్ద ఎత్తున ఉద్యమించాలని కోరారు. ఈ ఏడాది అనకాపల్లి జిల్లా లోని రైతులు పూర్తిగా నష్టపోయారని సకాలంలో వర్షాలు పడక వరి పంట పూర్తిగా దెబ్బతిన్నదని తక్షణమే అనకాపల్లి జిల్లా అని కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసేవిధంగా తప్పనిసరిగా ప్రజలు బిజెపిని ఆదరిస్తారని ఆ విధంగా ప్రతి ఒక్కరు ప్రజల సమస్యలు గుర్తించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని



కోరారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారంపూడి పరమేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఈర్లే శ్రీరామ్ మూర్తి, పొన్నగంటి అప్పారావు రావు, పుట్ట గంగయ్య కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిరాజు తదితరులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం జాతీయస్థాయిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఊహించని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ప్రపంచం అంత భారతదేశం వైపు చూసేటట్లు చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. అజాద్గా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామాల వారిగా సేకరించిన మన నేల మన మట్టి కార్యక్రమంలో సేకరించిన మట్టిని దేశ రాజధానికి తీసుకెళ్లే కార్యక్రమాన్ని విజయవంతం చేసే విషయంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. గ్రామస్థాయిలో కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీలో నియోజకవర్గాల వారిగా పార్టీ కార్యక్రమాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో కొణతాల శివకుమార్, చదరం నాగేశ్వరరావు, వీవీఎస్ వర్మ, పట్టాభి ప్రసాద్, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు, గొర్రెల రమేష్ వీరితో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.

## కాలినడకన శబరిమలైకు శ్రీను స్వామి

మాడుగుల, అక్టోబర్ 26, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం కోడూరు గ్రామానికి చెందిన గొల్లపల్లి శ్రీను స్వామి అయ్యప్ప స్వామి మాల ధరించి కాలినడకన గురువారం శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈనెల 25న గ్రామంలో గల తోటి స్వాములతో కలిసి మాల ధరించారు. అయితే అనుకున్న ప్రకారం దీక్ష చేస్తూ కాలినడకన శబరిమలైకి చేరుకుంటానని అనుకున్న మేరకు యాత్రకు బయలుదేరారు. గురువారం ఉదయం పీఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బయలుదేరిన ఆయనకు తోటి స్వాములు శుభాకాంక్షలుఅభినందనలు తెలియజేశారు. గ్రామంలో పలువురు వ్యక్తులు కూడా శ్రీను స్వామికి శుభాకాంక్షలు తెలియజేసి యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు.



## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుల మృతి

మాడుగుల అక్టోబర్ 26, ప్రభాతవార్త

దేవరపల్లి కేజీబీవీ పాఠశాలలోఎస్ఓ ఉపాధ్యాయురాలు శ్రీదేవి (34) రోడ్డు ప్రమాదంలో గురువారం మృతి చెందారు. ఈ ప్రమాదంలో తెలుగు ఉపాధ్యాయురాలు దేవి ప్రాణాలతో బయటపడ్డారు. దేవరపల్లి నుండి వీడికాడ బంధువుల గృహప్రవేశానికి ద్విచక్ర వాహనంపై ఇద్దరు ఉపాధ్యాయులు బయలుదేరి వెళుతుండగా దేవరపల్లి ఆటో స్టాండ్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ను తప్పించబోయి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి ఓక టీచర్ గా మృతి చెందగా మరో టీచర్ గాయపడ్డారు. ఈ ఉపాధ్యాయులు స్థానికులు తీవ్ర దిగ్బ్రాంతికి గురయ్యారు.



మండలంలోని కాగిత సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషకాహార స్టాల్స్ ను పరిశీలిస్తున్న రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణతోపాటు సర్పంచులు రెడ్డి వరహాలుబాబు, వెదుళ్ళ వరలక్ష్మి, ఎండిఓ శ్రీనివాసరావులు ఉన్న దృశ్యం... (నక్కపల్లి, ప్రభాతవార్త)



## ఆటో ఢీ కొట్టిన వ్యాన్- ఒకనికి స్వల్ప గాయాలు

నక్కపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని ఉద్దండపురం జాతీయ రహదారి పైన ఆటోను ఒక వ్యాన్ ఢీ కొట్టిన ప్రమాదంలో వే ఒక వ్యక్తి స్వల్పంగా గాయపడ్డాడు. దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిమజ్జనం కార్యక్రమం ముగించుకుని నక్కపల్లి వైపు వస్తుండగా వెనుక నుండి వస్తున్న పాల వ్యాను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తిప్పన అప్పలరాజు స్వల్పంగా గాయపడ్డాడు ఎస్సై ఏ.విభూషణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజలు ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారు : బిజెపి రాష్ట్ర నేత తోట నగేష్

నక్కపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్రంలో 2024 ఎన్నికల విషయంలో ప్రజలు అన్ని విధాలుగా ఆలోచిస్తున్నారని ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు కాకుండా ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం ఆలోచిస్తున్నారని జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, బిజెపి రాష్ట్ర కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు తోట నగేష్ అన్నారు. గురువారం ఉదయం అమలాపురం శివారు పాటీ మీద ఉన్న వ్యవసాయ క్షేత్రంలో స్థానిక పాత్రికేయులతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఆర్థిక నేరస్తులు నువ్వు జైలుకెల్లా అంటూ ఒకరు మరొకరు ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసావ్.. అందుకే జైలుకెళ్లావ్.. అంటూ మరొకరు ఇలా ఒకరికొకరు మాట్లాడుకోవడం తప్ప మరొకటి కనిపించడం లేదని దీని విషయంలో రాష్ట్ర ప్రజలు పూర్తిస్థాయిలో ఆలోచన చేస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితులు నడుమ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పరిస్థితులను ఎంచుకుంటున్నారని ఆ కోవలో ఆలోచిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ప్రజలు పూర్తిస్థాయిలో ఆలోచన చేస్తున్నారని వారిని అంత తక్కువ అంచనా వేయవద్దని అన్నారు. ఆయనతోపాటు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవిరాజు ఉన్నారు.

## పేద ప్రజల పట్ల శ్రీరామరక్ష జగనన్న ఆరోగ్య సురక్ష : వైసీపీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్

మునగపాక,అక్టోబర్ 26, ప్రభాతవార్త



ప్రతి పేదవాడికి ఇంటి వద్దకే కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిస్తూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, యలమంచి నియోజకవర్గం శాసనసభ్యులు కన్నబాబురాజు అన్నారు. మండలంలో నాగవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శాసన సభ్యులు కన్నబాబురాజు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో ఏ ప్రభుత్వం చేపట్టిన విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి అచ్చియ్య నాయుడు, మాజీ ఎంపీపీ దాసరి అప్పారావు, నాగవరం గ్రామ సర్పంచ్ యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ పిల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం రూరల్ ఎస్సైగా ధనుంజయనాయుడు బాధ్యతలు

నర్సీపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త



నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా ధనుంజయనాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నర్సీపట్నం రూరల్ గ్రామీణ ప్రాంతాలలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. మహిళా సంరక్షణ పోలీసులు సమన్వయంతో గ్రామాలలో నేరాలు అరికట్టడానికి ప్రయత్నిస్తామన్నారు. ప్రజల్లో చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నాటు సారా, గంజాయి అక్రమ రవాణా అరికడతామని చెప్పారు.

## అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి



నర్సీపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల్లోని నెలకొన్న తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల నుండి వ్యవసాయ కూలీలను, రైతులను ఆదుకోవాలని గురువారం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబడ్డేపల్లి గ్రామ సచివాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ సంఘమైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెలుగుల అర్జున్ రావు, ప్రధాన కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అతివృష్టి కారణంగా ఈ సంవత్సరం తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలలో అత్యంత దారుణంగా కరువు ఛాయలు ఏర్పడ్డాయన్నారు. తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశరు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లు గురుబాబు, నల్లబెల్లి శ్రీరామ్మూర్తి, మాకిరెడ్డి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో సిపిఐ ఆధ్వర్యంలో గొడ్డేటి దేముడు 8వ వర్ధంతి

నర్సీపట్నం అక్టోబర్ 26, ప్రభాతవార్త



నర్సీపట్నం బ్యాంక్ కాలనీ వద్ద కామ్రేడ్ గొడ్డేటి దేముడు 8వ వర్ధంతి పురస్కరించుకొని సిపిఐ జిల్లా సమితి సభ్యులందరూ ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ కామ్రేడ్ గొడ్డేటి దేముడు ప్రజా ఆదరణ పొందిన మనిషి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి మంత్రాలకు చింతకాయలు రాలవని అనే సామెతగా ఎన్ని మాయ మాటలు చెప్పిన చివరి క్షణం వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డగా అయిన నిజాయితీని చాటుకున్నారన్నారు. అదే స్ఫూర్తితో ఆయన ఆశయాలతో ప్రతి కమ్యూనిస్టు సభ్యులు చిత్తశుద్ధితో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు మాకిరెడ్డి రామునాయుడు, రాజాన దొరబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లు గురుబాబు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు వెలుగుల అర్జున్ రావు, గౌరవాధ్యక్షులు శివలంక కొండలరావు, జోగిరాజు, శ్రీరామ్మూర్తి, ఏఐఎస్ఎఫ్ అనకాపల్లి జిల్లా కార్యదర్శి, జాతీయ సమితి సభ్యులు జి.ఫణీంద్ర, శ్రీరంగం రాంబాబు, పావాడ సత్యనారాయణ పాల్గొన్నారు.

## కూనవరం సిహెచ్సిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

### - సూపరింటెండెంట్ డా.టీవీ శేషారెడ్డి

కూనవరం అక్టోబర్, 26 ప్రభాతవార్త



కూనవరం మండలం కోతుల గుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని సూపరింటెండెంట్ డాక్టర్ టీవీ శేషారెడ్డి తెలిపారు. గురువారం నుండి ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు మొదటి రోజున ఆరుగురికి నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఆపరేషన్లను తనతో పాటు జనరల్ సర్జన్ డాక్టర్ కే మహేష్ బాబు ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. రెండు రోజులకు ఒకసారి ఈ ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని కూటూరు, రేకపల్లి, జీడిగుప్ప, గౌరీదేవి పేట, నెల్లిపాక, కూనవరం పీహెచ్సీల పరిధిలోని వారు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ నర్స్ బుజ్జి, స్టాఫ్ నర్స్ కె పలీ పాల్గొన్నారు.

## నిజం గెలవాలి న్యాయం నిలవాలి నారా భువనేశ్వరి

### యాత్రను దిగ్విజయం చేయాలి : పల్లాశ్రీనివాసరావు



గాజువాక, అక్టోబర్ 26,ప్రభాతవార్త

పాత గాజువాక కూడలి వద్ద సాయంత్రం విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ గత 47 రోజులుగా కొనసాగుతున్నటువంటి నిరసన నిరాహారదీక్ష శిబిరంలో నిరసన దీక్ష తెలుపుతున్న వారికి సంఘీభావం తెలుపుతూ పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. నిజం గెలవాలి..... నిజం నిలవాలి అనే నినాదంతో నారా భువనేశ్వరి రాష్ట్ర వ్యాప్తంగా యాత్రను ప్రారంభించారని అన్నారు. భువనమ్మ యాత్రను చూసి వైసిపి నాయకుల గుండెల్లో గుబులు మొదలైందని అన్నారు. అందుకే మతిస్థిమితంలేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, తెదేపా నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవన్ మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలి

గాజువాక, అక్టోబర్ 26, ప్రభాతవార్త



నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని ఆయన ఇంటివద్ద గురువారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో జీవీఎంసీ 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో దేవన్ రెడ్డికి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని దేవన్ రెడ్డితో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా నాగిరెడ్డి, వంశీరెడ్డిలు మాట్లాడుతూ దేవన్ రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ దేవుడు ఆయనకు శక్తిని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో 74వ వార్డు ముఖ్యనాయకులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు మహిళలు యువకులుకార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు



గాజువాక, అక్టోబర్ 26,ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్షతో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నట్లు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గాజువాక మండలం 66వ వార్డు బిసి రోడ్డులో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని గురువారం గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వైద్యులు ప్రజల ఇళ్లకు వెళ్లి వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ 6 జెడ్సీ సింహాచలం వార్డ్ కార్పొరేటర్, ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగి మృతి

గాజువాక అక్టోబర్ 26, ప్రభాతవార్త



విశాఖ స్టీల్ ప్లాంట్ రోడ్డులో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. కనక అప్పారావు (52) అనే స్టీల్ ప్లాంట్ ఉద్యోగి ఎస్ఎంఎస్-1 దగ్గర రోడ్ దాటుతుండగా అదే సమయంలో అటుగా వెళ్తున్న ఓ లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అప్పారావు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న స్టీల్ ప్లాంట్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## నేచర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సర్పంచులతో ముఖాముఖి

అరకులోయ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



అరకులోయ ఏపీ టూరిజం పున్నమి గోష్టి సమావేశ మందిరంలో గురువారం నేచర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సర్పంచులతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నేచర్ సంస్థ డైరెక్టర్ ఎస్ వికాస్ బాలరాజు మాట్లాడుతూ గిరిజన వారిది అనే ప్రాజెక్టు ద్వారా అరకు మండలంలో మాదల, గన్నెల, ఇరగాయి, లోతేరు, బొండాం, సుంకరమెట్ట, బస్కి, డుంబ్రిగూడ మండలంలో కురిడి, సాగర, కొల్లాపుట్, ఖండ్రమ్ మరియు అనంతగిరి మండలంలో కాశీపట్నం, నరసింహా రాజపురం, కొత్తూరు, పెద్దబిడ్డ, టోకూరు, కొండిబ 18 పంచాయతీల్లో పనిచేస్తూ గ్రామస్థాయిలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వారీగా, ప్రతి కుటుంబంలో అవసరమైన పత్రాలు వారీగా గ్రామస్థాయిలో సర్వేలు నిర్వహించి గుర్తించిన సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ, పిసా సభ్యులు, సచివాలయం వ్యవస్థ,గ్రామ వాలంటీర్లు, గ్రామ ప్రజలతో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతంలో అర్హత ఉండి కూడా ప్రభుత్వ పథకాలు పొందినవారు చాలామంది మిగిలి ఉన్నారని, అలాగే ప్రతి కుటుంబంలో ఉండాల్సిన ప్రధానమైన ఆధార్, రైస్ కార్డ్, బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, జాబ్ కార్డ్, ఆరోగ్య శ్రీ కార్డు లేని వారు కూడా ఉన్నారన్నారు. అలాగే సచివాలయం స్థాయిలో ప్రధానంగా గ్రామ ప్రజలకు అవసరమైన ఆధార్, ఓటర్ ఐడి, జనన ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, ముటేషన్లు కూడా అవసరం ఉన్నవాళ్లు చాలామంది ఉన్నారని వీరందరికీ ఈ పత్రాలు చేయించడం ద్వారా ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి పొందడానికి పంచాయతీ మెజిస్ట్రేట్లు గా సర్పంచులుగా తమ వంతు పాత్ర పోషించడం ద్వారా నూటికి నూరు శాతం అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు పొందవలసినటువంటి వారు అందరూ పొందుతారని తెలిపారు. గిరిజన కుటుంబాలకు ఈ సేవలు అందించడం ద్వారా గిరిజనులు ఎంతో లబ్ధి పొందుతారని, ఎన్నో అవకాశాలు పొందగలుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లందరూ వారి వారి అభిప్రాయాలను తెలియజేస్తూ గ్రామ సభలు, పిసా గ్రామసభలు, కొండ పోడు చేస్తున్నటువంటి గిరిజనులకు కొండ పోడు పట్టాలు ఇచ్చే దిశగా కూడా పని చేయాల్సిన అవసరం ఉందని ఈ సమావేశంలో తెలియజేసారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు పొందనటువంటి వారి వివరాలతో వీరందరికీ అవసరమైన ధృవపత్రాలు చేయించి, ప్రభుత్వ పథకాలు అందడానికి కృషి చేస్తామని, సర్పంచులు అభిప్రాయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు చేతుల మీదుగా గ్రామసభ పోస్టర్స్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ యస్.అనీష్, అడ్మిన్ ఎం సుభాష్, మండల కోఆర్డినేటర్లు కే బంగారు బాబు, కె అద్దు,ఎం ప్రసాద్ సిబ్బంది రవి, శేఖర్, తడబారికి సంతోష్, జన్ని ,సింహాచలం, పద్మ, సంతోష్, శాంతి,చైతన్య, పంచాయితీ స్థాయి కమ్యూనిటీ మొబిలైజర్లు 18 మంది హాజరయ్యారు.

## విశాఖ జడ్పీ సీఈఓగా పోలినాయుడు



మాడుగుల అక్టోబర్ 26 ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు కార్య నిర్వహణ అధికారిగా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఓఎస్డిఎం పోలి నాయుడుకి పదోన్నతి లభించింది. 2019లో మాడుగుల ఎండిఓగా బాధ్యతలు చేపట్టిన ఆయన మండల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తూ శివారు గ్రామాల్లో సైతం మంత్రి ముత్యాల నాయుడు సహకారంతో రహదారులు రవాణా సౌకర్యాలు మెరుగుపరిచేందుకు కృషి చేశారు. ముఖ్యంగా కరుణ కష్టాలలో ఆయన అందించిన సేవలు ప్రశంసనీయుము.తదుపరి ఉప ముఖ్యమంత్రి వైఎస్డిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సుమారు 18 మాసాలుగా మంత్రికి చేదోడు వాదోడుగా ఉంటూ ఆయన వద్ద మంచి గుర్తింపు పొందారు. ఈ నేపథ్యంలో జిల్లా పరిషత్ సీఈఓ గా పదోన్నతి లభించడంతోపాటు గురువారం బాధ్యతలు కూడా చేపట్టారు. పోలినాయుడుకి సీఈఓ గా పదోన్నతి లభించడం పట్ల మంత్రి ముత్యాల నాయుడుతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## ఆదివాసీ గిరిజన గ్రామాలను ఐదోవ షెడ్యూల్లో చేర్చాలి




మాడుగుల అక్టోబర్ 26, ప్రభాతవార్త

మాడుగుల మండలంలో శంకరం పంచాయతీలో బోడ్రెవు గ్రామంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కె భవాని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ నరసింహామూర్తి మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఉన్న నాన్ షెడ్యూల్ ఆదివాసి గిరిజన గ్రామాలను పాడేరు ఐటిడిఏ లో షెడ్యూల్ ప్రాంతంలో కలపాలని గ్రామ సభలో పెట్టి తీర్మానాలు చేయడం జరిగింది తీర్మానాలు చేసినటువంటి గిరిజన గ్రామాలను పాడేరు ఐటిడిఏ లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## అరోగ్య సురక్ష శిబిరాలను పరిశీలించిన జెడ్పీటీసీ అనురాధ

మాడుగుల అక్టోబర్ 26, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కే కోటపాడు మండలంలోని మేడిచర్ల గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను స్థానిక జెడ్పీటీసీ అనురాధ పరిశీలించారు, శిబిరాలలో ఏర్పాటు చేసిన మందులు, అంగన్వాడీ పౌష్టిక ఆహార స్టాల్ సందర్శించారు. అనంతరం ఆరోగ్య శిబిరాలలో సేవలు పొందుతున్న వృద్ధులకు, మహిళలకు, అందిస్తున్న సేవల పట్ల తగు సూచనలు చేసి, ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వైద్యాధికారులు, మండలాధికారులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగపరుచుకోండి



మాడుగుల అక్టోబర్ 26, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్విని పోర్చుకోవాలని ఎంపీపీ వీ రామధర్మజ విజ్ఞప్తి చేశారు. గురువారం మాడుగుల మూడో సచివాలయం పరిధిలో ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో 373 మంది రోగులను తనిఖీ చేసి మందులు కంటి అద్దాలు అందజేశారు. వైద్యులు డాక్టర్ రాజకుమారి, సుగుణ, శ్వేత, వర్షిని సిహెచ్ఓ పుష్పమ్మ ఎమ్మెల్యే హెచ్ పి భార్గవి తదితరులు ఆరోగ్య కార్యకర్తలు తగు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాలు కన్వీనర్ బి శ్రీనివాసరావు, ఎంపీటీసీ కే మహేశ్వరి గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి పాల్గొన్నారు.

## బైక్తో పాటు గోతిలో పడి ఒక వ్యక్తి గాయాలు

చోడవరం అక్టోబర్ 26, ప్రభాతవార్త



బుచ్చయ్యపేట మండలం విజయరామరాజు పేట వద్ద వడ్డాది నుంచి చోడవరం వెళ్లే మెయిన్ రోడ్లో కాలవగట్టుకి నిర్మిస్తున్న గోయ్యిలో బైక్తో పడి ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. 25వ తేదీ రాత్రి గంగుపం అనిల్ ( 27 )అనే వ్యక్తి బైక పై చోడవరం వైపు వెళ్తుండగా ప్రమాదవశత్తు బండితో పాటు గొయ్యిలో పడిపోయాడు. తీవ్ర గాయాలతోవున్న అతడునీ స్థానికులు చోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో వ్యక్తి నాలుక తెగి నట్లు సమాచారం.అనంతరం మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం కేజీహెచ్ తరలించారు. కాంట్రాక్టర్ కల్వర్టు పైప్లైన్ వేసే సమయంలో ప్రమాద సూచిక బోర్డులు,ప్రమాద హెచ్చరికలు పెట్టకపోవడంతో ఒకే రోజు మూడు ప్రమాదాలు చోటు చేసుకున్నాయనీ పలువురు మండిపడుతున్నారు.

## చోడవరం హైస్కూల్లో పోలీసు అమరవీరుల వారోత్సవ వేడుకలు

చోడవరం అక్టోబర్ 26 ప్రభాతవార్త

ఈనెల 21వ తేదీ నుంచి ప్రారంభమైన పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం చోడవరం ప్రభుత్వ బాలికల పాఠశాలలో వారోత్సవాలు చోడవరం పోలీసు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో పోలీసులు చేస్తున్న సేవలను వివరించారు. అలాగే విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వపు పోటీలు నిర్వహించారు.

# సామాజిక సాధికార యాత్రకు భారీగా తరలివచ్చిన జనసంద్రంతో కాయల

7వ పేజీ తరువాయి..

సాధికార యాత్ర నేడు రాష్ట్రవ్యాప్తంగా మొదలయ్యింది జగనన్న పాలనలో మైనారిటీ వెనుకబడిన బడుగు బలమీన వర్గాలకు జరిగిన మంచిని ప్రతి ఒక్కరికి గొంతెత్తి చాటేందుకు ఈ సామాజిక సాధికార యాత్ర సిద్ధమైంది అని జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అందుతున్న సంక్షేమ ఫలాలను అలాగే జరుగుతున్న సామాజిక న్యాయంతో పాటు మహిళా సాధికారత విద్య వైద్య వ్యవసాయ రంగాల్లో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు ప్రయోజనాలను వివరించడానికి ఈ బస్ యాత్ర ముఖ్య ఉద్దేశం అని రాబోయే ఎన్నికలు పేద ధనికుల మధ్య పోరుగా ఉంటాయని ఈ బస్సు యాత్రల ద్వారా ప్రజలకు స్పష్టమైన సందేశం పంపాలని రాష్ట్రంలో రెండు నెలల పాటు బసు యాత్రలు కొనసాగుతాయి. 2024ఎన్నికల్లో మొత్తం 175నియోజకవర్గాల్లో వైసీపీ ని గెలిపించాడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మాట్లాడటం జరిగింది. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మినిస్టర్లు ఎమ్మెల్సీలు, జిల్లా ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు జిల్లా నాయకులు జిల్లా పరిశీలకులు ఇచ్చాపురం నాయకులు వైస్సార్సీపీ శ్రేణులు వైస్సార్సీపీ సోషల్ మీడియా, సైనికులు వైస్సార్సీపీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# వైఎస్సార్సీపీకి ....

7వ పేజీ తరువాయి..

ఆరోపించారు. ఏకంగా ఎన్నికల మేనిఫెస్టోను టీడీపీ పార్టీ వెబ్సైట్ను నుంచి తొలిగించిందని ఆయన దుయ్యబట్టారు. వీధికుక్కల దాడుల నుంచి ప్రజలను రక్షించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జంతు ప్రేమికులు, పశువైద్య నిపుణులు, వైద్యులు తదితర వారితో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యను తొలగించేందుకు పరిష్కారాలను సూచించే బాధ్యతను కమిటీకి అప్పగించాలన్నారు. సూచనలను స్వీకరించిన తర్వాత , ఈ సూచనలను అమలు చేయాలని రాష్ట్రాలను కోరాలను ఆయన సూచించారు. నిజానికి వీధి కుక్కల వల్ల చాలా మంది ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇటీవల వీధి కుక్కల దాడి ఘటనలో బాగ్ బక్రీ టీ కంపెనీ యజమాని పరాగ్ దేశాయ్ మరణించడంపై ఆవేదన వ్యక్తంచేశారు. భారత్‌లో రోజుకు సగటున 11 వేల మంది వరకు కుక్కల కాటుకు గురవుతున్నారని ఆయన తెలిపారు.

# విశాఖ ఉత్తరంలో లేని వారి పేర్లతో 38 వేల ఓట్లు

7వ పేజీ తరువాయి..

ముఖ్య ఉద్దేశంఅని ఆయన వెల్లడించారు అలాగే దొంగోట్ల నమోదు బయటపెట్టడానికి కూడా ఈ సర్వే ఉపయోగపడుతుందని వీరి అభిప్రాయం దీనికోసం ఇప్పటి వరకూ 210పోలింగ్ బూత్ లకు సంబంధించి ఓటర్లు గురించి ఇంటింటికి వెళ్ళి సర్వే బృందం పరిశీలించింది. ఒక్కో పోలింగ్ బూత్ పరిధిలో ఇద్దరు చొప్పున దాదాపు పది రోజుల పాటు శ్రమించి స్వచ్ఛందంగా పని చేశారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 271పోలింగ్ బూత్‌లు వుంటే ఇప్పటి వరకూ 210పోలింగ్ బూత్‌ల పరిధిలో సర్వే పూర్తయింది. ఇందులో దిమ్మ తిరిగే వాస్తవాలు బయట పడ్డాయి210 పోలింగ్ బూత్‌ల్లో 2, 14,833ఓటర్లు వుంటే ఇందులో 37,895మంది ఆయా ఇళ్లల్లో లేరని సర్వేలో తేలింది వీళ్ళంతా ఎప్పుడో ఈ ప్రాంతంనుంచి తరలి వెళ్లిపోయారు. అయినా వీరి ఓట్లు మాత్రం కొనసాగుతూనే వున్నాయి ఈ పేర్లతో దొంగ ఓట్లు వేయడానికి అవకాశం కల్పించినట్టయింది. సర్వేలో ఇంకో విషయం కూడా బయటపడింది 3,408మంది చనిపోయినవాళ్ళకు కూడా ఓట్లు వున్నాయి. అంతేకాదు ఓటర్ల జాబితాలో చెప్పిన 8088మంది ఆయా డోర్ నెంబర్లలో లేనేలేరు. ఈసర్వే నిర్వహించే సమయంలో 48,768మంది వారి ఇళ్ళలో అందుబాటులో లేనేలేరు మొత్తం మీద చూస్తే 210పోలింగ్ బూత్‌లో 21,77శాతం మంది ఓటర్ల ఆచూకీ లనే లేదు. ఈ సర్వేలో వచ్చిన ఫలితాలను చూస్తే బిత్తరపోవలసిందే అయితే సర్వేలో బయటపడ్డ విషయాలను జిల్లా కలెక్టర్ కు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు విష్ణుకుమార్‌రాజు వెల్లడించారు.

# ఆరోగ్య సురక్ష శిబిరాలను పరిశీలించిన జెడ్పీటీసీ అనురాధ

విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

కె.కోటపాడు మండలంలోని మేడిచర్ల గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను స్థానిక జెడ్పీటీసీ అనురాధ పరిశీలించారు. శిబిరాలలో ఏర్పాటు చేసిన మందులు అంగన్వాడీ పోస్టిక ఆహార స్టాల్ సందర్శించారు అనంతరం ఆరోగ్య శిబిరాలలో సేవలు పొందుతున్న వృద్ధులకు మహిళలకు అందిస్తున్న సేవల పట్ల తగు సూచనలు చేసి అప్యాయంగా పలకరించారు. శిబిరాలలో ఏర్పాటు చేసిన మందులు అంగన్వాడీ పోస్టిక ఆహారస్టాల్ సందర్శించి ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వైద్యాధికారులు మండలాధికారులు పాల్గొన్నారు.

# దేవన్ రెడ్డే .. రానున్న ఎన్నికల్లో గాజువాక ఎమ్మెల్యే

గాజువాక,అక్టోబర్26,ప్రభాతవార్త

యువనాయకుడు, గాజువాక వైకాపా సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి ప్రజాసేవలో ముందుంటూ రాజకీయంగా దూసుకుపోతూ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తిస్తున్నాడు.తండ్రి ఎమ్మెల్యే నాగిరెడ్డి తగ్గ తనయుడుగా సి.యం. జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తిగా ప్రజా సేవతో, పార్టీ కార్యక్రమాలతో నిత్యం ప్రజలతో మమేకమవుతూ....గడప గడపకు వెళ్ళి....నేనున్నానంటూ భరోషా ఇస్తూ ....కష్టాలలో చేదోడు వాదోడుగా ఉంటూ,బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలుస్తున్నాడు.గత పాలకులు నిర్లక్ష్యంతో వెనుకబడ్డ గాజువాకను అభివృద్ధిపథంలో నడుపిస్తు తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజా మన్నలను అందుకుంటున్నారు. గాజువాకను పట్టి పీడిస్తున్న అనేక దీర్ఘకాలికి సమస్యలకు పరిష్కరిస్తూ, వేల కోట్ల ప్రభుత్వ నిధులతో వార్డుల అభివృద్ధికి, మెరుగైన ప్రజాజీవనానికి పునాధులు వేస్తు ప్రజల నీరాజనాలు అందుకుంటున్నారు. సుమారు 3లక్షల పై చిలుకు జనభా ఉంటున్న గాజువాకలో హౌస్ కమిటీ సమస్య, గంగవరం ఆదాని పోర్టు కార్మికుల సమస్య, ఉక్కు నిర్వాసితుల, ఉక్కు ప్రవేటీకరణ,ఫార్మాసిటీ, ఎపిఐసిసి, గంగవరం జట్టీ సమస్యల పరిష్కారంతోపాటు, కాలుష్యరహిత నియోజకవర్గంగా, మౌళిక సదుపాయాల కల్పనలలో తనదైనశైలిలో ముద్రవేస్తున్నాడు. అభివృద్ధి పథంలో ముందుకు పోతూ గాజువాకను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్న తీరుపై గాజువాక ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. గురువారం జరిగిన పుట్టినరోజు వేడుకలలే వేదికగా రానున్న ఎన్నికలలో దేవన్ రెడ్డే ఎమ్మెల్యే అంటూ జై....జైలు పలుకుతున్నారు. దీనిపై గాజువాక వార్త ప్రతినిధితో ముచ్చటిస్తూ దేవన్ మాటలలో....ప్రజా సమస్యల పరిష్కారంలో ఎన్నో ఏళ్ళు అనుభవం ఉన్న తన కుటుంబం రాజకీయాలలో చురుకుగా పాల్గొంటూ ప్రజా సేవలో దశాబ్దాలుగా ఉందని అన్నారు. గాజువాకలో ప్రతీ కుటుంబంతో సాన్నిహిత్యం ఉందని, తమ కుటుంబం విశ్వానీయతకు మారుపేరని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలతో పాటు,ప్రజా సమస్యల పరిష్కారంలో నిత్యం మమేకం అవుతున్నామని అన్నారు. 73సం.వయస్సులో కూడా తన తండ్రి నిరంతరం గాజువాక ప్రజల అభివృద్ధిని అకాంక్షించడమే గాజువాక ప్రజలు తమపై చూపుతున్న ఆదరణకు కారణమని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టు బడి తన కుటుంబంపై ప్రజలకు ఉన్న నమ్మకమే రానున్న అసెంబ్లీ ఎన్నికలలో గెలుపుకు బాటలు వేస్తుందని తిప్పల దేవన్ రెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. ప్రతి పక్షాలు కలిసి పోటీచేసిన, విడివిడిగా పోటీ చేసిన వైకాపా విజయాన్ని ఆపలేరని, మళ్ళీ సి.యం.గా జగన్‌మోహన్‌రెడ్డే నని, తాను గాజువాక ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుస్తానని,గాజువాక ప్రజల దీవెనలు మెండుగా ఉన్నాయని ఘంటాపదంగా చెప్పారు. ప్రజల దీవేనెలలతో, దేవుడు ఆశిస్సులతో సి.యం. జగన్‌మోహన్‌రెడ్డి అండతో తప్పకుండా గాజువాక వైకాపా ఎమ్మెల్యేగా విజయం సాధించి అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయమని, గాజువాక ప్రజలకు సేవ చేసే భాగ్యం దేవుడు తప్పక కల్గిస్తాడనే నమ్మకం ఉందని, అత్యధిక మెజార్టీతో అసెంబ్లీలో అడుగు పెడతానని, అందుకు నిదర్శనం నేడు తన పుట్టిన రోజు జనసందోహం మద్య జరిగిన తీరే అని తిప్పల దేవన్ రెడ్డి ధీమా వ్యక్తం చేసారు.

# ఆంధ్రా మెడికల్ కాలేజ్ పరిసరాలను శుభ్రపరచండి

విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో గల ఆంధ్ర వైద్య కళాశాల శతాబ్ది ఉత్సవాలకు అక్టోబర్ 28న భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధనఖర్ విశాఖ నగరానికి రానున్నందున ఆంధ్ర వైద్య కళాశాల ఆవరణ పరిసరాలను పరిశుభ్రపరచాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులకు ఆదేశించారు గురువారం ఆయన కింగ్ జార్జి ఆసుపత్రి ఆవరణలో గల ఆంధ్ర వైద్య కళాశాల పరిసరాలను జీవీఎంసీ అధికారులతో కలసి పరిశీలించారు. ఈపరిశీలనలో కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో గల ఆంధ్ర వైద్య కళాశాల 1923లో స్థాపించబడి 2023 సంవత్సరం నాటికి 100సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రవైద్య కళాశాల శతాబ్ది ఉత్సవాలను జరుపుకుంటుందన్నారు. ఈ శాతాబ్ది ఉత్సవాలకు భారత ఉపరాష్ట్రపతి జగదీష్ ధనఖర్ విశాఖ నగరానికి విచ్చేసి కింగ్ జార్జ్ ఆసుపత్రి నందుగల ఆంధ్ర వైద్య కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న అత్యాధునిక భవన నిర్మాణ ప్రాంగణంలో డాక్టర్ ఎల్లా ప్రగడ రీసెర్చ్ సెంటర్ కు సంబంధించిన ప్లేక్ ను అక్టోబర్ 28వ తేదీన ఆవిష్కరణ చేసి పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నందున ఆంధ్ర వైద్య కళాశాల భవనాన్ని పరిసరాలను కమిషనర్ పరిశీలించారు. కేజీహెచ్ నందు ఆంధ్ర వైద్య కళాశాల పరిసరాల నందు పరిశుభ్రత కార్యక్రమాలను ఆ ఆవరణ రహదారిలో వ్యర్థాలను తరలించి పరిశుభ్ర పరచి చిన్న చిన్న పనులును పెయింటింగ్ పనులను వెంటనే పూర్తి చేసి సుందరంగా తీర్చిదిద్దాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజు కు ప్రధానం వైద్యాధికారి నరేష్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు ఆంధ్ర వైద్య కళాశాల భవనం లో లైటింగ్ పనులను పెయింటింగ్ పనులను మరమ్మత్తు పనులను వెంటనే పూర్తిచేసి అందంగా తీర్చిదిద్దాలని ఆంధ్ర వైద్య కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నకు కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో నాల్గవ జోనల్ కమిషనర్ శివప్రసాద్ ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ రాజేశ్, డిఇఇ స్వాతి సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సుయాత్ర పేరుతో మరోసారి మోసం

అనకాపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం సామాజిక సాధికారత బస్సు యాత్ర అని మరోసారి బీసీలను ఎస్సీలను ఎస్టీలను, ముస్లిం మైనార్టీనులను మోసం చేయడానికి వారిపై దండయాత్ర చేయడానికి వస్తున్నారని తెలుగుదేశం పార్టీ మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్‌రావు జగన్‌రెడ్డి ప్రభుత్వంపై ఘాటుగా విమర్శలు చేశారు. గురువారం సాయంత్రం అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయం నుంచి చంద్రబాబు నాయుడ అక్రమ అరెస్టు జైల్లో నిర్భంధించిన్నందుకు నిరసనగా కాగడాల ప్రదర్శనలతో తెలుగుదేశం పార్టీ శ్రేణులు రింగ్‌రోడ్డు వన్ వే ట్రాఫిక్ జంక్షన్ చేపల బజార్ చిన్న నాలుగు రోడ్ల జంక్షన్ వరకు సైకో జగన్ పోవాలి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు అన్యాయం నిజం గెలవాలి అనే నినాదాలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో రెడ్లకు సామాజిక న్యాయం జరుగు తుందని ఇతర సామాజిక వర్గాలకు వైసీపీ ప్రభుత్వంలో చోటు లేదని ఈ రాష్ట్రంలో అన్ని చోట్ల ప్రభుత్వంలో గాని కార్పొరేషన్ లో గాని ఇతర ప్రాధాన్యత రంగాలలో కూడా చోటు లేకుండా తన సొంత సామాజిక వర్గానికి మాత్రమే అవకాశాలు కల్పిస్తున్నారని ఇది పూర్తిగా ముమ్మాటికి పెత్తందారులు వ్యవస్థ అని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో 10శాతం రిజర్వేషన్‌ను తగ్గించి 16,800మందికి బీసీలకు పదవులు లేకుండా చేశారని ఇది జగన్‌రెడ్డి నిర్వాహకమని బీసీ ఎస్సీ ల సప్లై ను నిధులను దారి మళ్లించి వారి నోట్లో మట్టి కొట్టారని వైసీపీ ప్రభుత్వలో మంత్రులు మాత్రం కోట్లకు అధిపతులయ్యారని ఆర్థికంగా పుంజుకున్నారన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీల ముస్లిం మైనర్టీల సంక్షేమ పథకా లను 127రద్దు చేసి వారికి తీరని అన్యాయం చేశారని ఇక జగన్‌రెడ్డి సభలు సమావేశాల్లో మాత్రం కులం చూడడం మతం చూడడం అని కల్లబోళ్ళు కబుర్లు చెప్పు మీ బిడ్డకు ప్రతికలు లేవని టీవీలు లేవని ప్రతిపక్షాలన్నీ కలిపినాపై దాడి చేస్తున్నారని సొల్లు కబుర్లు చెప్పి మరోసారి సానుభూతి సంపా దించాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాని అయితే ప్రజలు జగన్‌రెడ్డి మాయలు కుట్రలు కుతంత్రాలు తెలుసుకున్నారని ఓటమి భయంతో నంగనాచి మాటలు చెప్పి ప్రజలను నమ్మించాలని చూస్తున్నారని వ్యాఖ్యానించారు. మాదంశెట్టి నీల బాబు బొలిశెట్టి శ్రీనివాసరావు కడిమిశెట్టి నరసింగరావు గుడాల సత్య నారాయణ, పూడి త్రినాథ, కుప్పిలి జగన్‌గోర్లి అప్పలరాజు, మామిడి చిన్నారావు, మేడిశెట్టి నూకరాజు ధనలా విస్ణుచౌదరి సూరే సతీష్‌రెడ్డి బొడ్డె మురళి దాడి పెంటరావు, కోడి నాగేశ్వరరావు రేఖా రమణమూర్తి కోనా శ్రీను, వేదుల సూర్యప్రభ, బత్తుల లక్ష్మి సాలాపు మోహన్, సిమ్మిటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్‌డెవలప్‌మెంట్‌లో అక్రమాలు జరిగాయని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా

7వ పేజీ తరువాయి..

యూనివర్శిటిలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను డంపింగ్‌యార్డ్‌గా తయారుచేసారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇక్కడ అన్ని వసతులున్నాయని, అన్నిరకాల సదుపాయాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని ఉన్న 40 స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో ఎంతో మంది విద్యార్థులు లబ్దిపొందారన్నారు. ఏ ఒక్క స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నైనా అక్రమాలు జరిగాయనినిరూపించగలరా అని ప్రశ్నించారు. రాజకీయ కక్షతోనే చంద్రబాబుని అరెస్టు చేయించి కక్షసాధించారన్నారు. ఎయు లోని స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌లోని ఇన్‌స్ట్రక్టర్‌ను అన్ని విషయాలపై ప్రశ్నించానని, చక్కని ఎక్విప్‌మెంట్‌తో పనిచేస్తున్నాయని తెలిపారన్నారు.స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్‌లను డస్ట్‌బిన్‌లుగా మార్చి అభాసుపాలు చేసారని ఆరోపించారు.ఎక్కడా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లులేవు, వసతులు లేవు అని ఆరోపణలు చేస్తున్న వైసిపి మంత్రులుగాని, ఎమ్మెల్యేలుగాని ఎవరైనా పార్టీపరంగా బహిరంగ చర్చకు రావాలని పిలుపునిచ్చారు. అలా రానిపక్షంలో మీరు తర్వాత ఏం చేస్తారో అది కూడా ప్రకటించాలని ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అనేది గ్రాండ్ సక్సెస్ అయ్యిందని, పిల్లలకు మంచి శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ఇది ఒక పెద్దప్రాజెక్ట్‌గా ఆయన అభివర్ణించారు. ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావుతోపాటు ఎమ్మెల్యే వెలగపూడిరామకృష్ణబాబు, మాజీ ఎమ్మెల్యే పల్లాశ్రీనివాస్, రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ లేళ్ళకోటేశ్వరరావు శ్రీదుర్గా బార్ అండ్ రెస్టారెంట్ సీజ్

గాజువాక,అక్టోబర్26,ప్రభాతవార్త

జీవీఎంసీ 86వ వార్డు కార్పోరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు భార్య లేళ్ళ పద్మజకు చెందిన శ్రీదుర్గా బార్ అండ్ రెస్టారెంట్‌ను విశాఖ ఎక్సైజ్ అధికారులు గురువారం సీజ్ చేసారు. ఫోర్జరీ పత్రాలతో లైసెన్స్ పొంది అనధికారికంగా కూర్మన్నపాలెం దువ్వాడ పోలీస్‌స్టేషన్ ఎదురుగా లేళ్ళ కుటుంబం శ్రీదుర్గా బార్ అండ్ రెస్టారెంట్‌ను నడుపుతుంది. దీనిపై స్థల యజమాని విశాఖ ఎక్సైజ్ విభాగం అధికారులకు ఫిర్యాదు చేయడంతో విశాఖ ప్రోఅండ్ ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ శ్రీకాంత్ రెడ్డి పర్యవేక్షణలో అధికారులు విచారణ అనంతరం బార్ నిర్వాహకులకు సోకాజ్ నోటీసును జారీచేసి దుర్గా బార్ అండ్ రెస్టారెంట్‌ను సీజ్ చేసారు. ఇందుకు సంబంధించిన వివరాలు......వడ్లపూడి గ్రీన్ సిటీ విల్లాలో నివాసం ఉంటున్న బండి సురేష్ కుమార్ కు దువ్వాడ పోలీస్‌స్టేషన్ ఎదురుగా కొంత స్థలం ఉంది. ఇందులో 86వ వార్డు కార్పోరేటర్ లేళ్ళ కోటేశ్వరరావు తన భార్య లేళ్ళ పద్మజ పేరుమీదుగా తప్పుడు ధృవపత్రాలు సృష్టించి, నెలకు 10వేలు స్థల యజమానికి చెల్లిస్తున్నట్లు పేర్కొంటూ సెప్టెంబర్ 1వ తేదీ 2022నుంచి,సెప్టెంబర్ 30, 2025వరకు బార్ లైసెన్స్‌ను విశాఖ ఎక్సైజ్ విభాగం నుంచి పొంది అనధికారికంగా బార్ అండ్ రెస్టారెంట్‌ను గుట్టు చప్పుడు కాకుండా నడుపుతున్నారు. విషయం తెలుసుకున్న యజమాని బండి సురేష్‌కుమార్ తన స్థలంలో తమ అనుమతి లేకుండా బార్ అండ్ రెస్టారెంట్ నడుపుతున్నాడని,తక్షణమే తొలగించాలని కోరుతూ పలు తపాలుగా ప్రో అండ్ ఎక్సైజ్ విభాగానికి ఫిర్యాదు చేయడంతోపాటు, దువ్వాడ పోలీస్ స్టేషన్లో ఎప్రిల్ 17, 2023తేదీన ఫిర్యాదు చేసారు. దీనిపై విచారణ చేపట్టిన విశాఖ ప్రోఅండ్ ఎక్సైజ్ విభాగం ఫోర్జరీ పత్రాలతో లైసెన్స్ పొందినట్లు విచారణలో తెలడంతో బార్ యజమానికి నోటీసులు జారీ చేసి బార్‌ను సీజ్ చేసారు. తప్పుడు పత్రాలతో బార్ లైసెన్స్ పొందడం నేరమని దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎక్సైజ్ విభాగం తెలిపింది. ఇదిలా వుంటే లేళ్ల అక్రమాలు,అవినీతి ఒక్కోటిగా బయటకు రావడంతో వార్డు ప్రజలకు మొహం చూపించలేక లేళ్ల కుటుంబం పరార్ అయినట్లు ప్రచారం జరుగుతుంది.

# పెదకోడాపల్లి ఘాట్‌లో ప్రైవేటు జీపు బోల్తా

## పులిగొంది గ్రామానికి చెందిన గిరిజనుడి మృతి



ముగ్గురి పరిస్థితి విషమయం- మరో 17 మందికి తీవ్ర గాయాలు

పాడేరు,అక్టోబర్ 26,ప్రభాతవార్త:

ప్రయాణికులను ఎక్కించుకుని గుత్తులపుట్టు వారపు సంతకు వస్తున్న పెదబయిలు మండలం కిముడుపల్లి పంచాయితీ పెదకోడాపల్లి ఘాట్ డౌన్‌లో ప్రైవేటు జీపు బ్రేకులు ఫెయిల్ కావడంతో ఎదురుగా ఉన్న కొండపైకి జీపుదూసుకువెళ్లి ప్రయాణికులతో బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో పులిగొంది గ్రామానికి చెందిన ఒక గిరిజనులు మృతిచెందగా మరో ముగ్గురు పరిస్థితి విషమం కాగా మరో 17 మందికి తీవ్రగాయాలు తలగిలాయి. దీంతో 108 హుటాహుటిన పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించి అత్యవసర వైద్యం అందించారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గురువారం మాధ్యాహ్నం ప్రైవేటు జీపు పెదబయిలు మండలం కిముడుపల్లి పంచాయితీ పులిగొంది నుంచి 20 మంది ప్రయాణికులను ఎక్కించుకుని పాడేరు మండలం గుత్తులపుట్టు వారపు సంతకు వస్తుండగా కిముడుపల్లి పంచాయితీ పెదకోడాపల్లి ఘాట్ రోడ్డు డౌన్‌లో జీపు బ్రేకుల ఆకస్మికంగా ఫెయిల్ అయ్యాయి. దీంతో ప్రయాణికులు ఎక్కువ మంది ఉండటంతో ఘాట్ డౌన్ కావడంతో అదుపు తప్పి ఎదురుగా ఉన్న కొండపైకి దూసుకువెళుతూ జీపు బోల్తా పడింది. దీంతో జీపులో ప్రయాణిస్తున్న పులిగొంది గ్రామానికి చెందిన పాంగి రాజారావు(37) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా పులిగొంది గ్రామానికి చెందిన వంతాలమేనక(25) కు ఎడమ చేయి విరిగిపోగా,పాంగి కామరాజుకు(48) ఎడమకాలు విరిగిపోగా,పాంగి అనీల్(14),పాంగి చరిత(14),వంతాలపావని(23),కిముడు చిన్ని(27)పాంగిరాజన్న, కిల్లో సీత,పాంగి చిన్నయ్య,పాంగి మిట్టన్న(60),పాంగి కృష్ణారావు(55), పాంగి సనీత(18),పాంగి ప్రభుదాస్(17), గొల్లోరిసీతమ్మ,పాడేరు మండలంలింగాపుట్టు గ్రామానికి చెందిన గొల్లోరి లింగేశ్వరి (24)కుంతుర్ల పంచాయితీ బొర్ర మామిడి గ్రామానికి చెందిన బోనంగి తిరుమలేష్‌పడాల్(10) కలుచేతులకు తీవ్ర గాయాలు తగిలాయి. వీరందరికీ జిల్లా ఆస్పత్రిలో అత్యవసర చికిత్సలు వైద్యసిబ్బంది అందిస్తున్నారు. అలాగే పరిస్థితి విషమంగా ఉన్న వంతాల మేనకను విశాఖ కెజిహెచ్‌కు అత్యవసర చికిత్సలు నిమిత్తం తరలించారు. జీపు ప్రమాదంపై పెదబయిలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చీడపీడలు నివారణకు శిక్షణ కార్యక్రమం



యలమంచిలి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

యలమంచిలి సబ్ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రస్తుతం వాతావరణం పరిస్థితి అనుకూలంగా చీడపీడలు నివారణకు, వివిధ రకాల పంటలకు మేలైన యాజమాన్య పద్ధతులు జిల్లా కలెక్టర్, ఆదేశాలను గుణంగా జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్‌రావు ఆదేశాలు ప్రకారం యలమంచిలి డివిజన్‌లో యలమంచిలి ఉదయం నుంచి సాయంత్రం వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట, ఇతర పంటలపై ఆశించిన చీడపీడలు నివారణకు. తక్కువ ఖర్చుతో మేలైన యాజమాన్య పద్ధతులు గురించి డిపార్ట్మెంట్ నిర్వహిస్తున్న రైతు భరోసా పిఎం కిసాన్ గ్రామీణ విత్తనోత్తతి పథకం వైఎస్సార్ పొలంబడి ఈ పంటను నమోదు చేసుకున్న రైతుల జాబితాను రైతులు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించి రైతు నుండి పంట నమోదుకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించాలన్నారు. ఈ పంట నమోదుపై గ్రామ సభలు నిర్వహించాలని అన్నారు. పై కార్యక్రమాలు పై డిఏఓ వివరించడం జరిగింది. కొక్కిరాపల్లీ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డా.శిరీషా మాట్లాడుతూ వరి నువ్వు పంటను ఆశించే ఆకు ముడత, ఆకు ఎండు తెగులు పోడతేగులు సుడిదోమ వంటి వాటి ముందుగా గుర్తించి వాటి నివారణకు ఎటువంటి సస్యరక్షణ చర్యలు చేపట్టాలో వాటిపై అవగాహన కల్పించారు. యలమంచిలి ఏడిఏ రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు కోసం ఏర్పాటు చేస్తున్న వివిధ రకాల అభివృద్ధి సంక్షేమ పథకాలను రైతులకు అందించుటలో సిబ్బంది వేగంగా పనిచేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం వివిధ రకాల కషాయాలు జీవనీయంత్రన పద్ధతులు. బయోఫెర్టిలైజర్స్ వంటి ఉపయోగించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేందుకు విఏఏ.విహెచ్ఏఎ సూచించారు. అనకాపల్లి రైతు శిక్షణా కేంద్రం ఏడి ఏ శ్రీధర్ పొలంబడి నిర్వహణలో పాటించవలసిన మెళకువలు జీవనీయంత్రణ పద్ధతులు గురించి వివరించారు. స్థానిక వ్యవసాయ అధికారి మోహన్ రావు మాట్లాడుతూ విఏఏలు వీహెచ్‌లు తరచూ క్షేత్ర స్థాయిలో పంటలు పరిశీలన సస్యరక్షణ చర్యలకు రైతుకు సూచనలు ఇవ్వాలని కోరారు. నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, సుమంత, సౌజన్య, శంకర్ గోవిందు, సీనియర్ సహాయకులు శ్రీ లక్ష్మి నారాయణ, ఏఈఓ సూర్యనారాయణ, దేవుడు, వరలక్ష్మి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

# పటక దవడ గ్రామానికి రహదారి సదుపాయం కల్పించాలి

హుకుంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త

మండలం మారుమూల ప్రాంతమైన బూర్జ పంచాయతీ పటక దవడ గ్రామానికి రహదారి సదుపాయం కల్పించాలని అల్లూరి జిల్లా కలెక్టర్‌కు బూర్జ ఎంపిటిసి మజ్జి హరి స్పందనలో ఇచ్చిన ఫిర్యాదును స్పందించిన జిల్లా కలెక్టర్ రహదారి నిర్మాణానికి ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నట్లు ఇంజనీరింగ్ శాఖకు ఆదేశించారని అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఎంపిటిసి మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి బూర్జ గ్రామం నుండి, జాక రవలస, తుంబవలస మీదుగా పటక దవడ గ్రామానికి రహదారి కల్పించడానికి సుమారు 8 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి కొలతలు తీసుకోవడం జరిగిందని ఎంపిటిసి తెలిపారు. ఈ రహదారి నిర్మాణం చేయడం వలన ఎన్నో ఏళ్ల నుండి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పటకదాడ గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ రహదారి నిర్మాణానికి సుమారుగా రూ.5 కోట్ల అంచన విలువ ఉంటుందని ఆయన తెలిపారు. ఫిర్యాదు అందించిన వెంటనే స్పందించి అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కి, అధికారులు, పాలకు లకు స్పందించి రహదారి నిర్మాణా నికి సర్వే చేపట్టిన అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని హరి తెలిపారు.

# వాకర్స్ క్లబ్‌ను సందర్శించిన జిల్లా గవర్నర్

చోడవరం, అక్టోబర్ 26, ప్రభాతవార్త



చోడవరం వాకర్ క్లబ్ నీ వాకర్ జిల్లా గవర్నర్ యు.శుభ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా క్లబ్బు అధ్యక్షులు ఓరుగంటి రాంబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించి క్లబ్బు కార్యకలాపాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా క్లబ్బు భవనం రెండో స్లాబ్ నిర్మాణానికి తనవంతుగా పదివేలు విరాళాన్ని జిల్లా గవర్నర్ అందజేశారు. అనంతరం గవర్నర్‌తో పాటు విశాఖ నుంచి వచ్చిన నలుగురు సభ్యురాలను కూడా వాకర్స్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. అలాగే స్థానిక వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి లను జిల్లా గవర్నర్ సత్కరించారు. అలాగే ఎల్లప్పుడూ చోడవరం క్లబ్ కు సేవలందించే జాలీ వాకర్ విస్సారపు నాగూర్, పూర్వపు జాలీ వాకర్ కె. నాగేశ్వరరావు లను గవర్నర్ శుభ చేతులు మీదుగా సత్కరించారు. ఏడు వేలు చెల్లించి ఎం.జి.ఎఫ్ సభ్యత్వం ను ఎస్.ఎస్.షాపింగ్ మాల్ అధినేత పి.ఎస్.కె. గుప్త గవర్నర్ నుంచి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు దేవానంద్, కోకా రాంబాబు, రాయవరపు కన్నం నాయుడు, జాజుల జగ్గారావు, తటవర్తి సూర్యనారాయణ, టి.వి.రమణ, కె. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం కోట్ల ఆస్తితో సమానం :విప్ ధర్మశ్రీ

## వైద్య సేవలు అందించడంలో విప్లవం సృష్టిస్తున్న సిఎం జగన్

చోడవరం, అక్టోబర్ 26, ప్రభాతవార్త



గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రంలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక విప్లవం సృష్టించారని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం అయినా చోడవరం మండలం పిఎస్ పేట, బుచ్చయ్యపేట మండలం కోమళ్లపూడి, రోలుగుంట మండలం గుండుబాడు సచివాలయం పరిధిలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ఆయన పరిశీలించి అక్కడ జరిగిన కార్యక్రమాల్లో మాట్లాడారు.సంపూర్ణ ఆరోగ్యన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అందుకే ప్రతి ఇంటిని జల్లెడ పడుతున్నామని ఆ దిశగా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలని లక్ష్యంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు.దానిలో భాగమే ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ సందర్భంగా వివిధ స్టాల్స్ ను సందర్శించి మాట్లాడుతూ ఆరోగ్యం కోట్ల సంపదలకు కూడా సరి తూగదని అదే మహాభాగ్యమని అన్నారు. అందుకే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ ఇంటింటినీ జల్లెడ పడుతూ.. ఏ ఇంట్లో అనారోగ్య సమస్య ఉన్నా..మీ గ్రామంలోనే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేసి పేషెంట్ ఆరోగ్యం పూర్తిగా కుదుటపడే వరకూ తోడుగా నిలబడటం ఈ కార్యక్రమం అంతిమ లక్ష్యం అన్నారు.ప్రజల కోసం మంచి నిర్ణయం తీసుకొని వారి ఆరోగ్య స్తితగతులు తెలుసుకుంటున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి ఈ రాష్ట్ర ప్రజలంతా రుణపడి ఉంటారని, వారు జీవితాంతం ప్రజల ఆశీస్సులతో నిండు నూరేళ్లు హాయిగా ఆనందంగా జీవించాలని ధర్మశ్రీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,గ్రామ పంచాయతీ,సచివాలయం సిబ్బంది. వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# నేడు అమీనాబాద్ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం

రాజవొమ్మంగి, అక్టోబరు 26, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ పంచాయతీలో శుక్రవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరగనున్నది. ఈపంచాయతీలో అమీనాబాద్, అమీనాబాద్ కాలనీ, వణకరాయి గ్రామాలు కలిపి సుమారు 619 కుటుంబాలు 1,948 జనాబా ఉ న్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రూ.7 కోట్ల 8లక్షల71 వేల500లు పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందారు. 7కోట్ల 6లక్షల 71 వేల 500లు కాగా, వాటిలో పెన్షన్లు 288 మందికి రూ.3 కోట్ల 12 లక్షల 72 వేలు, అమ్మఒడి పథకంలో 152 మందికి రూ.89 లక్షల 31వేలు, విద్యాదీవెనలో 16 మందికి రూ.5లక్షల 52వేలు, వసతిదీవెన 12 మందికి రూ.7లక్షల 80వేలు, రైతుబరోసా 239 మందికి రూ.1కోటి 20 లక్షల 96వేలు, వైయస్ఆర్ ఆసరా 277 మందికి రూ.10 లక్షల 83 వేల 386లు, వైయస్ఆర్ చేయూత 91 మందికి రూ.46 లక్షల 87 వేల 500లు, చేదోడు పథకంలో 15 మందికి రూ.4లక్షల 20 వేలు, తోడు పథకంలో 28 మందికి రూ.8లక్షల 40 వేలు, కాపునేస్తం 39 మందికి రూ.17లక్షల 85వేలు, వాహన మిత్ర 8మందికి రూ.2లక్షల 30 వేలు, టైలర్లు 9మందికి రూ.2లక్షల 30 వేలు, నలుగురు నాయిబ్రాహ్మణులు రూ.1లక్ష, ముగ్గురు రజకులకు రూ. 60వేలు, ఐదుగురు పాస్టర్లు రూ. 25వేలు, వైయస్ఆర్ బీమా ఆరుగురుకి రూ.5లక్షలు, పోడు పట్టాదా రులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా 105 మంది రూ.28 లక్షల 35 వేలు, ప్రభుత్వ పథకంలో ఇళ్ళ కు ఇద్దరుకి రూ.3లక్షల 60 వేలు, పెళ్ళికానుక ఇద్దరుకి రూ.2లక్షలు కలిపి రూ.7 కోట్ల 8లక్షల 71 వేల 500ను ఈ ప్రభుత్వ పాలనలో అందాయి. ఆర్అండ్‌బి రహదారి పక్కనే ప్రజల చెం తన నూతన సచివాలయ, రైతుభరోసా భవనాలను ఏర్పాటు చేసి ప్రజల వద్ధకే సేవలు రావడం విశేషం.

# గ్రామసభలో రూ.70 లక్షల విలువైన ఉపాధి హామీ పనులు గుర్తింపు

రాజవొమ్మంగి, అక్టోబరు 26, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామ సచివాలయంలో గురువారం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు అద్యక్షతన ఉపాధిహామీ పథక 2024..25సం. పనులు గుర్తింపు గ్రామసభ జరిగింది. ఈసందర్భంగా గుర్తించిన పనులను ఏపిఓ సురేష్‌కుమార్ సభలో వెల్లడించారు. 50 ఉపాధిహామీ పనులు ద్వారా 15,500 పని దినాల్లో కల్పనలో రూ.70.66 లక్షలు వేతనదారులకు పని నిమిత్తం వేతన సొమ్ములను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంకా గుర్తించి పనులను పరిశీలన చేయడం జరుగుతుందని ఏపిఓ అన్నారు. సర్పంచ్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధిహామీ ద్వారా పొలాల అభివృద్ధి పనులు, ఉద్యానవన పంటలు సాగు, రాతి కట్టడాలు, పుంత రోడ్లు ఇలా అనేక ఉపయోగపడే పనులకు వినియోగించుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ ఆర్థిక అభివృద్ధితో బాటు స్థిరాస్తులు అభివృద్ధికి ఉపాధి పనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఏపిఓ సురేష్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ వై.సుబ్బారెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్ కోటం రాంబాబు, వార్డుమెంబరు పిప్పల వెంకటరమణ, వీఆర్వో నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రాంప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్ దివ్య, అగ్రికల్చర్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, వలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు. లబ్బర్తి సచివాలయంలో సర్పంచ్ మిరియాల సత్యవతి అద్యక్షతన ఉపాధి హామీ గ్రామసభ జరిగింది.

## ప్రజా రాజకీయ చైతన్యం కోసమే సిపిఎం బస్సుయాత్ర



వి.ఆర్.పురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ప్రజల్లో రాజకీయ చైతన్యం రగిలించటం కోసమే సిపిఎం బస్సుయాత్రని ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సాయం చిన్నబాబులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రం రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవనంలో అక్టోబర్ 30 నుండి నవంబర్ 15 వరకు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన బస్సు యాత్ర గోడపత్రిక పోస్టర్‌ను పూనెం సత్యనారాయణ, సోయం చిన్నబాబులు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్‌రావు నాయకత్వంలో ప్రజా రక్షణ భేరి బస్సుయాత్రను అక్టోబర్ 30న పార్వతీ పురం జిల్లా, సీతంపేటలో సిపిఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రారంభిస్తారన్నారు.

**ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర సాగేదిలా....**

అక్టోబర్ 30న పార్వతీపురం జిల్లా, సీతంపేటలో ప్రారంభమై, నవంబర్ 4న జిల్లాలోని రాజోమంగి, అడ్డతీగల, 5న మారేడుమిల్లి, చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం, ఎటపాక మండలం తోటపల్లికి చేరుకుంటుంది. అక్కడి నుండి వివిధ ప్రాంతాల గుండ సాగి నవంబర్ 15న విజయవాడ చేరుకొని భారి బహిరంగ సభతో ముగుస్తుంది. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోడి మల్లయ్య, చీరపు తాతబాబు, చల్లా హజ్రత్, పార్టీ కార్యకర్తలు గూటాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులు నుండి మహిళలకు పిల్లలకు రక్షణపై వ్యాసరచన పోటీలు

యలమంచిలి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఉన్నత అధికారులు ఆదేశాల ప్రకారం యలమంచిలి సర్కిల్ పరిధిలో సిఐ గఫూర్ సూచనలతో పట్టణ ఎస్సై పాపి నాయుడు గురువారం ఎలమంచిలి పట్టణంలో కోర్టు పేట హైస్కూల్ విద్యార్థులకు లైంగిక వేధింపులు నుండి మహిళలకు పిల్లలకు రక్షణ సామాజిక పాత్ర అనే అంశంపై పట్టణ పోలీసులు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ పోలీస్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు ట్రైన్ నుంచి జారిపడి ప్రయాణీకుడికి తీవ్ర గాయాలు

యలమంచిలి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

యలమంచిలి రైల్వే స్టేషన్‌లో ఒకటో నెంబర్ ప్లాట్‌ఫారంపై గురువారం ఉదయం విశాఖపట్నం నుండి హైదరాబాద్ వెళ్తున్న ఈస్ట్ కోస్ట్ ట్రైన్ భోగి నుంచి ప్రయాణికుడు జారిపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే రైల్వే స్టేషన్ సిబ్బంది 108 వాహనంలో ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు ప్రయాణికుడు పూర్తి వివరాలు తెలియ రావలసింది ప్రయాణికులకు చెయ్యి కాలు ఈ ప్రమాదంలో విరిగిపోయాయి.

## మండల కేంద్రంలో అన్నసంతర్పణ

### పాల్గొన్న వైఎస్సార్సీపీ నాయకుడు గంపరాయి సూరయ్య

పెదబయలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త



మండల కేంద్రంలో వెలసిన శ్రీ శ్రీ దుర్గ దేవత హరి హర పుత్ర మోటార్ యూనియన్ ఆధ్వర్యంలో సోమ వారం భక్తులకు అన్న సమారాధన చేశారు. అన్న సమారాధనకు దుంబ్రిగుడ మండలం నుండి జగనన్న సేవ చేస్తూ చైర్మన్ నిర్మల ఇప్పించిన రూ.50 వేల ఆర్థిక సహాయంతో హరిహర పుత్ర మోటార్ యూనియన్ భవాని భక్తులు సోమవారం వారపు సంత నాడు వైఎస్సార్సీపీ గంపరాయి సూరయ్య సమక్షంలో అనసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పాంగి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

పెదబయలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పెదబయలు మండలం అడుగులాపుట్ సచివాలయం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి స్థానిక వైద్య అధికారి సింధూరం పాడల్వైస్ ఎంపీపీ వంతాల సోనే స్థానిక సర్పంచ్ కొర్రా వరలక్ష్మి మండల అభివృద్ధి అధికారి లొందద పూర్ణయ్య రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సింహాచలం ఎంపిఎహ్ఓ జర్రే వెంకటరావు సూపర్‌వైజర్ ఒంద్రు సింహాచలం విఆర్ఓ కాతారి సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

హుకుంపేట,అక్టోబర్ 26, ప్రభాతవార్త



మండల కేంద్రానికి సమీపాన గల డీ.చింతల వీధి గ్రామంలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనాన్ని తగలబెట్టారు. అదే గ్రామానికి చెందిన పాంగి కామరాజుకు చెందిన పల్సర్ ద్విచక్ర వాహనం తన ఇంటీ బయట పెట్టాడు. అయితే బుధవారం అర్ధరాత్రి సమయంలో పెద్ద పెద్ద మంటలు చెలరేగుతుండగా ఆ శబ్దాలను విని కామరాజు భార్య లలిత బయటకు వచ్చి చూడగా ఒక్కసారిగా పెద్ద మంటలను చూసి భయపడి పెద్ద పెద్ద కేకలు వేసి అందరిని పిలువ సాగింది. అప్పటికే ద్విచక్ర వాహనం సగభాగం పైగా కాలి బూడిదయింది. తమ ఇరుగుపొరుగువారు నీటిని తీసుకువచ్చి మంటల్ని అదుపు చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో కాగడాలతో డీజిల్ ఇంధనం పోసి ద్విచక్ర వాహనాన్ని తగలబెట్టారు. ఈ విషయంపై హుకుంపేట పోలీస్ స్టేషన్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ... ఒకరికి గాయాలు

హుకుంపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త



ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘ టనలో ఒకనికి తీవ్రగాయాలు కాగా మరొకరికి స్వల్ప గాయా లతో బయటపడ్డాడు. దీనికి సంబంధించిన వివరాలు ప్రకారం హుకుంపేట మండలం కొట్నాపల్లి రైతు భరోసా కేంద్రం సమీపంలో గురువారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు గాయాల పాలయ్యారు. హుకుంపేట మండలం దుర్గం పంచాయతీ పాలమామిడి గ్రామానికి చెందిన తామర్ల వెంకట్, రంగి సింగ్ సత్యనారాయణలు హుకుంపేటలో తమ సొంత పనులు నిమిత్తం బయలుదేరి వెళ్తుండగా, ఇదే క్రమంలో పాడేరు నుంచి విశాఖపట్నంకి చెందిన భరత్, తమ స్నేహితులతో చాపరాయికి ద్విచక్ర వాహనంపై విహారయాత్రలకు బయలుదేరి వెళుతుండగా కోట్నాపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనంతో ఢీకొన్నాయి. ఈ సంఘటనలో వెంకట సత్యనారాయణ తీవ్ర గాయాలు పాలు కాగా వైద్య చికిత్స నిమిత్తం పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలతో బయటపడ్డ భరత్‌నీ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై స్థానిక ఎస్సై బి.సతీష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి

### కార్యక్రమం విజయవంతం కావాలని దుర్గమాత గుడిలో ప్రత్యేక పూజలు చేసిన మండల టీడీపీ నాయకులు

ముంచంగిపుట్టు, అక్టోబర్ 26,ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం కర్రీముఖిపుట్టు పంచాయతీ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా నారా భువనేశ్వరి చేపడుతున్న నిజం గెలవాలి అనే కార్యక్రమం విజయవంతం కావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో దుర్గమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేసి నిర్బంధించడంతో బాధతో మృతి చెందిన వారి కుటుంబానికి పరామర్శించడానికి నిజం గెలవాలి అంటూ ముందుకొస్తున్న భువనేశ్వరి అమ్మకు ప్రజలందరు అండగా నిలవాలని రాష్ట్రంలో వైసీపీ జగన్ రెడ్డి ప్రభుత్వం అరాచకపాలన సాగిస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయకుండా అన్యాయంగా అరెస్టు చేయడం దుర్మార్గమని ఎప్పటికైన చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ఎప్పటికి న్యాయమే గెలుస్తుందని నిజం ఎప్పటికి గెలుస్తుందని రాబోయే ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని తెలిసే జగన్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పూరీతంగా అరెస్టు చేశారని ప్రజలందరు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికలో వైసీపీ ప్రభుత్వనికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు చేసి ఎన్ని ఇబ్బందులు పెట్టిన చివరికి నిజమే గెలుస్తుందని పాంగి శాస్త్రిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రిబాబు మాజీ మండల అధ్యక్షులు నీలకంఠం పాత్రో సీబీన్ యువ నాయకులు సుబ్రహ్మణ్యం నాగేష్ రఘు యువగలం నాయకులు సూర్యనారాయణ గంగాధర్ నగేష్ నరేష్ పార్టీ సీనియర్ నాయకులు కిముడు రామదాసు కొచ్చో రామదాసు మత్యరాజు త్రినాధ్ రాము ధనుంజయ గురుమూర్తి చిరంజీవి బాబూజీ లోకేష్ గురలాభయాలు గోపాల్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రీస్కూల్ పిల్లలకు బ్యాగుల పంపిణీ

రంపచోడవరం, అక్టోబర్ 26, ప్రభాతవార

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు డ్రాప్ అవకుండా ఉండేందుకు వీఆర్వో సంస్థ (విలేజ్ రీ ఆర్గనైజేషన్) వచ్చేస్తుందని ఫాదర్ ఇమ్మానియేల్ అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ సమావేశపు హాలులో గురువారం విఆర్ఓ సంస్థ ద్వారా అంగన్వాడి ప్రీస్కూల్ పిల్లలకు బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫాదర్ ఇమ్మానియేల్ మాట్లాడుతూ విఆర్ఓ సంస్థ ఆంధ్రప్రదేశ్‌తో పాటు మరో నాలుగు రాష్ట్రాల్లో ఎస్సీ ఎస్టీ వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తుందని తెలిపారు. జగ్గంపేట ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు సాయంత్రం ట్యూషన్ చెప్పేందుకు టీచర్లు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు వల్ల పిల్లలు బడే మానకుండా ఉండేందుకు దోహదం చేస్తాయన్నారు. ప్రభుత్వంతో కలిసి ఇళ్ల నిర్మాణంలో పాలుపంచుకున్నట్లు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఏటా టైలరింగ్, డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాలలో ఆర్థిక అభివృద్ధి కోసం జీడి మామిడి పిక్కల ప్రాసెసింగ్ యూనిట్ ఇచ్చినట్లు తెలిపారు. అంగన్ వాడిలో ప్రీ స్కూల్ పిల్లలకు విఆర్వో సంస్థ ద్వారా 1000 బ్యాగులు పంపిణీ చేశారు. రంపచోడవరం సిడిపిఓ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రీ స్కూల్ పిల్లలకు బ్యాగులు కావాలని కోరడంతో వెయ్యి బ్యాగులు ఇచ్చారని తెలిపారు రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆమె కోరారు. విఆర్ఓ సంస్థ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రీస్కూల్ ద్వారా ప్రాథమిక విద్యకు పునాది పడుతుందన్నారు. అంగన్వాడి సూపర్‌వైజర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పీఎం పాలెం, అక్టోబర్ 26, ప్రభాతవార్త



విశాఖపట్నంలో జరుగుతున్న పలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలను డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు సందర్శించి పేషెంట్‌లతో సంభాషించి ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇవి గ్రామీణ ప్రాంతం ఐన భీమిలి ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పెద్దిపాలెం, పట్టణ ఆరోగ్య కేంద్రములలో గల 23 సచివాలయాలలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో ఓపీ సాయంత్రం 6 గంటల వరకు 509 మంది, పట్టణ ప్రాంతంలో 8925 మంది మొత్తం 9434 వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఓపీలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు తెలియచేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ భూ సమేత విజయ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో భజనలు

మాధవధార, అక్టోబర్ 26, ప్రభాతవార్త



శ్రీ భూ సమేత విజయ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, అప్పయ్య నగర్, విశాఖపట్నం నందు ధర్మ ప్రచార వారోత్సవాలలో భాగంగా 5వ రోజు శ్రీ రామభక్త భజన బృందం వారిచే భజనలు కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని పి.సత్య నారాయణమూర్తి, కార్యనిర్వహణ అధికారి తెలిపారు.

## జీవీఎంసీ పాలక వర్గం మాఫియా గ్యాంగ్

మాధవధార, అక్టోబర్ 26, ప్రభాతవార్త

జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ ఛాంబర్‌లో టీడీపీ, జనసేన కార్పొరేటర్లు మీడియా సమావేశం గురువారం జరిగింది. జివియంసి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇది స్టాండింగ్ కమిటీ బుక్ కాదు వైవీ సుబ్బారెడ్డి బుక్కు అని ఎద్దేవా చేశారు. జీవీఎంసీ పాలక వర్గం మాఫియా గ్యాంగ్ అని మండి పడ్డారు. స్పోర్ట్స్ డైరెక్టర్, ఏడీసి శ్రీనివాస్ కుంభకోణాలు చేయడం రివాజుగా మారుతోందని అన్నారు. చాలా అంశాలు స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమోదించడం ఆనవాయితీగా మారిపోయింది. వైసీపీ కార్పొరేటర్లు నిలదీసిన సిగ్గు లేదా అని ప్రశ్నించారు. రూ.15 లక్షల నిధులు డ్రా చేశారు. చర్య తీసుకోకుండా ఈ మొత్తం వెచ్చించుతున్నారు. న్యాయ పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. వేసవి శిబిరాలు అంటూ పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం చేశారు. 22వ వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మాట్లాడుతూ, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ బేరాలు కుదుర్చుకోవడం కోసమే మేయర్ డైరెక్షన్‌లో నలుగురు షాడో మేయర్లు నిధులు వేసివి శిబిరాలు అంటూ ఏకంగా రూ.1.46 కోట్లు ఖర్చు చేశారు. దీనిపై వైసీపీ గాజువాక కార్పొరేటర్లు సైతం కౌన్సిల్‌లో నిలదీశారు. టీడీపీ, జనసేన కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తే విచారణ చేస్తామన్నారు. రూ.15 లక్షలతో పరికరాలు కొనుగోలు చేశారు అవి ఎక్కడ ఉన్నాయి చెప్పాలి అని డిమాండ్ చేశారు. ఇప్పుడు రూ.5.46 లక్షలకు బిల్లు పెట్టారు అన్నారు. పారిశుధ్య వాహనాలు ట్రాకింగ్ సిస్టం నిమిత్తం గతంలో రూ. 240 బిల్లు ఇచ్చే వారు ఇప్పుడు మూడు రెట్లు అంటే రూ.650 బిల్లు ఇవ్వడం విడ్డూరంగా వుందని, సాక్షాత్తు కమిషనర్ మిత్రుడు కాంట్రాక్టర్ అని పేర్కొన్నారు. వినాయక చవితి, శివరాత్రి, చందనోత్సవం, బీచ్ గజ ఈతగాళ్లు వేతనాలకు 15.60 లక్షలు, చందనోత్సవంలో నీరు కోసం భక్తులు అగచాట్లు పడినా సరే, రూ.6 లక్షల బిల్లు పెట్టారు. ఎన్‌సిసీ సంస్థ 24 గం.ల నీరు సరఫరా కోసం 5.20 కోట్ల పనులు ఆమోదం చేసుకున్నారు. కౌన్సిల్‌లో టీడీపీ, జన సేన అడ్డుకుంటాయి అన్న నెపంతో చిన్న చిన్న పనులుగా విభజించి స్థాయి సంఘం సమావేశంలో ఆమోదించుకుంటున్నారు. ప్రజా రోగ్య శాఖలో 250 పోస్టులు భర్తీ కోసం కౌన్సిల్‌లో అడిగామని గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వడం లేదు. ఏడీసి సన్యాసి రావు 15 పారిశుధ్య కార్మికుల పోస్టుల అమ్మకానికి రంగం సిద్దం చేసుకున్నారు. ఫ్లోర్ లీడర్‌లతో చర్చిం చ కుండా పోస్టు లు భర్తీ చేస్తున్నారు. జీవీఎంసీ పాలక వర్గం దోపిడీ, అరాచకాలు పైన పోరాటం చేస్తా మని హెచ్చిం చారు. మీడియా సమావేశంలో టిడిపి కార్పొరేటర్ గంధం శ్రీనివాస రావు మాట్లాడుతూ, 52 అంశాలు స్టాండింగ్ కమిటీ సమావేశంలో పెట్టారు. అయిపోయిన ఉత్సవాలకు ఇప్పుడు బిల్లులు పెట్టడం అనుమానాలకు తావిస్తుంది. వేసవి క్రీడల శిబిరాలు, 10 వేల సర్టిఫికేట్లు నిమిత్తం, 5.40 లక్షల బిల్లులు పెట్టుకున్నారు. ముద్రణ కాంట్రాక్ట్ తనకు ఇస్తే తక్కువ ఖర్చులో సర్టిఫికెట్లు ఇస్తాను అని సవాల్ చేశారు. రాత్రి ఫుడ్ కోర్టులో 130 దుకాణాలు ఉన్నాయి, అక్కడ అవకతవకలు జరిగాయని చెప్పినా చర్యలు లేవు. వైసీపీ కార్పో రేటర్లు, అధికారులు సొమ్ములు దండుకుని ఫుడ్ కోర్టు నడుపుతున్నారు. వైసీపీ నేత సుబ్బారెడ్డి చెప్పినట్టు మేయర్ నడుచుకుంటారు అన్నారు. టీడీపీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, వేసవి శిబిరాల్లో సర్టిఫికేట్‌ల ముద్రణకు కూడా నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.

## నేడు అరకులో స్పందన

పాడేరు అక్టోబర్ 26, ప్రభాతవార్త

ఈనెల 27వ తేదీ శుక్రవారం అరకులో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అరకు ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించే స్పందనకు జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. స్పందన కార్య క్రమం ఉదయం 10గం.కు ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు. స్పందన అనంతరం శాఖాధికారులు సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. అరకులో స్పందన ఉన్నందున పాడేరులో స్పందన రద్దు చేయడం జరిగిందని, ప్రజలు గమనించి పాడేరులో స్పందనకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## జల జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, అక్టోబర్26, ప్రభాతవార్త



జల జీవన్ మిషన్ క్రింద చేపట్టిన వివిధ త్రాగునీటి పథకాల పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి నిర్వహించిన హైబ్రిడ్ సమావేశంలో ప్రభుత్వ ఉత్తర్వులు 56, 8181, 918 క్రింద మంజూరైన వివిధ పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు లక్షల రూపాయల లోపు, ఐదు లక్షల రూపాయలు పైబడి పనులు మంజూరయ్యాయని వాటిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కొన్నిచోట్ల సోర్స్ లేకుండా పైప్ లైన్ వేయటం, పైపులు కొనుగోలు చేయటం జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. సోర్స్ ఉండి పైపులైన్ వేస్తేనే మొదటి దశగా అడ్వాన్స్ చెల్లించాలని, పని పూర్తయినాక పూర్తి బిల్లు చెల్లించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనులు ప్రారంభం కాని వాటికి వెంటనే టెండర్లు పిలవాలని, వాటిని సకాలంలో ఓపెన్ చేసి కాంట్రాక్టర్ను నిర్ణయించాలని ఆదేశించారు. ప్రస్తుతము ఒక కాంట్రాక్టర్కు ఐదు పనులు మాత్రమే అప్పగించడం జరుగుతుందని క్షేత్రస్థాయిలో ఇబ్బందులను అధిగమించడానికి ఒక్కో కాంట్రాక్టర్కు 10 పనుల వరకు అప్పగించవచ్చని కలెక్టర్ నిర్ణయించారు. అయితే సంబంధిత పనులను సబ్ కాంట్రాక్టర్కు అప్పగించకూడదని నిబంధన విధించారు. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శికి ప్రతిపాదిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు 56 లో 3325 పనులు మంజూరు కాగా 325 పనులు పెండింగ్లో ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ ఉత్తర్వులు 8181 క్రింద 2,260 పనులు మంజూరు కాగా సుమారు 575 పనులు పెండింగ్ లో ఉన్నాయని, వాటికి సంబంధించి త్వరగా పనులు ప్రారంభించాలని, అవసరమైనచోట్ల తిరిగి టెండర్లు పిలవాలని ఆదేశించారు. టెండర్ సమయం పూర్తయినా పనులు పూర్తికాని కాంట్రాక్టర్లను హెచ్చరించాలని ఆదేశించారు. నాణ్యత లోపాలు లేకుండా పనులు సక్రమంగా జరగాలని, క్వాలిటీ చెక్ త్వరగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులు 918 క్రింద సుమారు 1300 పనులు మంజూరు అయినందున, నామినేషన్ పద్ధతిలో చేపట్టిన పనులు మినహాయించి మిగిలిన వాటికి టెండర్ల పిలవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ హైబ్రిడ్ సమావేశంలో పాడేరు నుండి జలజీవన్ మిషన్ కార్యనిర్వాహక ఇంజనీర్ లీలా కృష్ణ, పాడేరు డివిజన్ 11 మండలాల సహాయ ఇంజనీర్లు పాల్గొనగా మిగిలిన 11 మండలాల సహాయ ఇంజనీర్లు, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చైతన్య వీడియో కాన్ఫరెన్స్ సిస్టంలో పాల్గొన్నారు.

## జీవ వైవిధ్యం,అటవీ,జీవరాసుల సంరక్షణతోనే సుస్థిరత సాధ్యం: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త



జీవ వైవిధ్యం నేల, అడవి, నీరు, కలపేతర అటవీ ఫలసాయాలు, ఔషద, సుగంధ మొక్కలు, ఇతర జీవరాశులను సంరక్షించుకుంటేనే సుస్థిరత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కలక్టరేట్ సమావేశ మందిరంలో జీవ వైవిధ్యభరిత వ్యవసాయ విధానాలు, సుస్థిర భూవనరుల యాజమాన్య కార్యక్రమం పై నిర్వహించిన వర్క్ షాప్‌ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ పరిరక్షణ, జీవ వైవిధ్యం, ప్రకృతి వ్యవసాయం, సహజ వనరుల పరిరక్షణ ద్వారా గిరిజనులకు జీవనోపాది భద్రత కల్గుతుందని పేర్కొన్నారు. అవసరమైన నేల, నీటి సంరక్షణ పనులు, వాటర్ స్ట్రక్చర్ పనులకు ఎంజిఎన్ ఆర్జీఎస్ లేబర్ కాంపోనెంట్ నిధులను ఉపయోగించాలని సూచించారు. లెన్‌ఆర్జీఈఎస్ నీటి పారుదల, అటవీ, వ్యవసాయ, ఉద్యాన అనుభంద శాఖల అధికారులు ఈ లాండ్స్కేప్ అభివృద్ధి కార్యక్రమానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. పశువుల మేత, పశువుల అభివృద్ధి కొరకు పశు సంవర్ధక శాఖలో ఉన్న పథకాలను ఉపయోగించుకొని లబ్దిదారులు లబ్ది పొందాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఫార్మ్ పాండ్లను గుర్తించాలని, రైతు భరోసా కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైన్ ఫారెస్ట్ అలయన్స్ కన్సల్టెంట్లు డా.కె.సుదీర్, ఎన్.హేమలత, వాసన్ అసోసియేట్ డైరెక్టర్ డా.ఎంఎల్. సన్యాసిరావు, ఫౌండేషన్ ఎకలాజికల్ సెక్యూరిటీస్ ప్రతినిధి ఆర్. కౌసలేందర్ రావు, సీనియర్ మేనేజర్ పి. నాగేంద్రప్రసాద్, వ్యవసాయ,ఉద్యాన శాఖల జిల్లా అధికారులు బి ఎస్. నందు, ఎ. రమేష్ కుమార్, స్పైసేస్ బోర్డు క్షేత్రాధికారి బి.కళ్యాణి, డిఆర్డిఎ పిడి వి.మురళి, ఐసిడిఎస్ పీడి ఎన్.సుర్యలక్ష్మి, డిఎఫ్ఓ కె. వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## లక్కవరపు పేటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

### ప్రజల క్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్

గూడెంకొత్తవీధి, అక్టోబర్ 26, ప్రభాతవార్త



ప్రజల క్షేమమే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం లకవరపుపేట పంచాయితీ కేంద్రంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సుమారు 413 మంది ప్రజలు పాల్గొని వైద్య సేవలు పొందారు. ఈపిఓపిఆర్డి పాపారావుతో పాటు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. వైద్యులు డాక్టర్ పృద్విష, డాక్టర్ కె వినయ్ కుమార్, డాక్టర్ కోమలి, డాక్టర్ సుమంత్, డాక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

అడవి జంతువుల ప్రాణాలు తీసేందుకు కరెంటు వినియోగిస్తున్న వేటగాళ్లు

## కరెంటు సరఫరా తరచూ నిలిచిపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలు గ్రామాల ప్రజలు

గూడెంకొత్తవీధి అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండలంలో కొంతమంది అడవి పందులకు కరెంటు పెట్టి వేటాడుతున్న సంగతి వెలుగులోకి వచ్చింది. చింతపల్లి నుండి పెదవలస లైన్ 11కేవీ విద్యుత్తు సప్లై నిలబడకపోవటంతో పది రోజులుగా కరెంటు రాత్రి పూట సరిగ్గా ఉండటం లేదు. విద్యుత్ శాఖ లైన్మెన్లు ప్రాబ్లం ఎక్కడ ఉందా అని ఎన్నిసార్లు తనిఖీలు చేసిన సప్లై నిలబడేది కాదు. అయితే పెదవలస లైన్లో దామనాపల్లి, సంకాడ పెదవలస,లకవర పేట, దేవరపల్లి, రింతడా పంచాయతీ గ్రామాలకు విద్యుత్ సప్లై చేస్తున్నారు. కొంతమంది వేటగాళ్లు 11 కె.వి విద్యుత్తు స్తంభాల నుండి బైండింగ్ వైర్లు పెట్టి అడవిపందులకు కరెంట్ పెట్టి వేటాడుతున్నారు. దీనివల్ల ఈ పంచాయతీ గ్రామాలకు రాత్రివేళ విద్యుత్తు సప్లై నిలిచిపోతుంది. దీనివల్ల ప్రజలు చీకట్లో రాత్రులు గడపవలసి వచ్చేది. కొంతమంది వేటగాళ్లు విద్యుత్ పెట్టి అడవి పందులను వేటాడుతున్నారని తెలుసుకున్న విద్యుత్ శాఖ లైన్మెన్లు సురవరం గ్రామం నుండి జడుమూరు కొండల్లో అడవిపందుల కోసం కరెంటు వైర్లు పెడుతున్నారు అని తెలుసుకొని తనిఖీలు చేయగా లైన్మెన్ లకు అడవి పందుల కోసం పెట్టిన విద్యుత్ వైర్లు బైండింగ్ వైర్లు కనిపించాయి. లైన్మెన్లు బైండింగ్ వైర్లను తొలగించి వేటగాళ్లను పట్టుకోవటం కోసం ప్రయత్నం చేసిన దొరకపోవడంతో వెనుతిరిగారు. పెదవలస లైన్ లో దామనపల్లి పంచాయతీలో కూడా కొంతమంది అడవి పందులకు కరెంటు పెడుతున్నట్లు తెలిసిందని రాత్రులు విద్యుత్తు పెట్టి ఉదయాన్నే తీసేస్తున్నారని దీనివల్ల చాలా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, పలువురు వాపోతున్నారు. కొంతమంది స్వార్థానికి 100 గ్రామాల ప్రజలు కరెంటు లేక ఇబ్బంది పడుతున్నారు. ఎవరైనా కరెంటు అడవిపందులను పట్టుకోడానికి పెడితే తమకు తెలియజేయాలని విద్యుత్ శాఖ లైన్మెన్లు కోరుతున్నారు.

## విశాఖలో మరో విషాదం

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

విశాఖలో మరో విషాదం నెలకొంది. నగరంలోని తెలుగు తల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జిపై బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా మరొకరు కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నారు. ముగ్గురు యువకులు ఓ మోటార్ బైక్‌పై మితిమీరిన వేగంతో ప్రయాణించి ప్రమాదానికి గురయ్యారు. పోలీసుల సమాచారం మేరకు తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి మండపేట ప్రాంతానికి చెందిన కాపారపు శ్యామ్(21), కాపారపు రాజు(20) ఇళ్లకు సున్నాలు వేసే పని నిమిత్తం విశాఖ నగరానికి వచ్చారు. అనకాపల్లి కొత్తూరు మండలానికి చెందిన తోట హర్ష(18) కలిసి అర్ధరాత్రి వేళలో బీచ్ రోడ్డు కి వెళ్లారు. గురువారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో తిరిగి వస్తుండగా తెలుగు తల్లి ఫ్లైఓవర్ మీద ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీ కొట్టి కిందపడ్డారు. దీంట్లో భాగంగా కాపారపు శ్యాం, తోట హర్ష తలలకు తీవ్ర గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందారు. కాపారపు రాజును చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కి తరలించగా అక్కడ కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజిహెచ్ తరలించారు. కేసు నమోదు చేసి టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కాఫీ, మిర్యాలుకు మద్దతు ధర తెలిపి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

అరకులోయ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పాడేరు ఐటిడిఏ అరకు కాఫీ, మిరియాలకు గిట్టుబాటు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, రైతులకు పరికరాలు ఉచితంగా ఇవ్వాలని ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలదేవ్ పాల్గొని మాట్లాడారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు ఐటిడిఏ 11 మండలాల్లో ఆదివాసులు ఆర్థిక వనరు కాఫీ మిర్యాల పంటలు విస్తారంగా రైతులు సాగు చేస్తున్నారని, సుమారు 15 మెట్రిక్ టన్నులు పండిస్తున్నారని, అయితే సరైన గిట్టుబాటు ధర లేక ఆదివాసి రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారన్నారు. దళారీల చేతుల్లో మోసాలకు గురవుతున్నారని తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని కాఫీ, మిరియాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పార్చ్ మెంట్ కాఫీ కిలో 500, చెర్రీ కాపీ కిలో 250, పండు కాఫీ కిలో రూ.100, మంచి మిరియాలు కిలో రూ.1000 చెప్పున కొనుగోలు చేయాలన్నారు. మిరియాల పంట సేకరణకు వ్యక్తిగత నిచ్చెనలు ప్రతి రైతుకి ఇవ్వాలని కాఫీ పంట ఆరబెట్టుకునేందుకు ప్లాట్ఫారం ఇవ్వాలని, ఫల్ ఫర్ మిషన్ తార్పాన్లు ప్రతి రైతుకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరకు కాఫీని 2 జీ సమ్మిట్‌లో చాలా గొప్పగా ప్రచారం చేశారని, దేశ విదేశాల ప్రతినిధులను మంత్ర ముగ్ధుల్ని చేసిన అరకు కాఫీ పండించే రైతులకు మాత్రం కనీసం గిట్టుబాటు ధర లేకపోవడం, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం అత్యంత దుర్మార్గమని, తక్షణమే ప్రభుత్వం ఐటిడిఏ జోక్యం చేసుకొని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో ఆందోళనకు సిద్ధమవుతామని తెలియజేస్తున్నారు. ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు జి బుజ్జిబాబు మండల నాయకులు జగన్నాథం, హరి, రత్నకుమారి, నానిబాబు, గురుమూర్తి పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ 175 సీట్లు గెలుపే లక్ష్యం

### పెద్దవలస గ్రామంలో చిన్నారావు ఆధ్వర్యంలో వైనాట్ 175 కార్యక్రమం

అరకులోయ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మరలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, రాబోయే ఎన్నికల్లో 175 సీట్లు సాధించాలని, మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కాంక్షిస్తూ గురువారం ఆ పార్టీ నాయకుడు పాంగి చిన్నారావు ఆధ్వర్యంలో అరకులోయ మండలంలోని లోతేరు పంచాయతీ పెదవలసలో వైనాట్ 175 పేరుతో ర్యాలీ, సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వైఎస్సార్ సీపీ నేతలు వివరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు పెదలబుడు పంచాయితీ మాజీ సర్పంచ్ పాంగి చిన్నరావు మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ 175కి 175 స్థానాల్లో విజయం సాధించేలా అందరూ కలిసి ఐకమత్యంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అలాగే రాష్ట్ర సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో చేపట్టిన ప్రజా సంక్షేమం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చేసిన మంచిని ప్రజలకు వివరించేందుకు ప్రారంభించిన సామాజిక సాధికారత బస్సుయాత్రను విజయవంతం చేయాలన్నారు. జగనన్న నాయకత్వంలో గత నాలుగున్నర ఏళ్లలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడమే లక్ష్యంగా సామాజిక సాధికారత బస్సు యాత్ర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు నియోజకవర్గం సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సమర్ది భాస్కరరావు, బుర్జా సుందరరావు, జర్రా రఘునాథ్, తాంగుల రాందాస్, గుడివాడ ప్రకాశరావు, గొల్లోరి ప్రసాద్, పల్టాసింగి విజయ్ కుమార్, తాంగుల పరశురాం, పాంగి గోవింద్, వంతాల అప్పన్న, జన్ని సోములు, జన్ని రమేష్, గెమ్మెలి రాజు, జగన్నాథం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి!

గరివిడి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని దేవాడలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నాయకులు, ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య సురక్షతో నిరుపేద రోగుల జీవితాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. జగనన్నను ఆదరించాలని, అండగా నిలవాలని కోరారు. సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఎంపిడిఒ గొర్లె బాస్కరరవు, కోనూరు సొసైటీ అధ్యక్షుడు ఎలకల అప్పల నాయుడు, పలువురు వైకాపా నాయకులు, అధికారులు, దేవాడ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా రక్షణ బేరి బస్సుయాత్రను జయప్రదం చేయండి

విజయనగరం అర్బన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ప్రజారక్షణ బేరి పేరుతో సీపీఎం పార్టీ నిర్వహించే బస్సు యాత్రను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎల్‌బిజి భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీపీఎం ప్రజారక్షణ భేరి ప్రజా ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 2న మందసలో సీపీఎం అఖిల భారత నాయకులు బస్సు యాత్రను ప్రారంభించడం జరుగుతుందన్నారు. లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతల్లేని అభివృద్ధి కోసం సీపీఎం ఆధ్వర్యంలో మూడు బస్సు యాత్రలు ప్రారంభమై రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేస్తూ నవంబర్ 15న విజయవాడలో బారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ భారీ బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి అత్యధిక ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. బీజీపీ పాలనలో దేశం అస్తవ్యస్థంగా తయారైందన్నారు. మత విద్వేషాలు సృష్టిస్తున్న బీజీపీ ప్రభుత్వం దేశ సంపదనంతా అదానీ, అంబానీలకు దోచి పెడుతుందని తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజీపీకి రాష్ట్రంలోని అధికార వైసీపీ, రపతిపక్ష టీడీపీ, జనసేన పార్టీలు అంటకడుతున్నాయన్నారు. రాష్ట్రంలోని ప్రదానమైన పోర్టులతో పాటు రాష్ట్ర సంపద అంతా ఒక్కక్కటిగా అదానికి కట్టబెడుతున్నా వైసీపీ, టీడీపీ పల్లెత్తి మాట్లాడటం లేదని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా పోలవరం జాతీయ అధ్యక్షుడు, కడప ఉక్కు ప్యాక్టరీ, రాజధాని నిర్మాణం, ఉత్తరాంధ్ర రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, కేంద్ర విద్యా సంస్థల ఏర్పాటు, రైల్వేజోన్ వంటి విభజన హామీల్లోని ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిన బీజీజీ, అంతటితో ఆగకుండా మన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి గుండెకాయ వంటి విశాఖ పరిరశమను తెగ నమ్మడానికి తయారైందని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో అసమానత లేని అభివృద్ధి కోసం సీపీఎం చేపట్టిన బస్సు యాత్రను, విజయవాడలో జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ రెడ్డి శంకరరావు, టి.వి.రమణ, వి.లక్ష్మి పాల్గొన్నారు.

## అవగాహన కల్పించేందుకే ఓపెన్ హౌస్

విజయనగరం అర్బన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త



పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ ఎం. దీపిక పాల్గొని ప్రసంగించారు. పోలీస్‌శాఖ నిర్వహించే వివిధ ఆయుధాలు, అత్యాధునిక పరికరాలపై అవగాహన కల్పించి వారిలో స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దీపిక మాట్లాడుతూ విధి నిర్వహణలో తీవ్రవాదుతలతో పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల సంస్మరణార్థం గురువారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌శాఖ కేఉలు చేదనలో ఉపయోగించే సాంకేతికత, కమ్యూనికేషన్, బాంబ్ డిటెక్షన్, డిస్పోజల్, వివిధ ఆయుధాలు, డ్రోన్స్ వినియోగం, వేలి ముద్రల సేకరణ, బాడీవార్న్ కెమెరాలు, లాక్ట్ హౌస్ మానటిరంగ్ సిస్టమ్ ట్రాఫిక్ పోలీసులు వినియోగించే బ్రీత్ ఎనలైజర్స్, ఇతర పరికరాలు, నేర పరిశోదనలోను, బాంబ్‌లను పోలీస్ డాగ్ పనితీరు, దిశయాప్ విద్యార్థులకు, ప్రజలకు ఆసక్తి కలిగే రీతిలో వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆస్మాపర్వీన్, సబ్ అదనపు ఎస్పీ ఎస్.వెంకటరావు, ఎస్బీసిఐలు కె.కె.వి విజయనాద, ఈ నర్సింహమూర్తి, డిసిఆర్‌బి సిఐ జె.మురళి, విజయనగరం రూరల్ సి.ఐ టి.వి తిరుపతిరావు, దిశ సిఐ బి.నాగేశ్వరరావు, ఆర్.ఐ ఎస్.గోపాలనాయుడు, ఎ.ఆర్, సివిల్ పోలీసు అధికారులు, సిబ్బంది వివిధ విభాగాల పోలీస్ సిబ్బంది పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్నే అంరదికీ ఆరోగ్య రక్ష

మెంటాడ, అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని ఉద్దంగి గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీలో ఉన్న ప్రజలందరూ తమకున్న సమస్యలను డాక్టర్లకు చూపించుకుని మెరుగైన వైద్యం అందించేలా స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు మండల ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు సూచించారు. ప్రతి టేబుల్ వద్దకు వెళ్ళి పరిశీలన చేసి జగనన్న సురక్ష ఈ కార్యక్రమంలో మెరుగైన వైద్యం ప్రజలందరికీ ఉచితంగా అందుబాటులో ఉంటుందని తెలిపారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ యాప్ అందరూ డౌన్‌లోడు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వైస్ ఎంపిపిలు నాయకులు, వైద్య సిబ్బంది రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోబ్రహ్మ ఆద్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను విజయంతం చేయండి

విజయనగరం అర్బన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త



పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో పట్టణంలో అక్టోబర్ 28 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే ఆనందోబ్రహ్మ ఆద్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆనందో బ్రహ్మ పౌండర్ చైర్మన్ డాక్టర పి.ఎస్.గోపాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల జి.ఎస్.ఆర్ అతిథి గృహంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయనగరం పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంఆ ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సంగీతం, ద్యానం, కూచిపూడి నృత్యాలు, అన్నమాచార్య కీర్తనలు, పాశ్చత్య నృత్యాలు, ప్రముఖ సినీ నేపథ్య గాయకులంచే సినీ సంగీత విభావరి, జబర్దస్త్ కామెడీ, మిమిక్రి, అతిథులు సందేశాలు ఈ కార్యక్రమంలో ఉంటాయన్నారు. ఉత్సవాలకు సంబందించి పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. ఆనందోబ్రహ్మ కార్య క్రమ సీఈవో తులసి, జె.రామారావు, కనక మహలక్ష్మి, రాధ, ధనలక్ష్మి, శ్రీదేవి, జగదీష్‌లతో పాటు పలువురు పిరమిడ్ మాస్టర్‌లు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్ నిశాంత్‌కుమార్

మక్కువ, అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని గురువారం అభివృద్ధి పథకాలను ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలలో రాజీలేకుండా పనులు పూర్తి చేయాలని తెలిపారు. మక్కువ జగనన్న హౌసింగ్ లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. మొత్తం మక్కువ వన్ పరిధిలో 291 మంజూరు కాగా 91 పూర్తి చేశామని హౌసింగ్ ఎఈ ఎ.సింహచలం కలెక్టర్‌కు తెలిపారు. వివిధ దశలలో ఉన్న 200 ఇళ్లను నవంబర్ నెలకి పురోగతిలో తీసుకురావాలని సిబ్బందికి కలెక్టర్ ఆదేశించారు. కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులను దశలవారీగా పురోగతి సాధించాలని నూరుశాతం మంజూరైన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలు లబ్ధిదారులకు అందేవిధంగా చూడాలని, సబ్సిడీ ధరపై అందిస్తున్న నిర్మాణ వస్తువులు లబ్దిదారులు వినియోగించుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. సిమెంటు, ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఆవాల సూర్యనారాయణ, ఈవోపీఆర్‌డి దేవకుమార్ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులను ఆకస్మిక తనిఖీలు

పార్వతీపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త



విజయవాడ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కమీషనర్ రవిప్రకాష్ ఆదేశాల ఏరకు స్పెషల్ ఎన్ఫర్స్మెంట్ బ్యూరో డిప్యూటీ కమీషనర్ క్రైం ఏపిహెడ్ క్వార్టర్స్ విజయవాడ పి.శ్రీదేవి గురువారం పార్వతీపురం మన్యం జిల్లా అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టులు కూనేరు, పి.కోనవలస చెక్‌పోస్టులను ఆకస్మికంగా తనిఖీలు చేసి విధుల్లో ఉన్న సిబ్బందికి తగు సూచనలిచ్చారు. వాహణాలను నిరంతరం తనిఖీ చేయాలని అలాగే గంజాయి, అక్రమ మద్యం, సారా లంటి నిషేదిత పదార్థాలను ఆంధ్ర ప్రాంతానికి రాకుండా నిరోదించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఎస్ఈబి ఇన్‌స్పెక్టర్ ఎల్.ఉపేంద్ర పాల్గొన్నారు.

## టెన్త్, ఇంటర్మీడియట్ కోర్సులకు దరఖాస్తు ఆహ్వానం

పార్వతీపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

2023-2024 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం పదోతరగతి, ఇంటర్మీడియల్ కోర్సులకు దరఖాస్తుకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.ప్రేమకుమార్ తెలిపారు. అర్హత గల అభ్యర్థులు వెంటనే డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు ఏపిఒపెన్‌స్కూల్ ఏపి జిఒవి డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని అభ్యర్థులకు దగ్గరలో గల ఓపెన్ స్కూల్ సెంటర్‌లో ఒరిజనల్ సర్టిఫికేట్‌లు సర్పించి, ఫీజ్ చెల్లించి ప్రవేశం పొందవచ్చని అన్నారు. పదోతరగతి ప్రవేశం పొందాల్సిన విద్యార్థులు ఆగస్టు 31వ తేదీ నాటికి 14 సంవతసరాలు వయస్సు కలిగి ఉంఆలని, ఆడ్మిషన్లకు రికార్డ్‌షీట్ లేదా టీసీతో పాటు అభ్యర్థి ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్, తండ్రి, తల్లి ఆధార్‌కార్డు, కులదృవీకరణ పత్రం, దివ్యాంగుల విద్యార్థులు వారి వైద్య దృవీకరణ పత్రం ఇవ్వాలని ఇంటర్ ప్రవేశం పొందాల్సిన విద్యార్థులు పదోతరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, ఆడ్మిషన్లకు పదోతరగతి పాసు సర్టిఫికేతో పాటు అలభ్యర్థి ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్, తల్లి, తండ్రి ఆధార్‌కార్డు, కులదృవీకరణ పత్రాలు, దివ్యాంగులు విద్యార్థులు వారి వైద్య దృవీకరణ పత్రం సమర్పించాలని ఆయన వివరించారు.

## ఉత్సవాల్లో ప్రథమ చికిత్సా కేంద్రాలు ఏర్పాటు

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరం, విజయనగరం ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు పలు చోట్ల ప్రథమ చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ బాస్కరరావు తెలిపారు. ఈ కేంద్రాలు 24 గంటలూ పని చేస్తాయని ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ కేంద్రాల్లో డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ మేరకు ఆయా కేంద్రాలకు వైద్యులను పారా మెడికల్ సిబ్బందిని నియమిస్తూ ఆదేశాలను జారీ చేశారు.

## జగనన్న ఇళ్ల కాలనీ పనులను పూర్తి చేయాలి

నెల్లిమర్ల, అక్టోబరు 26 ప్రభాతవార్త



జగనన్న ఇళ్ల కాలనీ నిర్మాణాలను లబ్దిదారులు త్వరిత గతిన పూర్తిచేయాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రోజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు సూచించారు. నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేటలో జగనన్న కాలనీ నిర్మాణాలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో మాట్లాడారు. ఇంకా ప్రారంభించని వారు వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇ రొంగలి పవన్‌కుమార్, వార్డు ఎమినిటీస్ కార్యదర్శి దినేష్, వర్క్స ఇనస్పెక్టర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

## ఎపిటిఎఫ్ విజయవాడ ధర్నా పోస్టర్ విడుదల

నెల్లిమర్ల, అక్టోబరు 26 ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఈ నెల 29న ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన ధర్నాకు ఉపాధ్యాయులు తరలి రావాలని ఎపిటిఎఫ్ మండల శాఖ బాధ్యులు ఉంద్రు శ్రీనివాసరావు, కాళ్లఅప్పారావు సూచించారు. జరజాపుపేటలోని ఉన్నత పాఠశాల వద్ద గురువారం మద్యాహ్నం భోజన విరామ సమయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. సిపిఎస్, జిపిఎస్ లను రద్దు చేసి ఓపిఎస్ అమలుచేయాలని, 2003 డిఎస్‌సి వారికి పాత పింఛను విధానం అమలు చేయాలని, జిఓ నం. 117ను రద్దు చేయాలని , ప్రతి నెలా తొలి రోజునే జీతాలు, పింఛను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాసరావు, అప్పారావులతో పాటు ఎన్.బాబ్జీ, సిహెచ్.ఎర్రినాయుడు, ఎన్.విరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ అర్హుల జాబితాను రైతులు పరిశీలించుకోవాలి

నెల్లిమర్ల, అక్టోబరు 26 ప్రభాతవార్త



సామాజిక తనిఖీ కోసం ఇ క్రాప్ అర్హుల జాబితాను ప్రతి రైతుభరోసా కేంద్రంలో ప్రదరి ్శస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎం.పూర్ణిమ వెల్లడించారు. మండలంలోని సారిపల్లి సచివాలయం వద్ద నోటీసు బోర్డు లో జాబితాను అతికించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ నెల 29వ తేదీ లోగా అన్ని గ్రామాల రైతులు ఆయా సచివాలయాల వద్ద జాబితాను పరిశీలించి తమ పేర్లు, సర్వే నంబర్లు, సాగు చేస్తున్న పంట , విస్తీర్ణం తదితర విషయాలను పరిశీలించి అభ్యంతరాలు ఉంటే గ్రామ వ్యవసాయ సహాయకుడుకి తెలియజేయాలని సూచించారు. అభ్యంతరాలను సవరణ చేసి వచ్చే నెల ఒకటో తేదీన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయి విభీషణరావు, పంచాయితీ కార్యదరి ్శ వి.భవానీ, విఎఎ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆసుపత్రిలో బిడ్డతో సహా గర్బిణీ మృతి

### ఆందోళన చేసిన బంధువులు -తమ తప్పేమీలేదన్న వైద్యులు

గజపతినగరం, అక్టోబరు 26 ప్రభాతవార్త



స్థానిక సామాజిక ఆసుపత్రిలో గురువారం ఉదయం గర్బిణీ , కడుపులోని బిడ్డతో సహా మృతి చెందిన సంఘటన వివాదాస్పదమయింది. తీవ్ర అస్వస్థత పరిస్థితిలో ఆసుపత్రికి తీసుకువచ్చారని, తాము అన్ని రకాల జాగ్రత్తలు, వైద్య సేవలు అందించినప్పటికి గర్బిణీ , బిడ్డతో సహా మరణించిందని వైద్యులు చెబుతుండగా, వైద్యుల నిర్లక్ష్యం వల్లనే గర్బిణీ మృతి చెందిందని బంధువులు ఆరోపించారు. దీంతో ఆసుపత్రి వద్ద గురువారం ఉదయం గందర గోళ పరిస్థితి నెలకొంది. వివరాలు ఇలా ఉన్నాయి. బొండపల్లి మండలం గొల్లుపాలెం గ్రామానికి చెందిన గొల్లి ఉష 8 నెలల గర్బిణీ. ఈమెకు బుధవారం రాత్రి నుంచి అప్పుడప్పుడు ఫిట్స్ కనబడడంతో గురువారం ఉదయం ఐదు గంటల సమయంలో బంధువులు ఆటోలో గజపతినగరంలోని సామాజిక ఆసుపత్రికి తీసుకువచ్చి చేర్చారు. అప్పటికే ఆమెకు మరో సారి ఫిట్స్ రావడంతో పాటు శ్వాస క్రియ జరగకపోవడంతో పైపు ద్వారా కృత్రిమ శ్వాస కల్పించామని అయినప్పటికి 7,40 గంటల సమయంలో బిడ్డతో సహా గర్బిణీ మృతి చెందిందని వైద్యులు పేర్కొన్నారు. వైద్యసేవల్లో లోపం లేదని వారు తెలిపారు. అయితే బంధువులు మాత్రం వైద్యుల నిర ్లక్ష్యం వల్లనే ఉష మరణించిందని, ఉష మరణించినప్పటికి కడుపులోని బిడ్డను అయినా బ్రతికించలేకపోయారని బంధువులు ఆరోపించారు. వైద్యులతో వారు వాగ్వాదానికి దిగారు.

## పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించిన చైర్‌పర్సన్

సాలూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త



సాలూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మున్సిపల్ కమిషనర్ జయరాం ఆధ్వర్యంలో 18,19 వార్డులకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిర్వహించగా చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గురువారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా అర్బన్ ఐసిడిఎస్ సీడీపీఓ సత్యవతి సూచన మేరకు థర్డ్‌సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలకు ఎక్కువ పోషన్ అందించే వివిధ రకాల పోషకాహార స్టాల్స్‌ను ప్రదర్శించారు. అక్కడకు వచ్చిన చైర్‌పర్సన్ గర్భిణీల కోసం ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్ణిణీలకు, బాలింతలకు, ప్రీ స్కూల్ పిల్లలకు అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు అందిస్తున్న సేవలు ఎంతో అమోఘమని అబినందించారు. అనంతరం చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ చేతుల మీదుగా గర్బిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, ఎసిడిపిఒ మంగతయారు, సూపర్‌వైజర్ తిరుపతమ్మ, అంగన్వాడీలు సత్యశ్యామల, సత్య సూర్యకళ, శ్యామల, సంతోషి, సరస్వతి, జయ, అరుణ తదితరులు పాల్గొన్నారు

## ప్రజారక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలి

కురుపాం, అక్టోబర్ 26 ప్రభాతవార్త



సీపీఎం చేపట్టిన ప్రజారక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన ప్రజా ప్రణాళిక పోస్టర్‌ను గురువారం నియోజకవర్గ కేంద్రమైన కురుపాంలో సీపీఎం పార్టీ నాయకులతో కలిసి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రెడి వేణు ఆవిష్కరించారు. అనంతరం వారపు సంతలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 30న ప్రజా రక్షణ బేరి పేరుతో నియోజకవర్గ కేంద్రమైన కురుపాంలో రిగే బారీ బహిరంగసభకు సీపీఎం పోలీస్‌బ్యూరో సభ్యుడు బి.వి రాఘవులు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరవుతారని సభను జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర రాజకీయాలు సొంత అజెండాల చుట్టూ తిరుగుతున్నాయని వీటిని ప్రజా సమస్యలు చుట్టూ మళ్ళించాలని ప్రయత్నం చేస్తున్నామని దీనిలో బాగంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమస్యలపై సీపీఎం చేస్తున్న ప్రజా రక్షణ బేరి కురుపాం సభకు ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు, కోలక అవినాష్, కొల్లి గంగునాయుడు, ఎం.శ్రీనివాసరావు, కోరంగి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## నిర్ణీత సమయానికి సిరిమాను : డిప్యూటీ స్పీకర్

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త



అందరి సహకారంతో నిర్ణీత సమయానికి సిరిమాను రదాన్ని సిద్దం చేసేందుకు అన్ని ముందుస్తు చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఉదయం పైడితల్లమ్మ కల్యాణమండపంలో పైడిమాంబ సేవా సంఘం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని చేపట్టారు. గత సంవత్సరం సిరిమాను ఊరేగింపు ఆలస్యం కావడానికి గల కారణాలపై సమీక్షించారు. సిరిమాను శీల బిగింపు కట్లు కట్టడం ఇరుసుమానుకు సిరిమానును అమర్చడం వంటివి నిర్మాణపు ప్రక్రియలు నిర్ణీత సమయానికి కల్లా పూర్తి చేసే విధంగా చూడాలని హుకుంపేటలోని జాతర ప్రక్రయిలో బాగస్వామ్యం అలయిన వారికి సూచించారు. అలాగే సిరిమాను తయారు చేసే వడ్రంగి ప్రతినిధులతో చర్చించారు. సిరిమానుతో పాటు రదాలు తిరిగే సమయంలో ఇతరులను అనుమతించకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ వారికి సూచించారు. హుకుంపేట వాసులతో గత అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ అందరి సహకారంతో పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతరను వైభవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్వరితగతిన దర్శనాలు జరిగే విధంగా చూస్తున్నామన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పొరపాట్లు పునరావృతం కాకుండా తగు ముందుస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో దేవాదాయ దర్మదాయ శాఖ అర్జెసి ఎం.వి.సురేష్‌బాబు, ఆర్డీవో సూర్యకళ, దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి, డిఎస్పీలు గోవిందరావు, విశ్వనాథ్, ఆలయ ప్రదాన పూజారి బంటుపలి వెంకట్రావు, దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్లు పాల్గొన్నారు.

## ఈ క్రాప్‌లో తప్పుల సవరణకు త్వరపడండి

పాచిపెంట, అక్టోబర్ 26 ప్రభాతవార్త



2023 ఖరీఫ్ సీజన్లో ఈ క్రాప్‌లో నమోదైన పంటల తప్పులు సవరణకు త్వరపడాలని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు రైతుభరోసా కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బందికి ఆదేశించారు. వివరాలు విధిగా రైతుభరోసా కేంద్రాల్లో ప్రదర్శించాలని గ్రామ సభలు నిర్వహించి వివరాలను చదివి రైతులకు వినిపించాలని వ్యవసాయ అధికారి అన్నారు. మోసూరు, పాంచాలి, గురివినాయుడుపేట, మాతుమూరు రైతుభరోసా కేంద్రాలలో ప్రదర్శించిన ఈ క్రాప్‌లో నమోదైన రైతులు వివరాలను పరిశీలించిన అనంతరం ఈ పంట నమోదులో ఏవైనా చిన్న చిన్కన తప్పులు దొర్లినట్లయితే సరి చేసుకోవడానికి ఇదే చివరి అవకాశం అని కాబట్టి ఈ పంటలో నమోదైనా రైతుల వివరాలను గ్రామ సభలలో చదివి వినిపించడమే కాకుండా రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించాలని అలాగే రైతు గ్రూపులలో వాట్సాప్‌ల ద్వారా తెలియజేయాలని ఏవైనా అభ్యంతరాలు ఉంటే వ్యవసాయ కమిషనర్ వారు సూచించిన ప్రొఫార్మలో రాత పూర్వక ఫిర్యాదులను స్వీకరించి వాటిని కరెక్షన్ మాడ్యూల్‌లో అప్లోడ్ చేసి తప్పులను సవరించాలని తెలిపారు. గ్రామ సర్పంచ్‌లకు ఎంపిటిసి సభ్యులకు ఇతర ప్రజా ప్రతినిదులు, పెద్దలకు గ్రామ వ్యవసాయ సలహ మండలి సభ్యులకు అందరికీ వివరాలను పూర్తిగా తెలియజేయాలని నవంబర్ ఒకటో తేదీన సవరణలు పూర్తయిన తరువాత తుది జాబితా లేదని కాబట్టి రైతులందరూ తమపంటల నమోదు వివరాలను తెలుసుకునే విధంగా విస్తృతంగా తెలియజేయాలని గ్రామ వ్యవసాయ సహయకులను ఆదేశించారు. తుది జాబితా ప్రదర్శించిన అనంతరం రైతులు ఈ పంటలో నమోదు చేసుకున్న చరవాణి నెంబర్లను వారి పంటల వివరాలను పంపించడమే కాకుండా ఈ పంట రశీదులను కూడా పంపిణీ చేసి ముట్టినట్లు రశీదులు కూడా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎఎలు బాలకృష్ణ, శ్రీను, గణేష్, దినేష్ పాల్గొన్నారు.

## రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి

గరివిడి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ప్రతీ రైతు ఈ క్రాప్ నమోదు చేసుకుని ప్రభుత్వపరంగా లబ్దిపొందాలని జిల్లా వ్యవసాయ అధికారి వి.టి రామారావు సూచించారు. గురువారం మందిరవలస గ్రామంలో సోషల్ ఆడిట్‌కి సంబంధించి ఈ క్రాప్ నమోదైన రైతుల పేర్లను గ్రామసభలో చదివి వినిపించారు. ప్రతీ రైతు ఈ క్రాప్ నమోదుకి ఉత్సుకత చూపాలన్నారు. రైతులు ప్రభుత్వపరంగా అనేక ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శైలజ, చీపురుపల్లి ఏడిఏ ఎన్.కోటేశ్వరరావు, మందిరవలస రైతుభరోసా కేంరద ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల హక్కుల సాధనకై 29న విజయవాడ

లక్కవరపుకోట, అక్టోబర్ 26 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం హక్కుల సాధన కోసం ఎపీటీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 29న చలో దర్నా చౌక్ కార్యక్రమం విజయవాడలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులందరూ జయప్రదం చేయాలని ఏపిటిఎఫ్ యూనియన్ రాష్ట్ర ఉపాద్యక్షుడు ఎ.సదాశివరావు పిలుపునిచ్చారు. గురువారం ఎల్.కోట మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో రిగిన సమావేశంలో సదాశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్నా ఎందుకు చేస్తున్నారనే విషయంను తెలిపే గోడ పత్రికను ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానన్న సీఎం జగన్ మాట తప్పి కొత్తగా జిపిఎస్ పెన్షన్ విధానాన్ని కొత్తగా ప్రవేశ పెడతామనడం మాట తప్పి ఉపాధ్యాయులకు అన్యాయం చేస్తున్నారని దీనిని కేంద్రం ప్రభుత్వం 2004కి ముందు జాయిన్ ఆయన అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేయక పోవడం దారుణమన్నారు. అలాగే ఉపాధ్యాయులకు ప్రతి నెల జీతాలు పెన్షన్ సక్రమంగా ఇవ్వక పోవడంతో పెన్షన్స్ అందక ఇటు అటు పెన్షనర్లు ఇబ్బంది పడుతున్నామని ఉపాధ్యాయులు జీపీఎస్ జిఎల్ఐ వంటి సెటిల్ మెంటు సంవత్సరాల తరబడి చేయకపోవడం వంటి అనేక సమస్యల పరిష్కారం కోసం ఈ దర్నా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆర్.కృష్ణ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్యసురక్ష

భోగాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా భోగాపురం గ్రామంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పూసపాటిరేగ మండలంలో వెంపడాం గ్రామంలో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యామప్తంగా 45 రోజుల పాటు నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను లాంఛనంగా ప్రారంభించిన సీఎం జగన్మోహన్‌రెడ్డి ఐదు వేల మందికిపైగా డాక్టర్లతో 1.67 కోట్ల కుటుంబాలను కవర్ చేస్తూ 14రకాల డయాగ్నోస్టిక్ కిట్స్ 172 రకాల మందులతో 10,574 ఉచిత ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, జడ్పీటీసీ ్రతినిధి పడాల భాను ప్రకాష్, వైస్ ఎంపిపి ప్రతినిధి పడాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలి

నెల్లిమర్ల, అక్టోబర్ 20 ప్రభాతవార్త



విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నెల్లిమర్ల ఎస్.ఐ పి.నారాయణరావు అన్నారు. నెల్లిమర్ల పోలీస్టేషన్‌లో గురువారం ఓపెన్‌హౌస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని పోలీసులు కార్యకకలాపాలు, విధులు, బాద్యతలపై ఎస్.ఐ నారాయణరావు సమగ్రంగా వివరించారు. పోలీస్‌స్టేషన్లో రికార్డులు నిర్వహణ వైర్లెస్ వినియోగం లాకప్ గదులు, లాఠీలు తుపాకులపై ఆయన విద్యార్థులకు అలవగాహన కల్పించారు.

27-10Pg 9cheli :Layout 1 1/1/02 6:08 AM Page 1





# తిన్న వెంటనే ఇలా చేస్తున్నారా?..

భోజనం చేసిన వెంటనే ఓ కప్పు కాఫీ/టీ తాగడం.. నిద్ర పోవడం.. ఇలాంటి అలవాట్లు ఎంతోమందికి ఉంటాయి. మీరూ అంతేనా? అయితే ఈ అలవాట్లను ఎంత త్వరగా మానుకుంటే ఆరోగ్యానికి అంత మంచిదంటున్నారు నిపుణులు. తెలిసో, తెలియకో చాలామంది చేసే ఈ పొరపాట్ల కారణంగా జీర్ణ వ్యవస్థ పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుందని, తద్వారా కొంతమందిలో లేనిపోని అనారోగ్యాలకు ఇది దారి తీస్తుందని అంటున్నారు. మరైతే భోజనం చేసిన వెంటనే చేయకూడని ఆ పనులేంటో మనమూ తెలుసుకుందాం...

**స్నానం చేస్తున్నారా ?**

తిన్న వెంటనే స్నానం చేయడం కొంతమందికి అలవాటు. అలాంటి వారు ఈ అలవాటును మానుకోవడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. సాధారణంగా తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి, పొట్టకు సరైన మొత్తంలో రక్తప్రసరణ అవసరం. అయితే స్నానం వల్ల ఆ రక్తం చర్మం వైపు ప్రసరించి శరీర ఉష్ణోగ్రతను అదుపు చేస్తుంది. ఫలితంగా ఆహారం జీర్ణం



కావడానికి మరింత ఎక్కువ సమయం పడుతుంది. దీని కారణంగా అజీర్తి వంటి జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతా యంటున్నారు నిపుణులు. అందుకే భోంచేశాక 30 లేదా 40 నిమిషాల తర్వాతే షవర్ చేయమంటున్నారు.

**గంట తర్వాతే ఇవి !** భోజనం చేసిన వెంటనే కొంతమందికి టీ/కాఫీ తాగే అలవాటుంటుంది. అయితే దీనివల్ల మనం తీసుకున్న ఆహారంలోని పోషకాలు, ఐరన్.. వంటివి గ్రహించే శక్తి శరీరానికి క్రమంగా తగ్గుతుందని చెబుతోంది ఓ అధ్యయనం. ఇందుకు వీటిలోని ఫినోలిక్ సమ్మేళనాలే కారణమట! కాబట్టి తిన్న వెంటనే కాకుండా గంటయ్యాక అదీ తక్కువ మోతాదులో తాగితే ఎలాంటి సమస్యా ఉండదట!

ఇక తిన్న వెంటనే గడగడా నీళ్లు తాగేసే వారే లేకపోలేదు. ఇలా చేస్తే తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి పొట్టలో ఉత్పత్తయ్యే ఎంజైమ్స్, జీర్ణ రసాలు.. తక్కువగా విడుదలవు తాయట! ఫలితంగా ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. కాబట్టి భోజనం చేసిన వెంటనే కాకుండా గంటయ్యాక ఓ గ్లాసు నీళ్లు తాగమంటున్నారు నిపుణులు.

**పండ్లు అప్పుడైతే మరీ మంచిదట !...** తిన్న వెంటనే ఏదో ఒక పండు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది అని నిపుణులు చెబుతుంటారు. ఇది నిజమే అయినా భోంచేశాక తీసుకునే కంటే అల్పాహార సమయంలో/పరగడుపున తీసుకున్నట్లయితే వాటిలోని పోషకాలను శరీరం మరింత సమర్థంగా గ్రహిస్తుందని చెబుతున్నారు. మరికొంత మంది నిపుణులు. ఒకవేళ భోజనం తర్వాత తీసుకుంటే ఇతర పదార్థాలతో అది కలిసిపోయి వాటిలోని



సంపూర్ణ పోషకాలు శరీరానికి అందవన్నది వారి అభిప్రాయం! కాబట్టి పండు తినాలనుకుంటే బ్రేక్‌ఫాస్ట్‌గా, మిడ్‌మీల్‌గా (అల్పాహారం, లంచ్‌కి మధ్యలో), అదీ కాదంటే సాయంత్రం స్నాక్‌గా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందంటున్నారు. అయితే ఒక్కొక్కరి ఆరోగ్య స్థితి, శరీర తత్వం ఒక్కోలా ఉంటుంది. కాబట్టి ఈ సమస్యలన్నీ అందరిలో తలెత్తాలని లేదు. అందుకే ఈ అలవాట్ల కారణంగా మీ ఆరోగ్యంలో ఏదైనా అసౌకర్యం కలిగినట్లనిపిస్తే వెంటనే వాటిని ఆపేసి.. డాక్టర్ సలహా తీసుకోవడం మంచిదన్నది నిపుణుల అభిప్రాయం. ❑

# ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో..

పారిశుద్ధ కార్మికుల తరపున పోరాడి.. న్యాయవాదిగా తనేంటో నిరూపించుకున్నారు ఇషాసింగ్. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ పరీక్షలో ఆల్ ఇండియాలో ఆరో ర్యాంకు సాధించిన ఘనత సిమ్రన్‌ది. కృత్రిమమేధ, మెషిన్‌లెర్నింగ్‌లో తనేంటో నిరూపించుకున్న అమ్మాయి అనుష్త. ఐపిఎస్ అయితే ప్రజలకు మరింత సేవ చేయొచ్చన్న లక్ష్యంతో పోలీస్ వృత్తిలో అడుగుపెట్టి తాజాగా శిక్షణ పూర్తిచేసుకున్నారు వీరంతా మరి గూర్చి మనం తెలుసుకుందాం...



**కమాండ్ పరేడ్‌కు సారథ్యం.. అనుష్తా కాలియా....** నా విద్యాభ్యాసమంతా ఢిల్లీలోనే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బిటెక్ పూర్తి చేశా. తర్వాత డేటా సైంటిస్ట్‌గా ఉద్యోగంలో చేరి మెషిన్‌లర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో పనిచేశా. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కోసం సైకాలజీని ఎంచుకొన్నా. అయితే సామాజిక సేవపై ఇష్టంతో పిజి చదువుతూనే, సివిల్స్‌పై దృష్టి సారించా. తొలి ప్రయత్నంలోనే 143వ ర్యాంకు సాధించి ఐపిఎస్‌కు ఎంపికయ్యా. అకాడమీలో ఇండోర్, ఔట్‌డోర్ శిఓణలో చాలా కష్టపడ్డా. శారీరకంగా, మానసికంగా ఎన్నో సవాళ్లను అధిగమించా. గ్రేహౌండ్స్ శిక్షణలో.. నెలరోజుల జంగిల్ వార్‌ఫేర్ శిక్షణలో భాగంగా అడవిలోనే ఉన్నాం. శిక్షణ మొత్తంలో అది నాకు చాలా క్లిష్టమైన సమయం. శిక్షణలో రోజువారీ షెడ్యూల్ తీరిక లేకుండా ఉండేది. సాయంత్రం కొంత సమయం లభించేది. ఆ సమయాన్నీ వదలకుండా కష్టపడ్డా. ఆ కష్టం ఎక్కడికీ పోలేదు. మొత్తం శిక్షణలో బెస్ట్ ఔట్‌డోర్ ప్రొబెషనర్‌గా ఎంపికయ్యా. ప్రతిష్టాత్మకమైన 'ది ఐపిఎస్ ఆఫీసర్స్ స్వార్డ్ ఆఫ్ ఆనర్ దక్కించుకున్నా. దీక్షాంత్ పరేడ్‌కు కమాండర్‌గా వ్యవహరించబోతున్నా. ఇకపై ఎజిఎంయూటీ కేడర్‌లో పనిచేస్తు. పోలీస్ వృత్తి పట్ల మహిళల్లో చాలా అపోహాలున్నాయి. కానీ మహిళల సమస్యలు తోటి మహిళలకే అర్థమవుతాయి. అందుకే అమ్మాయిలకు ఈ రంగంపై దృష్టి పెట్టాలని సలహానిస్తుంటా.



**న్యాయవాదిగా.. ఐపిఎస్‌గా.... - ఈషాసింగ్....**

మాది ఉత్తర్‌ప్రదేశ్ అయినా నాన్న వైపి సింగ్ మహారాష్ట్ర కేడర్ ఐపిఎస్ కావడంతో అక్కడే స్థిరపడ్డాం. నా చదువంతా ముంబయిలోనే సాగింది. అక్కడే నేషనల్ లా స్కూల్‌లో న్యాయవిద్య పూర్తిచేసి బాంబే హైకోర్టులో న్యాయవాదగా ప్రాక్టీస్ చేశాను. పారిశుద్ధ్య కార్మికులు విధి నిర్వహణలో మరణిస్తే రూ.10లక్షలు పరిహారం ఇవ్వాలంటూ వాళ్ల తరపున వాదించి కేసు గెలవడం నా జీవితంలో మరిచిపోలేని అనుభూతి. కానీ నాన్న ప్రభావం నాపై ఎక్కువ. అందుకే న్యాయవాదిగా కన్నా ఐపిఎస్‌గా ప్రజలకు ఎక్కువ సేవ చేయగలనని అనిపించింది. నా దృష్టిలో ప్రజలకు సేవ చేసే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వమే. ప్రజలకు ఏదైనా అవసరమైతే ప్రభుత్వం దగ్గరికే వస్తారు. నేరరహిత అంశమైనా సరే పోలీసులనే ఎక్కువగా ఆశ్రయిస్తారు కాబట్టి పోలీస్‌శాఖలో చేరాలనుకున్నా. న్యాయవాద నేపథ్యముండటం నా సివిల్స్ సన్నద్ధతకు కలిసి వచ్చింది. తొలి ప్రయత్నంలోనే ఐపిఎస్ సాధించా. విధి నిర్వహణలో క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌ను సమర్థంగా అమలు చేయడంపైనే దృష్టి సారిస్తా. ప్రస్తుతం సంప్రదాయ పద్ధతిలో చేసే నేరాలు తగ్గిపోయాయి. సైబర్‌క్రైమ్ నేరాలు పెరిగాయి. కానీ దర్యాప్తులో ఆ కేసుల పెండెన్సీ 95 శాతం వరకుంది. దాన్ని తగ్గించడమే నా ముందున్న లక్ష్యం.



**ఆర్మీ నుంచి ఐపిఎస్‌కు..... - సిమ్రన్ భరద్వాజ్**

మా స్వస్థలం హరియాణా. నాన్న ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో పనిచేశారు. ఆయన ఉద్యోగరీత్యా నా చదువంతా వివిధ ప్రాంతాల్లో సాగింది. ఇంటర్ జమ్మూకశ్మీర్‌లో చదివిన నేను ఢిల్లీలోని కమలానెహ్రూ కళాశాలలో జర్నలిజం చేశా. అక్కడ ఉండగానే సివిల్స్‌పై దృష్టి సారించా. ప్రజలకు సేవ చేసేందుకు అదే మంచి మార్గమనిపించింది. 2021లో తొలుత కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్(సిడిఎస్) పరీక్షకు హాజరయ్యా అఖిల భారత స్థాయిలో 6వ ర్యాంకు సాధించా. అలాగని సివిల్స్‌ని వదిలేయలేదు. పట్టుదలగా చదివేదాన్ని. కొవిడ్ లాక్‌డౌన్ సమయంలో యూపిఎస్సీ టాపర్ల వీడియోలను చూస్తూ, ప్రణాళికను రూపొందించుకున్నా. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించా. 2021లో వెలువడిన సివిల్స్ ఫలితాల్లో 172వ ర్యాంకుతో ఐపిఎస్‌కు ఎంపికయ్యా. గుజరాత్ కేడర్ ఐపిఎస్‌గా అక్కడి పోలీసింగ్‌లో సమర్థురాలిగా పేరు తెచ్చుకోవాలనేదే నా ఉద్దేశం. అంతర్గత భద్రత అంశాలైన నక్సలిజం, తీరప్రాంత రక్షణపై దృష్టి సారిస్తా. ❑

# జుట్టు సన్నగా ఉందా ?

మన శరీరంలో ఐరన్ తక్కువగా ఉన్నప్పుడు జుట్టు రాలే సమస్య ఎక్కువవుతుంది. కాబట్టి మీరు తీసుకునే ఆహారంలో ఐరన్ ఎక్కువగా లభించే తోటకూర, బీట్‌రూట్, క్యారట్, బెల్లం.. వంటివి భాగం చేసుకోండి. అలాగే మీరు తరచూ పెట్టుకునే హెన్నాలో గుడ్డులోని తెల్లసొనని జత చేయండి. ఒకవేళ మీరు గుడ్డు వాసన వచ్చినా పర్లేదనుకుంటే పూర్తి గుడ్డుని (తెల్లసొన+పచ్చసొన) కూడా కలుపుకోవచ్చు. గుడ్డులో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇలా గుడ్డుని హెన్నాలో భాగం చేసుకోవడం వల్ల జట్టుకు ప్రొటీన్లు అందుతాయి. తద్వారా కురులు దృఢంగా మా తాయి. కొంతమంది మార్కెట్‌లోని దొరికే హెన్నా ఉత్పత్తుల్ని వాడడానికి సంశయిస్తుంటారు. అలాంటి వారు ఇంటి దగ్గరే హెన్నాని తయారుచేసుకోవచ్చు. అదెలాగో అంటే హెన్నాకోసం ముందుగా.. గోరింటాకు పొడి, మెంతి పొడి, మందార పూరేకల పొడి.. ఈ మూడింటినీ సమపాళ్లలో తీసుకోవాలి. వీటన్నింటినీ కలుపుకొని ఒక డబ్బాలో భద్రపరచుకోండి.

మీరు హెన్నా పెట్టుకోవాలనుకున్న ముందు రోజు రాత్రి ఒక కప్పు పొడిని ఇనుప పాత్రలోకి తీసుకోండి. దానిలో సరిపడినన్ని నీళ్లు పోసి పేస్ట్‌లా కలుపుకోండి. మరునాడు ఉదయం హెన్నా పెట్టుకునే అరగంట ముందు.. ఒక కప్పు పెరుగు, ఒక గుడ్డుని ఈ మిశ్రమానికి జత చేయండి. ఆపై దీన్ని జుట్టుకి పట్టించి అరగంట పాటు అలాగే ఉంచిన తరువాత చన్నీళ్లతో తలస్నానం చేయండి. మరుసటి రోజు షాంపూతో రుద్దుకుంటే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే కొద్దిరోజుల్లోనే చక్కటి ఫలితాన్ని



పొందుతారు. దీంతోపాటు మీకు సమయం ఉంటే ఒక కప్పు కొబ్బరినూనె, అరకప్పు ఆలివ్ ఆయిల్, అరకప్పు ఆముదం నూనెని కలుపుకొని పెట్టుకోండి. ఈ నూనెను వారానికి రెండు నుంచి మూడు సార్లు జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల దాకా పట్టిస్తే జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరిగే అవకాశం ఉంటుంది. ❑

# మెరిసే మేనికి పచ్చ కర్పూరం..

ప్రసాదాలు, మిఠాయిల్లో కాస్త పచ్చకర్పూరం వేస్తే వచ్చే సువాసనే వేరు. ఆరోగ్యాన్నీ అందించే దీన్ని అందం పరిరక్షణ లోనూ వాడతారని తెలుసా?



- ముఖంపై మచ్చలు, మొటిమలుంటే.. చెంచా నిమ్మ రసంలో కాస్త పచ్చ కర్పూరం కలిపి సమస్య ఉన్నచోట రాయండి. ఆరాక చల్లటి నీటితో కడిగితే ఫలితం కనిపిస్తుంది.
- కొబ్బరినూనెలో ఈ పొడిని కలిపి, మాడుకు మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేస్తే చుండ్రు తగ్గుతుంది. రక్తప్రసరణ బాగా జరిగి, జుట్టు రాలే సమస్యా దూరమవుతుంది. చిటికెడు పచ్చర్పూరం పొడి కలిపిన నీటితో తరచూ స్నానం చేస్తే.. చర్మ సమస్యలు దూరమవుతాయి.
- గోళ్లకు ఇన్‌ఫెక్షన్ సోకినా పచ్చకర్పూరంతో చెక్ పెట్టొచ్చు. కొబ్బరినూనెను గోరువెచ్చగా వేడి చేసి దానికి కాస్త పచ్చ కర్పూరం పొడి కలపాలి. ఆ నూనెలో గోళ్లను మునిగేలా ఉంచి, తర్వాత కడిగేస్తే సరి. ఇలా తరచూ చేస్తే ఇన్‌ఫెక్షన్లు దూరమవుతాయి.
- చర్మంపై అలర్జీలు వచ్చినా, వాటి వల్ల కలిగే దురద నుంచి ఉపశమనం కావాలన్నా కొబ్బరి నూనెలో పచ్చ కర్పూరం కలిపి రాయొచ్చు. త్వరిత ఉపశమనం కలుగుతుంది. మచ్చల్లాంటివీ ఉండవు. ❑

**చెలిచిట్కా**



నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్ల నునుపూ.. మరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకంఉడా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ అయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూడండి. ❑

# సెల్ రోటి

**కావలసినవి :** బియ్యం : 2 కప్పులు, పంచదార : 3 టేబుల్ స్పూన్లు, నెయ్యి : 3 టేబుల్ స్పూన్లు, పాలు : అరకప్పు, బియ్యప్పిండి : టేబుల్‌స్పూను (అఇవసరమైతేనే), నూనె : వేయించడానికి సరిపడా

**తయారుచేసే విధానం :** బియ్యం 8 గంటల పాటు నాన బెట్టాలి. నీళ్ల వంపేసి మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి. అందులోని పంచదార, నెయ్యి, పాలు కూడా పోసి మరోసారి పేస్టులా మెత్తగా అయ్యేవరకూ రుబ్బాలి. పిండి మరీ జారుగా కాకుండా కాస్త గట్టిగానే ఉండాలి. రుబ్బిన తరవాత ఇంకా పలుచగా అనిపిస్తే బియ్యప్పిండి వేసి కలపాలి. 2. ఇప్పుడు పిండిని ప్లాస్టిక్ కవర్‌లో వేసి దానికి రంధ్రం పెట్టి కాస్త పెద్ద సైజు చెగోడీ మాదిరిగా గుండ్రంగా చుట్టినట్లుగా కాగిన నూనెలో వేసి బంగారువర్ణంలోకి మారే వరకూ వేయించి తీయాలి. ❑



# సరైన సమాధానంతోనే..

కొందరు అమ్మాయిలు వెళ్లిన ఇంటర్వ్యూలో పాత కొలువు నుంచి బయటకెందుకు రావాలని అనుకుంటున్నావని అడిగితే, సరైన సమాధానం ఇవ్వలేకపోతారు. ఇది వాళ్ల అర్హతలను తారుమారు చేస్తుంది. దాంతో కొత్త కొలువును దక్కించుకోలేకపోయితారు. అందుకు ఇలాంటి ప్రశ్నలు ఎలా ఎదుర్కోవాలో నిపుణులు చెబుతున్నారు.

కొత్త చోటకు ఇంటర్వ్యూ కెళ్లినప్పుడు పాత కొలువును వదిలి రావడానికి కారణాన్ని చెప్పాల్సి ఉంటుంది. ఈ రెండింటికీ సరైన సమాధానం చెప్పడం అత్యంత ముఖ్యం లేదంటే ఆశించింది దక్కదు. అందుకే సరైన సమాధానం చెప్పడానికి సిద్ధం కావాలి. పాత సంస్థ గురించి తక్కువగా మాట్లాడకూడదు. అలాగే అక్కడి బాధ్యతల్లో అసంతృప్తి కలిగిన కారణమే. ఈ కొత్త కొలువుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పడమూ సరికాదు. ఆచితూచి చెప్పే సమాధానాలే కొత్తచోట అర్హత సాధించేలా చేస్తాయి.

**ఇలా చెప్పొచ్చు.** గత సంస్థ నుంచి బయటకు రావడానికి కారణాన్ని పలు రకాలుగా చెప్పొచ్చు. పాత సంస్థలో చాలా ఏళ్లగా చేస్తుండటంతో ఎదుగుదల కనిపించడం లేదనొచ్చు. ఆ అనుభవంతో వేరేచోట స్థానాన్ని దక్కించుకొని కొత్త లక్ష్యాలతో ముందు కెళ్లొచ్చని భావస్తున్నట్లు చెప్పడం బాగుంటుంది. మీ రంగంలో ఆధునిక సాంకేతికతను తెలుసుకొనే అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని చెప్పినా ఫర్వాలేదు.



పెరగనున్న ఆదాయంతో ఆర్థికంగానూ ఎదుగుదల ఉంటుందనే ఆలోచనే ఈ అడుగువేసేందుకు కారణమైందనాలి. చదువు పూర్తయ్యాక, తెలిసిన వాళ్లు చెప్పడంతో చేరానని, అయితే అనుకున్న కెరియర్‌కు సంబంధించిన అవకాశాలు ఇక్కడ ఉండటంతో ఇంటర్వ్యూకి వచ్చానని చెప్పాలి. కలలు కన్న లక్ష్యాన్ని సాధించాలంటే ఈ తరహా సంస్థలో అవకాశాలుంటాయన తెలిసిందనాలి. నా నైపుణ్యాలన్నింటినీ వినియోగించే అవకాశం ఉండని పాత ఉద్యోగంలోకన్నా, సవాళ్లను ఎదుర్కొంటూ పనిచేయాలనే అబి.ప్రాయమే ఈ కొత్త ప్రయత్నమని చెబితే చాలు. ❑

# యోగముద్రలో అమ్మవారు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కంచి ఒకటి. కాంచీపురం, కాంజీవరం పేర్లతోనూ పిలుచుకుంటాం.



మధురైలోని మీనాక్షి అమ్మవారి ఆలయం, తిరుచిరాపల్లి సమీపంలోని తిరువనైకవిల్ అఖిలాండేశ్వరి అమ్మవారి ఆలయం. కంచి కామాక్షమ్మ దేవాలయం తమిళనాట పేరు పొందిన అమ్మవారి ఆలయాలు. అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కంచిలో అమ్మవారు పద్మాసనంలో యోగముద్రలో ఉండటం ప్రత్యేకత. ఈ ఆలయం ఐదెకరాల స్థలంలో ఉంది. ఆవరణలో పెద్ద తటాకం కూడా ఉంది. ఈ ఆలయ సమీపంలో వరాహ దేవాలయం (తిరు కాల్వనూర్ దివ్యదేశ్) ఉండేది. గుడి శిథిలమవటంతో మూల విగ్రహాన్ని అమ్మవారి ఆలయంలో పునఃప్రతిష్టించారు. గర్భగుడి ఎదుట గాయత్రీ మండపం, అరూపలక్ష్మి, స్వరూపలక్ష్మి విగ్రహాలున్నాయి. అమ్మవారి ఉగ్రరూపాన్ని శాంతపరచటానికి, ఆదిశంకరాచార్యులు స్థాపించిన శ్రీచక్ర యంత్రం ఉంది. కామాక్షి అమ్మవారిని పరబ్రహ్మ స్వరూపిణిగా పూజిస్తారు. చేతుల్లో చెరకుగడ, చిలుక, పాశ, అంకుశాలను ధరించి దర్శనమిస్తుంది. అమ్మవారు ఇసుకతో చేసిన శివలింగంతో మామిడిచెట్టు కింద తపస్సు చేయగా శివుడు ప్రత్యక్షమై కామాక్షి దేవతను వివాహం చేసుకున్నాడు. కంచిలో ఏటా రథోత్సవం, తెప్పోత్సవం, శంకర జయంతి, వసంత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ❑

ఆధ్యాత్మికం

శ్రీకాకుళం వార్త
25 Glorious years



# ధరలు పెరిగితే తప్పేంటి?

## వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రి ధర్మాన -యాత్రలో పాల్గొన్న ఉమ్మడి విశాఖ జిల్లా సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి, ఏపి మారిటైంబోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి



ఇచ్ఛాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ధరలు పెరిగితే తప్పేమిటని రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు వ్యాఖ్యానించారు. గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక సాధికార న్యాయ బస్సుయాత్ర ప్రారంభమైంది. ఇచ్ఛాపురంలో జరిగిన బహిరంగ సభలో ధర్మాన మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలకు అవకాశం లేకపోవడంతో కరెంటు ధరలు పెరిగాయంటూ ఊదరగొట్టడమే తప్పా ఉత్పత్తి మేరకు కాలాగుణంగా ధరలు పెరుగుతాయని అన్ని రాష్ట్రాల్లో కూడా కరెంటు ధరలు పెరిగాయని ఇతర రాష్ట్రాల్లో ధరలు పెరిగినా దానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కారణమంటూ ప్రచారం చేస్తున్నారని అన్నారు. టమాటా ధరలు, ఉల్లిపాయ ధరలు పెరిగినంత మాత్రాన చంద్రబాబు అధికారంలోకి వస్తే ధరలేమైనా తగ్గిస్తారా అని ప్రశ్నించారు. 29 రాష్ట్రాల్లో ఏ ముఖ్యమంత్రి అయినా ధరలు తగ్గించారా అంటూ ప్రశ్నించారు. అభివృద్ధిపై, సంక్షేమంపై విమర్శలు చేసేందుకు వీలు లేకపోవడంతో ఉల్లిపాయ, టమాటా, కరెంటు ధరలు పెరిగాయని మాత్రమే ఎన్నికల ప్రచారంలోకి వస్తారని ప్రతి ఒక్క కార్యకర్త దీనిపై ప్రశ్నించి నిలదీయాలని కోరారు. మూలతోట పోర్టు నిర్మాణం పనులు శరవేగంగా సాగుతున్నాయని అన్నారు. త్వరలోనే శ్రీకాకుళానికి ప్రపంచంతో అనుసంధానం ఏర్పడుతుందని చెప్పారు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం 23 సంస్థలను రాష్ట్రానికి కేటాయించిందని 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాకి కనీసం రెండైనా కేటాయించే అవకాశం ఉన్నప్పటికి శ్రీకాకుళంలో ఒక్క సంస్థ కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. 32లక్షల ఇళ్ల 12800 కోట్ల రూపాయల వ్యయంతో యజ్ఞంలా ఊళ్ల నిర్మిస్తే కేసులు వేసి అడ్డుకుని సెంటు భూమి ఏ మూలకు సరిపోతుందని ఎద్దేవా చేశారని అన్నారు.14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు శ్రీకాకుళం జిల్లాకు చేసిందేమిటని అన్నారు. మరో మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ప్రతి ఇంటికి కనీసం లక్ష రూపాయలైనా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమం పేరుతో అందలేదని చెప్పగలరా అంటూ ఛాలెంజ్ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడులు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. కిడ్నీ వ్యాధులపై రీసెర్చ్ చేసేందుకు 200 కోట్ల రూపాయలతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తయ్యిందని మరో 700 కోట్ల రూపాయలతో ఇంటింటికి తాగునీటి పథకం కిడ్నీ బాధిత మండలాలకు చేపడుతున్నారని ఇంత పెద్ద మొత్తంలో ఏ ప్రభుత్వం అయినా అభివృద్ధి చేసిందా అంటూ ప్రశ్నించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమన్యాయం చేశారని అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం వద్ద వాహన పూజ చేసి బస్సుయాత్ర ప్రారంభించారు. నరసన్నపేట వరకు ర్యాలీ నిర్వహించారు. టెక్కలి వద్ద సన్మానం చేసి యాత్ర కొనసాగింది. పలాసలో భోజన విరామం అనంరం బూరగాం వద్ద నాడునేడు పాఠశాలను పరిశీలించి అనంతరం ఇచ్ఛాపురం చేరుకుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖామంత్రి, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ బొత్స సత్యన్నారాయణ, ఉమ్మడి విశాఖ జిల్లా కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు కళావతి, గొర్లె కిరణ్‌కుమార్, కంబాల జోగులు, రెడ్డి శాంతి, ఎమ్మెల్సీలు దువ్వాడ శ్రీనివాస్, పాలవలస విక్రాంత్, వరుదు కళ్యాణి, నర్తు రామారావు, కుంబ రవిబాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, కాళింగ కార్పోరేషన్ చైర్మన్ పేడాడ తిలక్, తూర్పు కాపు చైర్మన్ మామిడి శ్రీకాంత్, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే, సమన్వయకర్త పిరియా సాయిరాజ్, మున్సిపల్



చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, నర్తు నరేంద్ర, పలాస మున్సిపల్ చైర్‌పర్సన్ బల్ల గిరిబాబు, నియోజకవర్గ పరిశీలకులు ప్రసన్నకుమార్, మాజీ కేంద్రమంత్రి కృపారాణి, నవరత్నాల వైస్‌చైర్మన్ నారాయణమూర్తి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు ఉలాల భారతిదివ్య, లాభాల స్వర్ణమణి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, దువ్వాడ వాణి, చింతాడ మంజు, బల్లెడ హేమమాలిని రెడ్డి, కాళింగ కార్పోరేషన్ డైరెక్టర్ బల్లెడ పద్మావతి, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వంగపండు ఉషా జానపద గీతాలతో అలరించారు.

# రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అశోక్ పొడిసిందేమిటి?

ఇచ్ఛాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త



నియోజకవర్గంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సిటింగ్ శాసనసభ్యులు బెందాళం అశోక్ నియోజకవర్గంలో పొడిసిందేమిటని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ 2014లో 25వేలు పైచిలుకు మెజార్టీ, 2019లో 7వేలు పైచిలుకు మెజార్టీతో గెలిచి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటని ధ్వజమెత్తారు. తొలిసారిగా ఎమ్మెల్యే అశోక్‌పై బహిరంగ సభలో సాయిరాజ్ వ్యాఖ్యలు చేయడంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. ప్రస్తుతం అశోక్ ఏమి పీక్కుతున్నారని ప్రశ్నించారు. రెండుసార్లు ఎంపీగా గెలిచిన రామ్మోహన్‌నాయుడు 200 ఏళ్ల క్రితం వేసిన రైలు పట్టాలు కూడా తానే వేసానని ఎక్కడ ఏ ట్రైన్ ఆగినా తానే జీఓ తెచ్చానని ప్రచారం చేసుకోవడం తప్పా ఎంపీ సైతం ఏమి పీకారని అన్నారు. జిల్లాకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడు, బాబాయ్, అబ్బాయ్‌లు ఇద్దరు ఏమి చేశారో తెలపాలని ప్రశ్నించారు. చంద్రబాబు చేసిన అవినీతి వల్ల జైలులో ఉన్నారని చెప్పారు. తాను ఓడిపోయినప్పటికి తన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజల్లో ఉండి సేవ చేస్తున్నామని అన్నారు.

# తెలుగుదేశం నేతలు అరెస్ట్



ఇచ్ఛాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సుయాత్రను అడ్డుకునేందుకు వెళ్తున్న తెలుగుదేశం నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆ పార్టీ బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి తదితరులను అరెస్ట్ చేస కవిటి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నాలుగున్నరేళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా చేపడుతున్న బస్సుయాత్రను నిరసిస్తూ నల్లజెండాలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆశి లీలారాణి, పాల్గొన్నారు.

# సామాజిక సాధికార యాత్రకు భారీగా జనసంద్రంతో తరలివచ్చిన కాయల

శ్రీకాకుళం, అక్టోబర్ 26, ప్రభాతవార్త





రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా సంకల్పించిన సామాజిక సాధికార న్యాయ బస్ యాత్ర కార్యక్రమాన్ని మొదటిగా సిక్కోల్ జిల్లా ఇచ్ఛాపురంలో ప్రారంభించడం జరిగింది అని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ పేదవాడి పార్టీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార యాత్ర నేడు రాష్ట్రవ్యాప్తంగా మొదలయ్యింది జగనన్న పాలనలో మైనారిటీ వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు జరిగిన మంచిని ప్రతి ఒక్కరికి గొంతెత్తి చాటేందుకు ఈ సామాజిక సాధికార యాత్ర సిద్ధమైంది అని జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీలకు అందుతున్న సంక్షేమ ఫలాలను అలాగే జరుగుతున్న సామాజిక న్యాయంతో పాటు మహిళా సాధికారత విద్య వైద ్య వ్యవసాయ రంగాల్లో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు ప్రయోజనాలను వివరించడానికి ఈ బస్ యాత్ర ముఖ్య ఉద్దేశం అని రాబోయే ఎని ్నకలు పేద ధనికుల మధ్య పోరుగా ఉంటాయని ఈ బస్సు యాత్రల ద్వారా ప్రజలకు స్పష్టమైన సందేశం పంపాలని రాష్ట్రంలో రెండు నెలల పాటు బసు ్స యాత్రలు కొనసాగుతాయి. 2024ఎన్నికకల్లో మొత్తం 175నియోజకవర్గాంల్లో వైసీపీ ని గెలిపించాడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మాట్లాడటం జరిగింది. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మినిస్టర్‌లు ఎమ్మెల్సీలు, జిల్లా ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు జిల్లా నాయకులు జిల్లా పరిశీలకులు ఇచ్ఛాపురం నాయకులు వైస్సార్సీపీ శ్రేణులు వైస్సార్సీపీ సోషల్ మీడియా, సైనికులు వైస్సార్సీపీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

# అరబిందో ఆర్థిక సౌజన్యంతో సంచాంలో వీధి దీపాలు ఏర్పాటు

రణస్థలం, అక్టోబరు 26ప్రభాతవార్త



సామాజిక బాధ్యతలో భాగంగా ఐదు లక్షల ఆర్థిక సౌజన్యంతో అరబిందో ఫార్మా పౌండేషన్ అద్వర్యంలో సంచాం మరియు పున్నానపాలేం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎల్ఈడి వీధి దీపాలను గురువారం గ్రామ పెద్దల సమక్షంలో పరిశ్రమ హెచ్ఆర్ ఆడ్మిన్ హెడ్ కమలాకరరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. రాత్రివేళల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా వీధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీధి దీపాల ఏర్పాటు వలన రెండు గ్రామాల్లో 3వేల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని పరిశ్రమ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల ప్రజలు అరబిందో ఫార్మా ఫౌండేషన్ యాజమాన్యం నిత్యానందరెడ్డి, శరత్‌చంద్రారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంచాం సర్పంచ్ రెడ్డి రాము, రెడ్డి ఆనంద్, మీసాల పండు, దుప్పాడ బంగారరావు, పంచాది రాము, రెడ్డి బాలరాజు, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

నరసన్నపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా నరసన్నపేట మండలం చోడవరం పంచాయతీ నందు వైఎస్సార్ పార్టీ నరసన్నపేట మండల అధ్యక్షులు ఎంపీపీ ఆరంగి మురళి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనారోగ్యంతో బాధ పడే వారికి కావల్సిన పరీక్షలు, మందులు అందించడంతో వారికి కావల్సిన పరీక్షలు, మందులు అందించడంతో పాటు ఆపరేషన్లు చేయాల్సి వస్తే అందుకు తగిన సహకారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా ఇటువంటి కార్యక్రమం జరగడం లేదని ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే జరుగుతుందన్నారు. అనంతరం పౌష్టికాహార స్టాళ్లను తిలకించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ప్రతినిధి చింతు రామారావు, డాక్టర్ పి.గురునాధరావు, పాఠశాల హెచ్ఎం రాజాపు దమయంతి, వైసీపీ నాయకులు అంపోలు వెంకటరమణ, లుకలాపు రవికుమార్, వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పది వేల మందికి మహా అన్నదానం



వీరఘట్టం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రం వీరఘట్టంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ప్రముఖ యజుకర్త ఎస్.వి.ఎల్.ఎన్ శర్మయాజి ఆధ్వర్యంలో గురువారం కోట దుర్గమ్మ ఆలయం ఆవరణలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ నెల 24వ తేదీతో దసరా ఉత్సవాలు ముగియడంతో గురువారం సుమారు పదివేల మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. సాదాసీదాగా కాకుండా తొమ్మిది రకాల వంటకాలతో ప్రత్యేక రుచులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రం వీరఘట్టంతో పాటు పలు గ్రామాల నుంచి అనేక మంది భక్తులు, ప్రజలు విచ్చేసి సంతృప్తికరంగా భోజనాలను చేసి దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందుకుని ఇంటిబాట పట్టారు. శ్రీకృష్ణ సేవా సంఘం అన్నీ తామై యాజీ సూచనలతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చక్కటి ఏర్పాట్లు చేశారు. దుర్గమ్మ తల్లి ప్రసాదాన్ని స్వీకరించేందుకు భక్తులు, ప్రజలు తంతోపతండాలుగా తరలివచ్చారు. దీంతో ఆ ప్రాంగణమంతా కిటకిటలాడింది.

# నిర్ణీత గడువు లోపు ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయాలి

## ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆముదాలవలస, అక్టోబర్ 26 ప్రభాతవార్త



నిర్ణీత గడువు లోపు ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయాలని దానికి అధికారయంత్రాంగం సన్నద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. తొగరాంలోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించి నాలుగు మండలాలు మరియు మున్సిపాలిటీకి సంబంధించి హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గాజుల కొల్లివలసలో సుమారు 1734 ఇళ్ల పట్టాలు మంజూరు చేశామన్నారు. అదే విధంగా పొందూరు, బూర్జ, సరుబుజ్జిలిలో వేసిన లేఅవుట్‌లు మరియు సొంత స్థలంలో సుమారు 8598 ఇల్లు మంజూరయ్యాయని నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో తెలియజేయాలన్నారు. ఇంత వరకు 5334 ఇళ్లు పూర్తయ్యాయని 1440 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని హౌసింగ్ అధికారులు తెలిపారు. మిగతా ఇళ్ల ఎందుకు నిర్మాణం ప్రారంభించలేదని నిలదీశారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ నెలాఖరు కల్లా ప్రతి లేఅవుట్‌లో ఉన్న ఇళ్లు 100 శాతం నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ఇప్పుడు నిర్మిస్తున్నది జగనన్న కాలనీలు కాదని కొత్తగా ఉళ్లని ఈ ప్రభుత్వం నిర్మిస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు కట్టుకునే లబ్ధిదారులకు కోట్లు బిల్లులు చెల్లించిందన్నారు. అందులో సిమెంట్, ఐరన్ తదితర నిర్మాణసామాగ్రి కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రాష్ట్రంలో 31లక్షల పట్టాలిచ్చామని అందులో మొదటి విడతలో 16 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. మిగిలిన గృహాలన్నీ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ గణపతి, ఈఈ అప్పారావు, ఏఈలు, హౌసింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకొండ ఆర్‌డిఓగా లావణ్య

వీరఘట్టం, అక్టోబర్ 26 ప్రభాతవార్త



పాలకొండ రెవెన్యూ డివిజనల్ అధికారిగా (ఆర్‌డిఓ) ఎం.లావణ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# సంఘంలో సభ్యులందరి డేటాను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలి : ఏరియా కోఆర్డినేటర్ రవికుమార్

ఆమదాలవలస, అక్టోబర్ 26 ప్రభాతవార్త



స్వయంశక్తి సంఘాలలో సభ్యులందరి పూర్తి సమాచారాన్ని ఆధార్ కార్డు ప్రకారం ఆన్‌లైన్‌లో లోకోస్‌యాప్ ద్వారా ప్రతి విఓఏ ఖచ్చితంగా నమోదు చేసే కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేయాలని ఎచ్చెర్ల ఏరియా కోఆర్డినేటర్ పి.రవికుమార్ సూచించారు. గురువారం గ్రామాల్లో జరుగుతున్న సర్వే పరిశీలనలో భాగంగా దూసి గ్రామ సంఘంలో పాల్గొని మాట్లాడారు. డేటా అప్‌డేషన్‌లో వస్తున్న సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అన్ని సంఘాలు కూడా పొదుపు చేసుకున్న సొంత నిధుల నుంచి సభ్యురాలు అవసరం మేరకు అప్పులు ఇస్తూ తిరిగి వసూలు చేసుకోవాలని సూచించారు. పుస్తక నిర్వహణను పరిశీలించి సంఘంలో జరుగుతున్న లావాదేవీలన్నింటినీ విపులంగా పుస్తకాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎపిఎం పైడి కూర్మారావుతో పాటు క్లస్టర్ కోఆర్డినేటర్ మామిడి చంద్రరావు, విఓఏ సునీత, పావని, స్వయంశక్తి సంఘాల లీడర్లు, గ్రామ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# జీతెలుగు కుటుంబ అవార్డ్స్ కార్యక్రమం ప్రారంభం

అరసవిల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ప్రతిభావంతులైన కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, చిత్రబృందం అచంచలమైన అంకితభావంతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడంలో జీతెలుగు తిరుగులేని ఎదుగుదల కొనసాగుతుందని జీ తెలుగు కుటుంబ అవార్డులను ప్రధానం చేయడం ద్వారా అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులను ప్రోత్సహిస్తుందని ప్రతి ఏటా వైభవంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం మరింత ఘనంగా జరిగిందని మీడియా ప్రతినిధి తెలిపారు. జీతెలుగు కుటుంబం అవార్డ్స్ 2023 వెండితెర, బుల్లితెర తారల తళుకులతో వైభవంగా సాగిన కుటుంబం అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం మొదటి భాగం అక్టోబర్ 29 సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానుందని కార్యక్రమానికి శ్యామల వ్యాఖ్యతగా వ్యవహరించారని, కార్యక్రమంలో నాని, రామ్‌గోపాల్‌వర్మ, సంయుక్త మీనన్, రేణుదేశాయ్, అనిల్ రావిపూడి, తరుణ్ భాస్కర్, అనంత్ శ్రీరామ్, సుమ, రాజీవ్ కనకాల, రఘుబాబు, పాయల్ రాజ్పుత్, కావ్య, కళ్యాణ్‌రామ్, అనసూయ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

# కట్యాచార్యులపేట ఆర్‌బికెలో ఈక్రాప్ నమోదు జాబితా ప్రదర్శన



ఆముదాలవలస, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ఆముదాలవల మండలం కట్యాచార్యులపేట రైతు భరోసా కేంద్రం వద్ద ఈక్రాప్ నమోదు చేసిన జాబితా వివరాలను సామాజిక తనిఖీ కోసం గురువారం రైతులకు అందుబాటులో ప్రదర్శనగా ఉంచారు. గ్రామ సభల ద్వారా ఈనెల 29వ తేదీ వరకు రైతుల నుంచి అభ్యర్థనలు స్వీకరిస్తామని మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు అన్నారు. వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే పల్లెలు ప్రశాంతత

కోటబొమ్మాళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ఆధ్యాత్మిక చింతనతోనే పల్లెలు ప్రశాంతంగా ఉంటాయని శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. మండలంలోని చిట్టివలస గ్రామంలో సత్యసాయిబాబా ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి మనిషి భక్తిభావం అలవర్చుకోవడం వలన శాంతి, మనశ్శాంతి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, భక్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# కోర్నిలో లోకకల్యాణార్థం మహారుద్రాభిషేకం

రేగిడి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



గార మండలం కొర్ని గ్రామంలో గ్రామ పురోహితులు, విద్యోపాసకులు పోకల దుర్గాప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో 11 మంది ఋత్వికులతో మహారుద్రాభిషేకం అలాగే నమక, చమక రుద్ర హోమం పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవిద్యోపాసకులు దుర్గాప్రసాద్‌శర్మ స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు, మండప పూజలు, వేదస్వస్తి పలు పూజలతో ప్రారంభించి లోక కళ్యాణార్థం నమక, చమక పారాయణ నిర్వహించి అలాగే మహారుద్రాభిషేకం నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం రుద్రహోమం నిర్వహించారు. మహారుద్రాభిషేక తదితర కార్యక్రమ తీర్థప్రసాదములు భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఋత్వికులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ వై.వి.సుబ్బారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన 'చింతాడ'

కొత్తూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త



వైసీపీ ఉత్తరాం ధ్ర ఇన్‌చార్జ్ వై.వి.సుబ్బారెడ్డిని కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ గురువారం విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించినట్లు స్థానిక విలేకర్లకు 'చింతాడ' ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వై.వి.సుబ్బారెడ్డి చింతాడతో మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గ పరిస్థితులను అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. ప్రధానంగా పాతపట్నం నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ వై.వి.సుబ్బారెడ్డి కితాబిచ్చినట్లు చింతాడ తెలిపారు. జిల్లాలో పది నియోజకవర్గాలు ఉండగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి పల్లెని సందర్శించి ఎమ్మెల్యే రెడ్డి శాంతి తన గ్రాఫ్‌ను పెంచుకుని జగన్మోహన్‌రెడ్డి వద్ద జిల్లాలోనే ఆమె మొదటి స్థానంలో ఉన్నారని ఆయన తెల్పడం పట్ల చింతాడ హర్షం వ్యక్తం చేశారు. రెడ్డి శాంతి తండ్రి పాలవలస రాజశేఖరం, ఆమె భర్త రెడ్డి నాగభూషణం నుంచి రెడ్డి శాంతమ్మ వరకు సిఎం జగన్మోహన్‌రెడ్డి కుటుంబంతో ఉన్న అనుబంధంతోనే జిల్లాలోని అన్ని నియోజకవర్గాల కంటే పాతపట్నం నియోజకవర్గానికి ఎక్కువ నిధులు మంజూరు చేశారని దీన్ని బట్టి రెడ్డి శాంతమ్మ కుటుంబంతో జగన్మోహన్‌రెడ్డికి ఉన్న అనుబంధం ఎలాంటిదో అవగతమవుతుందన్నారు. 2024 ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి టిక్కెట్ రెడ్డి శాంతమ్మకే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి త్వరలో ప్రకటిస్తారని అత్యధిక మెజార్టీతో రెడ్డి శాంతమ్మను గెలిపించాలని పిఎసిఎస్ చైర్మన్ సూర్యనారాయణతో వైసీపీ పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్ వై.వి.సుబ్బారెడ్డి తెలియజేయడం పట్ల ఇటు చింతాడతో పాటు పాతపట్నం వైకాపా శ్రేణులు ఆనందాన్ని వ్యక్తం చేయడం విశేషం.

# దసరా కానుక అందించిన సిరిపురం, కొత్తపల్లి ఉన్నత పాఠశాలల విద్యార్థులు

సోంపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ఇటీవల కాలంలో దసరా సందర్భంగా ఏర్పాటు చేయబడిన జిల్లాస్థాయి క్విజ్ మరియు టాలెంట్ టెస్ట్‌లలో సిరిపురం మరియు కొత్తపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వీరు పాల్గొన్న క్విజ్ పోటీల్లో ఏదో ఒక స్థానం కైవసం చేసుకోవడం పట్ల ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నగరి తారకేశ్వరరావు మరియు కొత్తపల్లి ఉన్నత పాఠశాల స్థానిక ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.గణేశ్వరరావు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఏ ప్రాంతానికి వెళ్లినా వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చుతున్న విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్థులు కూడా అదే విధంగా రాణించాలని ఉపాధ్యాయులు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ఏర్పాటు చేయబడిన అభినందన కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఎస్.సోమనాథ్, కామేశ్వరరావు, మోహనరావు, ఎస్.గణేష్, టి.జీవన్ సింగ్, వై.హారిక, పి.కీర్తన, ఎన్ భార్గవి, టి.గౌతమ్ సింగ్ మరియు ఉపాధ్యాయులు జి.భీమారావు, ఎం.లక్ష్మణరావు, ఎస్.కిరణ్‌కుమార్, ఎస్.అబ్రహం, పి.రాంబాబు, చిత్రసేను, బి.రమేష్, ఎం.దామోదరం మరియు జి.గోపాలకృష్ణలు పాల్గొన్నారు.

# సామాజిక బస్సుయాత్రకు తరలి వెళ్లిన మకరాంపురం వైఎస్సార్‌పార్టీ నాయకులు

కంచిలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



వైఎస్సార్ పార్టీ చేపట్టిన సామాజిక బస్సుయాత్రకు కంచిలి మండలం మకరాంపురం గ్రామానికి చెందిన అధిక సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లారు. వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ మృత్యుంజయం ఆధ్వర్యంలో సుమారు 400 మంది రెండు బస్సులు, నాలుగు కార్లు, ఆటోల్లో తరలి వెళ్లారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.